


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 138 బుధవారం 7 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## టీమ్ వర్క్‌తో

# రాష్ట్ర బ్రాండ్


## పెట్టుబడుల వెల్లువతో ఆశాజనక పరిస్థితి

**మంత్రులు, అధికారుల పనితీరే కారణం**

**2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి: సీఎం చంద్రబాబు**

ఇకమీదట కూడా అదే జోరు కొనసాగించాలని సూచన

పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో బాబు



**అమరావతి :** 2025 ఏడాదిలో పెట్టుబడులు అద్భుతంగా వచ్చాయని... అదే ఉత్సాహంతో 2026లో పనిచేయాలని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుసూచించారు. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేశామని... అందుకే మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు, అధికారులు అద్భుతంగా పని చేశారంటూ కితాబిచ్చారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ తిరిగి వచ్చిందని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. భారీ

మిగతా 2 లో

## ఏపీలో 14 కొత్త ప్రాజెక్టులు.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎస్ఐపీబీ

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 14వ ఎస్ఐపీబీ సమావేశం
- రాష్ట్రంలో రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు ఆమోదం
- కొత్త పరిశ్రమల ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఇంధనం, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు

2

# బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

## 95శాతం అదుపులో ఉన్నట్లు వెల్లడి

## నిరంతరం నీటిని చిమ్మే ప్రయత్నం

**అదుపులోకి రావడానికి మరో ఐదురోజులు .. ఓఎన్‌జీసీ అధికారుల వెల్లడి**



**అంబేడ్కర్ కోనసీమ :** ఇరుసుమండ బ్లోఔట్‌లో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు ఓఎన్‌జీసీ సిబ్బంది శాయశక్తుల కృషి చేస్తున్నారు. దీనిపై డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్వహిస్తున్న మోరి - 5 వెల్ ఫీల్డ్‌పై ఓఎన్‌జీసీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. న్యూఢిల్లీకి చెందిన డైరెక్టర్ విక్రమ్ సక్సెనాతో సహా ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజ్‌మెంట్, క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ నిపుణులతో కలిసి ఈ మంటలను నియంత్రించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు వివరించింది. అధిక సామర్థ్యం ఉన్న వాటర్ పంపులను వినియోగించి.. సమీపంలోని నీటిపారుదల వనరుల నుండి

మిగతా 2 లో

**బ్లో ఔట్‌పై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

- పరిస్థితిని సీఎంకు వివరించిన అధికారులు
- పంట నష్టపోయిన కొబ్బరి రైతులకు తక్షణ సాయానికి ఆదేశం


2

## పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రమేయం ఉన్న పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశం



2



## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక

వివరాలు 3లో



## వెనెజులా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా

అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం.

వివరాలు 3లో

# రాయలసీమపై జగన్ మొసలి కన్నీరు

**సీమ ప్రాజెక్టులు అంటే ఎన్టీఆర్, చంద్రబాబు**

**మంత్రి నిమ్మల రామానాయుడు**



రాయలసీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడారు.

3

# సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

**అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను నడపుతున్నట్లు వెల్లడి**



3

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారికోసం ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రోజూ నడిచే రెగ్యులర్ సర్వీసులకు అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఈసారి స్త్రీశక్తి పథకం దృష్ట్యా రాష్ట్రంలో పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక బస్సుల ఏర్పాటులో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ తెలిపింది.

# రాయలసీమకు అసలు ద్రోహి చంద్రబాబే

## ఆల్మట్టిని ఆపకుండా తాత్సారం చేసారు



- పోతిరెడ్డిపాడును అడ్డుకున్న ఘనతా ఆయనదే
- సీమకు మరణశాసనం రాసిందే చయంద్రబాబు
- క్యూసెక్కులు, టీఎంసీలకు తేడా సైతం మంత్రి నిమ్మల
- వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శలు

అమరావతి : రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదంపై ఆరోపణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది.. గత ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ప్రస్తుత ప్రభుత్వాలు చెబుతుండగా వైసీపీ సీనియర్ నేత ఈ వ్యవహారంపై హాట్ కామెంట్లు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచేసిన మోసం బహిర్గతం

మిగతా 2 లో

## రాయలసీమ ఎత్తిపోతలను పరిశీలించిన వైసీపీ నేతలు



2

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్

మొదటి పేజీ తరువాయి

పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయని సీఎం అన్నారు. ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.. విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశామన్నారు. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించామని సీఎం వెల్లడించారు. రూ. 4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించామన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయని సీఎం తెలిపారు. విద్యుత్ రంగంతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయన్నారు. దావోస్



సదస్సుకు వెళ్లామని.. ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగామని అన్నారు. అలాగే విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగామని సీఎం తెలిపారు. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని తెలిపారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుందని... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలని సూచించారు.

# ఏపీలో 14 కొత్త ప్రాజెక్టులు.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎస్ఐపీబీ

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 14వ ఎస్ఐపీబీ సమావేశం**

**రాష్ట్రంలో రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు ఆమోదం**

**కొత్త పరిశ్రమల ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు**

**ఇంధనం, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు**

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశంలో భారీ పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో మొత్తం రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటి ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

**ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలివే...**

- ఆర్ణ కోస్టల్ రిసార్ట్స్–బాపట్ల జిల్లా–రూ. 187.58 కోట్లు–250 ఉద్యోగాలు
- సైవెన్, యూనిఫై కన్సార్షియం–బాపట్ల జిల్లా–రూ. 183.87 కోట్లు–196 ఉద్యోగాలు
- శుభం, ఇంద్రనీర్ కన్సార్షియం–బాపట్ల జిల్లా–రూ. 64.44 కోట్లు–100 ఉద్యోగాలు
- ఇస్కాన్–సత్యసాయి జిల్లా– రూ. 425.20 కోట్లు–1035 ఉద్యోగాలు
- సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్–అనంతపురం జిల్లా –రూ. 200.82 కోట్లు–245 ఉద్యోగాలు
- నవ ఫుడ్ సెంటర్–తిరుపతి జిల్లా– రూ. 44.42 కోట్లు–500 ఉద్యోగాలు
- వెబ్ సోల్ రెన్యూవబుల్–నాయుడుపేట–రూ. 3538 కోట్లు–1980 ఉద్యోగాలు
- టాటా పవర్–నెల్లూరు జిల్లా–రూ. 6675 కోట్లు–1000 ఉద్యోగాలు
- రామ్ కో సిమెంట్స్– నంద్యాల జిల్లా–రూ. 1500 కోట్లు–300 ఉద్యోగాలు
- షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ –కడప జిల్లా–రూ. 5571 కోట్లు–5000 ఉద్యోగాలు
- ఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్–తిరుపతి జిల్లా–రూ. 578 కోట్లు–382 ఉద్యోగాలు
- పయనీర్ క్లీన్ యాంప్స్–చిత్తూరు జిల్లా–రూ. 159 కోట్లు–600 ఉద్యోగాలు
- రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్ –విజయనగరం జిల్లా–రూ. 234 కోట్లు–165 ఉద్యోగాలు
- రిలయెన్స్ కన్స్యూమర్స్–అనకాపల్లి జిల్లా– రూ. 30 కోట్లు.

# బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

మొదటి పేజీ తరువాయి

తాత్కాలిక కాలువను రూపొందించడానికి పనులు చేపట్టినట్లు తెలిపింది. అందుకోసం సమగ్ర బ్లో అవుట్ నియంత్రణ ప్రణాళికను ఖరారు చేసినట్లు పేర్కొంది. అగ్నికీలల తీవ్రతను తగ్గించేందుకు నిపుణుల బృందం పని చేస్తోందని తెలిపింది. 600 మీటర్ల వ్యాసార్ధంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి గాలి నాణ్యత, శబ్ద స్థాయిలను బృందం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని ఓఎన్‌జీసీ వెల్లడించింది. ఇంకోవైపు ఈ మంటలను గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమండ్రి, నర్సాపురంలోని ఓఎన్‌జీసీ బృందాలు రంగంలోకి దిగాయి. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు తమ వంతు ప్రయత్నాలను ఓఎన్‌జీసీ బృందం ముమ్మరం చేసింది. ఎగసిపడుతున్న అగ్నికీలలు కొంత మేర తగ్గాయని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లోఔట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాతే.. ఈ ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులనే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. బ్లోఅవుట్ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఓఎన్జీసీ టెక్నికల్ డైరెక్టర్ విక్రమ్ సక్సేనా సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బ్లోఅవుట్ కట్టడి చర్యలు, భద్రతా పరిస్థితులపై స్పష్టత ఇచ్చారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కోనసీమలోని గ్యాస్ బ్లోఅవుట్ మరో ఐదు రోజులు పాటు కొనసాగే అవకాశం ఉందన్నారు. అయితే ఇప్పటికే 95 శాతం బ్లోఅవుట్‌ను విజయవంతంగా కట్టడి చేశామని, మిగిలిన గ్యాస్‌ను క్యాపింగ్ చేసేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు..అయితే, బ్లోఅవుట్ కొనసాగినా ఎలాంటి ప్రాణహాని, ప్రమాదం ఉండదని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని విక్రమ్ సక్సేనా తెలిపారు. గ్యాస్ లీక్ ప్రాంతంలో ప్రస్తుతం వాటర్ అంబ్రెల్లా భద్రతా విధానం అమలు చేస్తున్నామని, ఐదు వైపులా నిరంతరం నీరు చిమ్ముతూ మంటలు చెలరేగకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భూభాగంలో మిగిలిన గ్యాస్‌ను పూర్తిగా నియంత్రించేందుకు రోజుకు అనేక టెక్నికల్ పరిశీలనలు, నిపుణుల సూచనలతో క్యాపింగ్ పక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇక, ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఒక్క ప్రాణి కూడా ప్రమాదానికి గురికాలేదని అధికారులు ధృవీకరించారు. బ్లోఅవుట్ కారణంగా కాలిపోయిన కొబ్బరి చెట్లు, దెబ్బతిన్న పంట భూములకు ప్రభుత్వ



నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, మరో ఏడు రోజులు పాటు ఐదు వైపులా నీటిని చిమ్మే రక్షణ చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బ్లోఅవుట్ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు జిల్లా యంత్రాంగం, ఓఎన్జీసీ నిపుణులు, కేంద్ర,రాష్ట్ర విభాగాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తాయని వెల్లడించారు. ప్రస్తుతం 95శాతం కట్టడి కావడంతో ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గిందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు అధికారులు..

## బ్లో ఔట్‌పై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**అమరావతి :** బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ బ్లో అవుట్ ప్రమాదంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. బ్లో అవుట్ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు వివరించారు. గ్యాస్ లీక్‌ను అరికట్టేందుకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను సీఎస్ విజయానంద్, హోంమంత్రి అనిత, పోలీసు ఉన్నతాధికారులు, సీఎంవో సహా ఇతర అధికారులు వివరించారు. ప్రమాద స్థలంలో ప్రస్తుత పరిస్థితి, ప్రజల రక్షణకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ఆయా గ్రామాల ప్రజలకు అందుతున్న సహాయ చర్యలపైనా అధికారులతో సీఎం మాట్లాడారు. ఇలాంటి ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతారని... వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితిని వివరించి అండగా నిలవాలని సూచించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఇళ్లు, ఊళ్లు వదలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని చెప్పారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి, ఇతరత్రా నష్టం జరిగిన వారికి నష్టపరహారం అందించే చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందించాలని సూచనలు చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి తరహా ఘటనలు తలెత్తకుండా ఓఎన్‌జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశ నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

# పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు


**అమరావతి :** తిరుమలలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై మంగళవారం హైకోర్టులో విచారణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకోవచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు జనవరి 8 వాయిదా వేసింది. కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్ఐ లక్ష్మి రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్‌కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# రాయలసీమకు అసలు ద్రోహి చంద్రబాబే

మొదటి పేజీ తరువాయి

అయ్యిందని వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.. ప్రాజెక్టుల విషయంలో క్యూసెక్కులు, టీఎంసీలకు మధ్య కనీస తేడా సైతం తెలియని వ్యక్తి మంత్రి నిమ్మల రామనాయుడని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి రాయలసీమ ఎత్తిపోతల పథకం విలువ ఏలా తెలుస్తుందని ప్రశ్నించారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ లిఫ్టుతో ఎన్ని జీవితాలు ముడిపడి ఉన్నాయన్న విషయం మంత్రికి ఏం తెలుసని ప్రశ్నించారు. రాయలసీమను ఎడారిగా మార్చబోతే దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ తెచ్చి ఊపిరి పోశారన్నారు. అప్పట్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోతిరెడ్డిపాడును అడ్డుకునేందుకు ప్రయత్నించారని చంద్రబాబు ప్రభుత్వానికి రాయలసీమ మీద ఎందుకంత కోపమో తెలియదన్నారు. చంద్రబాబే రాయలసీమకు మరణ శాసనం రాశారని తెలిపారు. 1995లో ఆల్మట్టి డ్యాం నిర్మాణాన్ని ఆపలేదు. అప్పటినుంచే చంద్రబాబు రాయలసీమ విషయంలో కుట్రలు జరుపుతున్నారని తెలిపారు. ఇప్పుడు రాయలసీమ లిఫ్టుపై చంద్రబాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అక్కడి ప్రజలు సహించరన్నారు. ఆల్మట్టి నుండి జూరాలకు నీరు వచ్చేసరికే వాటిని పక్క రాష్ట్రాలు దోచేస్తున్నాయి. శ్రీశైలంలో 800 అడుగులకు నీరు రాకముందే తెలంగాణకు జలాలు వెళుతున్నాయి. ఇక వీటన్నిటిని దాటి ఇక రాయలసీమకు నీరు ఏప్పుడు వస్తుందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టులో కనీసం డేడ్ స్టోరేజీ వాటర్ కూడా ఉండడం లేదు. చంద్రబాబు నిర్లక్ష్యం వలనే రాష్ట్రంలోని ప్రాజెక్టుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. బ్రహ్మం సాగర్, గండికోట ప్రాజెక్టులను మాజీ సీఎం జగన్ పూర్తి చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాయలసీమకు చేసిందేంటని ప్రశ్నించారు. మంత్రి నిమ్మలతో చంద్రబాబు మాట్లాడించిన మాటలను వెంటనే వెనక్కు తీసుకోవాలని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని సంవత్సరంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాయలసీమ ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబుపై ఒత్తిడి చేసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై పనిచేసే కార్యక్రమాల్ని ఆపించించానని తెలిపారని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.. గతంలో చంద్రబాబు ఎన్నోసార్లు విభిన్న కారణాలతో పనులను నిలిపివేశారని ఒకసారి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేకపోవడంతో ఆపామని, మరలా ఇతర కారణాలు చెప్పారని విమర్శించారు. అలమట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును కూడా తిరస్కరించడం గురించి, అలాగే ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం స్టోరేజ్ స్థాయిని రెండింతలు పెంచుతున్న విషయం పై ఏపీ ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా లేకపోవడం పై కూడా ప్రశ్నించారు . గత 20 సంవత్సరాల్లో కేవలం నాలుగు సంవత్సరాలకే మాత్రమే నీటి విడుదలను ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. అనేక సంవత్సరాలుగా నీటి సమస్యతో కష్టపడుతున్న రాయలసీమ ప్రజలకు నీటి ఇబ్బంది ఇంకా కొనసాగుతోందని అతడు అభిప్రాయపడ్డారు. అయితే, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంపు వల్ల అనేక ప్రాజెక్టులకు నీళ్లు రావడంలో మార్పులు చూపితే కూడా నిజానికి నీటి విడుదల విషయంలో సరైన సమాధానాలు లేవని వ్యాఖ్యానించారు. ఇక, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడానికి 881 అడుగులు కావాలన్నారు.. కానీ, ఆ స్థాయికి నీటిని నిలుపకపోవడం వల్ల ఇబ్బందులు కొనసాగుతుండటాన్ని శ్రీకాంత్ ప్రశ్నించారు. అంతేకాదు, నారాయణపూర్, జూరాల నిండిన తర్వాతే శ్రీశైలం నీళ్లు రావాల్సిన అవసరం ఉన్నప్పటికీ.. ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోలేదన్న అనుమానం వ్యక్తం చేశారు. నీటి హక్కులు, ప్రాజెక్టులను అమలు చేసే విధానంలో సమ సమానత్వం లేదు అని, దిగువ రాష్ట్రాలకు ఎక్కువ హక్కులు ఉన్నట్టు భావిస్తున్నామని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. వైఎస్ఆర్, జగన్ ప్రభుత్వం తొలగించిన ప్రాజెక్టులు, నీటి పంపిణీ సముచితంగా జరగడం లేదని విమర్శించారు. మీరు వాదించే అంశాలను బట్టి మీరు చెబుతున్నది సరైనదేనా? అన్న ప్రశ్నను నేరుగా చంద్రబాబుకే వేశారు.. అయితే, ఎగువ ప్రాజెక్టులపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.


## రాయలసీమ ఎత్తిపోతలను పరిశీలించిన వైఎస్సార్‌సీపీ నేతలు



**నంద్యాల :** రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు సందర్శించారు. మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా చక్రపాణి రెడ్డి, శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, కల్పలతరెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, సమన్వయ కర్త దారా సుధీర్ పరిశీలించారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అంటూ వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలను సస్యశ్యామలం చేయాలనేది వైఎస్ జగన్ కల.. 2020లో రాయలసీమ ఎత్తిపోతలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. రూ.3,207 కోట్ల వ్యయంతో వైఎస్ జగన్ రాయలసీమ ప్రాజెక్టును చేపట్టారు. చీకటి ఒప్పందం చేసుకునే చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టును వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

## శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# వెనెజులా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

## మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా



**కారకాస్ :** వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజులా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్‌హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷-లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పు చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు, స్మార్ట్ సిటీ, రైల్వే బ్రిడ్జి

## నేటినుంచి అమరావతి భూసేకరణ: నారాయణ



**అమరావతి :** రాజధాని అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు, స్మార్ట్ సిటీ, రైల్వే బ్రిడ్జి కోసం నేటి నుంచి భూ సమీకరణ చేపడుతున్నామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎంద్రాయి, వడ్డమాను నుంచి రెండో దశ భూసమీకరణ చేపడతామని వెల్లడించారు. సీఆర్డీఏలో కొత్తగా 754 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపినట్లు మంత్రి వివరించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డిప్యుటేషన్ ప్రాతిపదికన వీటిని భర్తీ చేస్తామని తెలిపారు. ఏడుగురు మైనర్లకు ఫించను ఇచ్చేందుకు అథారిటీ అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేని అనాథలకు నిబంధనలు సడలించి ఫించను మంజూరుకు ఆమోదించినట్లు తెలిపారు. రైతులు చెప్పిన.. రోడ్ హిట్ సమస్య పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. 112 ఫిర్యాదులు రోడ్డు సూల సమస్యకు సంబంధించి ఉన్నాయని వివరించారు. కృష్ణా నదిలో ఎకరా స్థలంలో మెరీనా ఏర్పాటుకు సీఆర్‌డీఏ ఆమోదించినట్టు స్పష్టం చేశారు. సీడ్ యాక్సిస్ రోడ్డుపై నాలుగున్నర ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు. సమీకరించిన భూముల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు.

# రాయలసీమపై జగన్ మొసలి కన్నీరు

## సీమ ప్రాజెక్టులు అంటే ఎన్టీఆర్, చంద్రబాబు

## మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి :** రాయలసీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్లలో రాయలసీమకు ఏం చేశావని అక్కడి ప్రజలే జగన్‌ను అడుగుతున్నారన్నారు. రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. ఐదు సంవత్సరాల పాలనలో సినిమా సెట్టింగులు వేసి ఉత్తుత్తి ప్రాజెక్టులు ప్రారంభించారంటూ÷ర్ అయ్యారు. రెండు రోజులు నుంచి వైసీపీ కరపత్రికలో అబద్దాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమ ప్రజలు మరింత ఆలోచనాపరులని, దిట్టలని... జగన్ అబద్దాలను వారు నమ్మరన్నారు. రాయలసీమ కోసం ఎన్టీఆర్ దూరదృష్టితో వ్యవహరించారని గుర్తుచేశారు. రాయలసీమ కరవుకు సాగునీరే శాశ్వత పరిష్కారమని ఎన్టీఆర్ వాటిని ప్రారంభించారని.. చంద్రబాబు వాటిని కొనసాగించారన్నారు. ఒక సీజన్‌కు నీటిని ఉపయోగించుకున్నాక కూడా ప్రాజెక్టులలో 86 శాతం నీరు నిల్వ ఉందని తెలిపారు. 79 శాతం రాయలసీమలో నీటినిల్వ రెండవ క్రాంప్ కోసం నిల్వ ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రిజర్వాయర్లు కళకళలాడేవని.. నేడు చంద్రబాబు పాలనలో కూడా అలానే ఉన్నాయని చెప్పారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి హంద్రీనీవాకు చెందిన 3500 క్యూసెక్కుల నీటిని ఎందుకు పంపింగ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే మడకశిరకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళామని నిమ్మల రామానాయుడు చెప్పారు. 2019 - 24లో ఐదేళ్లలో రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రూ.3140 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఐదేళ్లలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఫించా ప్రాజెక్టు తెగిపోయి దాని ప్రభావం అన్నమయ్య ప్రాజెక్టుపై పడుతుందని చెప్పినా జగన్ పట్టించుకోలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల ఇసుక దోపిడీ కోసం ఫించా నుంచి వచ్చిన నీటితో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రాయలసీమకు వెళ్లి ఎవ్వరినైనా పరామర్శించారా అంటూ నిలదీశారు. నాడు చంద్రబాబు ఊరూవాడా తిరిగి బాధితులకు భరోసా, ధైర్యం ఇచ్చారన్నారు. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రుంగిపోయిందని అధికారులు చెబితే ఎందుకు పట్టించుకోలేదని జగన్‌ను నిలదీశారు. ఘోరకల్లు రిజర్వాయర్‌లో నీటిని నింపితేనే మిగిలిన ప్రాజెక్టులు నిండుతాయని.. అయినా ఆ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని... అలాంటిది జగన్ ఎలా రాయలసీమ గురించి మాట్లాడుతారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అవుకు రిజర్వాయర్ బండ్ కూలిపోతే తాము వెంటనే బాగుచేశామని మంత్రి అన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల భద్రత విషయంలో తుంగభద్ర ప్రాజెక్టు గేట్‌లు కొట్టుకుపోతే అక్కడికి కన్నమనాయుడును పంపారని గుర్తుచేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నీరు ఉండగానే స్టాప్ లాక్ గేట్‌ను ఐదు రోజుల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎ÷-లాంజ్ పూల్‌కు ప్రమాదమని చెబితే ఎందుకు జగన్ మరమ్మత్తులు చేయలేదని ప్రశ్నించారు. కూటమి వచ్చాక దానికి రూ.203 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమిదే

## ప్రచారం చేసుకోవడం వైకాపాకు అలవాటే

## మండిపడ్డ ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్

**విశాఖపట్నం:** భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమి ప్రభుత్వ విజయమని, ఈ ఘనత తమదేనంటూ ప్రచారం చేస్తున్న వైసీపీపై ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. ఏ పనీచేయని వైకాపాకు ఇలాంటి ప్రచారాలు చేసుకోవడం అలవాటేనన్నారు. మంగళవారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదేనని ఆయన స్పష్టం చేశారు. అందులో ఏ మాత్రం సందేహం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించి.. సంపద లేకుండా చేశారని మండిపడ్డారు. ఇప్పుడన్నీ తామే చేశామని వైసీపీ నేతలు చెబుతారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. భోగాపురం ఏయిర్‌పోర్టు వల్ల మంచి జరుగుతుందని.. దీనిని స్వాగతించాలని వైసీపీ నేతలను తాను కోరుతున్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నీటి ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల వాటా సమస్యలు పరిష్కరించుకోవడానికి ట్రిబ్యునల్స్ ఉన్నాయని గుర్తు చేశారు. బచావత్ ట్రైబునల్ కూడా సమావేశమైందన్నారు. ఏదైనా రాష్ట్రాల్లో నీటి సమస్యలు, అభ్యంతరాలు ఉంటే.. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెబుతారని వివరించారు. ఆ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించిందన్నారు. అలాగే పాత ప్రాజెక్టులను పూర్తి చేసుకొని ముందుకు వెళ్తోందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కెనాల్ పూర్తి చేసి.. కుప్పం వరకు నీళ్ల అందిస్తామని ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. త్వరలోనే పురుషోత్తపట్నం పూర్తి స్థాయి పనులు ప్రారంభమవుతాయని.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. ప్రాజెక్టులన్నీ పూర్తయితే.. ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# టిక్కెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

## హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు

**హైదరాబాద్ :** సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి పలు తెలుగు చిత్రాలు. ముఖ్యంగా అగ్ర కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. టికెట్ ధరలు పెంచకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరపు న్యాయవాదులు కోరగా, అందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు 'ది రాజాసాబ్' చిత్ర బృందం ఇప్పటికే టికెట్ ధరల పెంపు విషయమై హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (పన్నులతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి).. 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. కోర్టు ఇచ్చే ఆదేశాలననుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

# భోగాపురం పూర్తి చేసిన ఘనత బాబుదే

## అన్ని పనులు దగ్గరుండి చేయించిన చంద్రబాబు

## వైకాపా పాత్ర కించిత్తు కూడా లేదన్న పట్టాభి



**అమరావతి :** భోగాపురం విమానాశ్రయానికి అనుమతులు తీసుకుని రావడంతో పాటు, పూర్తి చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందని తెదేపా నేత పట్టాభిరామ్ అన్నారు. పట్టుదలతో విమానాశ్రయం పూర్తి చేయించిన చంద్రబాబు అభినదనీయుదన్నారు. అయితే దీనికి అనుమతులు తెచ్చామంటూ వైకాపా అవాస్తవాలు ప్రచారం చేస్తోందని పట్టాభిరామ్ అన్నారు. 2016లోనే సైట్ క్లియరెన్స్ అనుమతులను సీఎం చంద్రబాబు సాధించారని చెప్పారు. భూసేకరణతో పాటు రైతులకు నష్టం జరగకుండా జీవో ఇచ్చారన్నారు. విమానాశ్రయానికి చంద్రబాబే అంకురార్పణ చేశారని వివరించారు. భోగాపురం విమానాశ్రయంపై పట్టాభి ప్రజెంటేషన్ ఇచ్చారు. భోగాపురం విమానాశ్రయానికి చంద్రబాబు ఎస్పీవీ ఏర్పాటుచేశారు. దీనికోసం అధికారులను నియమించారు. చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నట్లు వైకాపా పేటీఎం బ్యాచ్‌లు ఆరోపిస్తున్నాయి. వైకాపా పాత్ర ఇక్కడ ఏమీ లేకపోయినా తామే చేసినట్లు చెప్పుకొంటున్నారు. విమానాశ్రయం నిర్మాణాన్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు గతంలో వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుంది. ఈ ప్రాజెక్టు వేగవంతానికి 2017లోనే స్టీరింగ్ కమిటీ ఏర్పాటైంది. కీలకమైన పర్యావరణ అనుమతులు తీసుకొచ్చాం' అని పట్టాభి వివరించారు.

# సంక్రాంతికి ఆర్టీసీ స్పెషల్ సర్వీసులు

## అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను నడపుతున్నట్లు వెల్లడి

**అమరావతి :** సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే వారికోసం ఏపీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రోజూ నడిచే రెగ్యులర్ సర్వీసులకు అదనంగా 8,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఈసారి స్త్రీశక్తి పథకం దృష్ట్యా రాష్ట్రంలో పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక బస్సుల ఏర్పాటులో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ తెలిపింది. 71 శాతం బస్సులను రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య ప్రత్యేక సర్వీసులుగా నడపాలని నిర్ణయించింది. గ్రామాలు, మండలాలు, పట్టణాల మధ్య రద్దీ గణనీయంగా పెరిగిన దృష్ట్యా.. వీటి మధ్య 6 వేల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాలకు 2,432 ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు కేటాయించింది. పండుగ ముందు రోజుల్లో మొత్తం 3,857 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. వీటిలో హైదరాబాద్‌కు 240, బెంగళూరుకు 102, చెన్నైకు 15 బస్సులు ఏర్పాటు చేయగా... రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు 3500 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. పండుగ తిరుగు ప్రయాణానికి మొత్తం 4,575 బస్సులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు 1800, బెంగళూరు 200, చెన్నై 75 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా.. వీటిలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల మధ్య నడిపేందుకు 2500 బస్సులు ఏర్పాటు చేశారు. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. దూర ప్రాంతాలకు నడిచే ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు తెలిపింది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




సంపాదకీయం

# రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ ?

రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయ డమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధయత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్తూపం, అంబేడ్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేడ్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్దం కావాలి.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# ఆవకాయ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట

## భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
## ప్రతి సెక్టార్‌కూ ప్రత్యేక అధికారుల బృందం
## నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేద్దాం
## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు






**విజయవాడ:** ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం జరగనుందని, ఈ ఉత్సవాల్లో పర్యాటకులకే పెద్దపీట ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ లక్ష్మీశ.. సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులతో కలిసి ఆవకాయ్ అమరావతోత్సవానికి సంబంధించి సమన్వయ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో కార్యక్రమాల విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత ఉత్సవాల నిర్వహణలో విశేష అనుభవమున్న టీమ్‌వర్క్స్ సంస్థ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అవకాయ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పున్నమిఘాట్‌తో పాటు భవానీ ద్వీపంలో సినిమా, సంస్కృతి, సాహిత్యాలకు సంబంధించి వినూత్న కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని 20 సెక్టార్లకు సంబంధించి ఒక్కో సెక్టార్‌కు జిల్లా అధికారితో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీలకు చెందిన అధికారులు, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేశామని.. ఎక్కడా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అగ్నిమాపక, విద్యుత్ శాఖలతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉత్సవాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని.. వేదికల వద్ద కూడా స్పాట్ రిజిస్ట్రేషన్‌కు వీలుకల్పించినట్లు తెలిపారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య వంటి కనీస సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికత సహాయంతో ఇప్పటికే దసరా ఉత్సవాలతో పాటు భవానీ దీక్షల విరమణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని.. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆవకాయ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేశామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. సీసీటీవీలు, డ్రోన్లు, కమాండ్ కంట్రోల్ రూమ్ సేవలను ఉపయోగించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు పర్యాటకులు మధురానుభూతులను సొంతం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ భవానీ ద్వీపంలో ఉత్సవాల నిర్వహణకు తొమ్మిది బోట్లు, నాలుగు జెట్టీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ప్రణాళికాయుత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, ఏడీసీ డా. డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు మానవ అక్రమ రవాణా బారిన పడకూడదన్నదే లక్ష్యం

## ఆడబిడ్డల భద్రతకు పూర్తి హామీ ఇచ్చేలా కట్టుదిట్టమైన నివారణ చర్యలు
## మానవ అక్రమ రవాణాపై సమస్యలు రాకముందే నివారణే ప్రభుత్వ ధ్యేయం
## మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి




**విజయవాడ:** సమస్యలు ఉద్భవించిన తరువాత వాటికి పరిష్కారాలు వెతకడం కంటే, అవి తలెత్తకముందే కట్టుదిట్టమైన నివారణ చర్యలను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తే అనుకూల ఫలితాలు ఉంటాయని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలిపారు. స్థానిక బందరు రోడ్డు బెంజ్ సర్కిల్ సమీపంలోని జేడ్ సూట్స్ హోటల్లో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో బాలికల సంరక్షణ మరియు మానవ అక్రమ రవాణా నిరోధంపై శిక్షకులకు శిక్షణ అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఏ. సూర్య కుమారి హాజరై మాట్లాడుతూ.. బాలల రక్షణ, మహిళా సాధికారత కోసం మహిళలు, గర్ల్ చైల్డ్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ పథకాల సమన్వయానికి ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ (ఐవీజ) ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. యువకుల కోసం ‘యువ’, బాలికల కోసం ‘సఖి’ గ్రూపులను ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 23 లక్షల మంది పిల్లలను గ్రూపులుగా చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ సంస్థలు, బడి బయట పిల్లలతో సహా 100 శాతం కవరేజ్ సాధించడమే లక్ష్యమని చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూ, వారి గౌరవాన్ని మానవ అక్రమ రవాణా దోచుకుంటుందన్నారు. కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు, సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత తప్పుదారిలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, పిల్లల భద్రతకు టోల్ ఫ్రీ నంబర్ 112, వన్-స్టాప్ సెంటర్స్ ద్వారా అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమస్యలు వచ్చిన తర్వాత కాకుండా, ముందస్తు నివారణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, బాలల భద్రత, మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అధికారులకు కార్యదర్శి ఏ. సూర్యకుమారి తెలియజేశారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ సునీతా కృష్ణన్ మాట్లాడుతూ... ట్రాఫికింగ్ విముక్తి, నివారణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక కార్యకర్త సునీతా కృష్ణన్ మానవ అక్రమ రవాణా బాధితుల దయనీయ పరిస్థితిని వివరించారు. సాంకేతికతకు ప్రతి ఒక్కరూ బాధితులుగానే ఉంటున్నారని, అక్రమ రవాణాలో చిక్కుకున్న అమ్మాయిలలో 25-30 శాతం మంది హెచ్ఐవి బారిన పడుతున్నారని, వారు తీవ్ర శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడం ఎంతో క్లిష్టమని, షెల్టర్ హోమ్స్ అనుభవాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడమే కాకుండా, అసలు జరగకుండా ముందస్తు నివారణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏటా సుమారు 30 లక్షల మంది అక్రమ రవాణాకు గురవుతుండగా, అందులో 45 శాతం మంది పిల్లలేనని తెలిపారు. వేశ్యావృత్తి మాత్రమే కాకుండా బాల కార్మికులు, అక్రమ దత్తతలు, అవయవ వ్యాపారం కోసం కూడా మహిళలు, పిల్లలు అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2003లోనే దేశంలో తొలిసారిగా అక్రమ రవాణా నిరోధక పాలసీని అమలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అందుతున్న సహకారాన్ని అభినందించారు. కార్యక్రమంలో మిషన్ వాత్సల్య జాయింట్ డైరెక్టర్ ఎం. శిరీషా, మిషన్ శక్తి జాయింట్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) ఎస్. నాగ శైలజ, జాయింట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్. సునంద, అసిస్టెంట్ డైరెక్టర్ పి. లావణ్య, ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, నోడల్ ఆఫీసర్ సాయి శైలజ, ప్రజ్వల జూనియర్ డైరెక్టర్ మహ్మద్ అలీ, తదితరలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 7 జనవరి 2026
పేజీ : 5

# ప్రతీ అడుగు రైతు సంతోషం కోసమే

**- 51 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం - రైతులకు 24 గంటల్లోనే ధాన్యం చెల్లింపులు**

**- పౌర సరఫరాల శాఖా మంత్రి నాదేండ్ల మనోహర్**



**విజయనగరం (మనసులోమాట) జనవరి 06 :** రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో సుమారు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రైతుకు ఎటువంటి కష్టం రాకుండా వెన్నంటే ఉండి ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రతి అడుగు రైతు సంతోషం కోసం, సంక్షేమం కోసమేనని ఆయన పేర్కొన్నారు. మంత్రి నాదేండ్ల మనోహర్ మంగళవారం విజయనగరం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా బొండపల్లి మండలం రాచకిండాం గ్రామంలో పర్యటించిన మంత్రి, నేరుగా రైతుల కల్లాల వద్దకు వెళ్లి వారితో మమేకమయ్యారు. క్షేత్రస్థాయిలో ధాన్యం నిల్వలను, నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఆయన, కొనుగోలు ప్రక్రియపై రైతులతో సుదీర్ఘంగా చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు బండారు కృష్ణమూర్తి, గులిపిల్లి వెంకటరమణ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తమకు ఎటువంటి సమస్యా లేదని, డబ్బులు 24 గంటలలోపే జమ అవుతున్నాయని చెప్పారు. అనంతరం అక్కడ నిర్వహించిన రైతుల సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, అన్నదాతల వెన్నంటే ఉంటూ వారికి ఎటువంటి కష్టం రానివ్వబోమని స్పష్టం చేశారు. గతంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తోందని వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ప్రభుత్వం భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఆయన ప్రకటించారు. ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు. ఈ నెల 10వ తేదీలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేసి, గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. గతేడాది 31 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఈ ఏడాది 51 లక్షలు సేకరించి కొత్త రికార్డును సృష్టిస్తామని పేర్కొన్నారు. 97.6 శాతం మందికి 24 గంటల్లోపే డబ్బులు జమ అయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం కేవలం 29 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించిందని, అలాగే చివరి ఏడాది రైతులకు రూ.1674 కోట్లు, మిల్లర్లకు సుమారు రూ.1100 కోట్లు బకాయిలు ఉంచేసిందని చెప్పారు. రైతులు పండించిన సన్నరకం బియ్యాన్ని సేకరించి సుమారు 36000



పాఠశాలలకు, 4వేల హాస్టళ్లకు మధ్యాహ్నభోజనం కోసం సరఫరా చేస్తున్నామని చెప్పారు. బియ్యం బస్తాలపై వాటిని పండించిన రైతు పేరును కూడా రాస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం మందికి వ్యవసాయం ద్వారానే ఉపాధి లభిస్తోందని, రైతు కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సమాజ ఆకలిని తీర్చే రైతుకు నమ్మకం, భద్రత కల్పించి, భరోసానివ్వడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి చెప్పారు. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ మరియు ఎండి ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ, ఎంతోకష్టపడి పంట పండించే రైతు నష్టపోకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వారి కష్టాలు, సమస్యలు తెలుసుకోవడానికే ఇలా పర్యటనలు చేస్తున్నామని చెప్పారు. నూకలు ఎక్కువగా రావడం, ఇతరత్రా కారణాలతో జిల్లాలో 1121 రకం వరిసాగును తగ్గించాల్సి ఉంటుందని సూచించారు. దానికి బదులు ఇతర లాభదాయక రకాలను సాగుచేయాలని కోరారు. జిల్లాలో సేకరిస్తున్న ధాన్యంలో తేమ 17 శాతం కంటే తక్కువగానే ఉంటోందని రైతులను అభినందించారు. గోధుమ పిండిని పంపిణీ చేయడానికి ప్రణాళికను రూపొందించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 96 శాతం మంది సన్న, చిన్నకార రైతులేనని, వారంతా ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. ధాన్యం సేకరించిన వారిలో 95 శాతం మందికి అదేరోజు డబ్బులు జమ అయ్యాయని తెలిపారు. మిల్లర్లకు బ్యాంకు గ్యారెంటీ విషయంలో 1‘3కి అవకాశం కల్పించడం వల్ల సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోందని, ఇప్పటికే చివరిదశకు చేరుకుందని వివరించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ మాట్లాడుతూ, జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటికే 3.37 లక్షల టన్నులను సేకరించడం జరిగిందని చెప్పారు. సుమారు 67వేల మంది రైతులకు రూ.687 కోట్లు రూపాయలను చెల్లించడం జరిగిందని తెలిపారు. డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, గజపతినగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పివివి గోపాలరాజు, మాజీ మంత్రి పడాల అరుణ, కూటమి నాయకులు కొండపల్లి కొండబాబు, మర్రాపు సురేష్, రెడ్డి పావని తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, సివిల్ సప్లయిస్ డిఎం బొడ్డేపలి శాంతి, ఆర్‌డిఓ డి.కీర్తి, తాహసీల్దార్ రాజేశ్వర్రావు, ఎంపిడిఓ గిరిబాల, డిప్యూటీ ఎంపిడిఓ జనార్ధనరావు, ఇతర అధికారులతో పాటు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# 50 లక్షలతో గొల్లవీధి లో రోడ్లు, సిసి కాలువల నిర్మాణం

**84 వ వార్డు టిడిపి ఇంచార్జి మాదంశెట్టి నీలబాబు చే ప్రారంభం**

**అనకాపల్లి, జనవరి 6 (మనసు లో మాట):** అనకాపల్లి జివిఎంసి 84 వ వార్డు లోని గొల్లవీధి లో 50 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి కాలువలు, సిమ్మెంటు రోడ్లు ఆ వార్డు టిడిపి ఇంచార్జి మాదంశెట్టి నీలబాబు మంగళవారంప్రారంభించారు.జివిఎంసి ప్రధాన కమిషనర్ కేతన్ గార్గే కు 84 వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి నీలబాబు పంపిన ప్రతిపాదనలు మేరకు ఆ నిదులు మంజూరైనట్లు నీలబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, పిళ్ళా తారకేష్, కాండ్రేగుల జగదీష్, దానబోయిన నీలకంఠరావు, ఏఈ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బొడ్డేడ ప్రసాద్

**మునగపాక, జనవరి 6, మనసులో మాట..** మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త, అరుకు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి స్థానిక సమస్యల మీద చర్చించినట్లు తెలిసింది. ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న మునగపాక మండలాన్ని అడ్డరోడ్ రెవెన్యూ డివిజన్ లో కలపాలన్న ప్రభుత్వ ప్రతిపాదనపై వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో పోరాటం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించామని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి కి బొడ్డేడ ప్రసాద్ వివరించినట్లు తెలిసింది.

# మిల్లర్లపై మంత్రి నాదేండ్ల ఆగ్రహం

**విజయనగరం (మనసులోమాట) జనవరి 6 :** జిల్లాలోని రైస్ మిల్లర్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన బొండపల్లిలోని లక్ష్మీనారాయణ మోడరన్ రైస్ మిల్లును మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లర్ల అసోసియేషన్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ధాన్యాన్ని మర పట్టి ప్రభుత్వానికి అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి అసహనాన్ని వ్యక్తం చేశారు. సీఎంఆర్ విషయంలో ఎందుకు వెనుకబడ్డారని నిలదీశారు. ఇప్పటికి కేవలం 17 శాతం మాత్రమే పూర్తి చేయడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. బ్యాంకు గ్యారంటీల విషయంలో కూడా జిల్లాలోని మిల్లర్లకు వెసులుబాటు ఇచ్చామని, అయినప్పటికీ మిల్లింగ్ విషయంలో పెద్దగా శ్రద్ధ చూపడం లేదని అన్నారు. రోజుకి 150 ఏసికేల చొప్పున మిల్లింగ్ చేయాలని, ఈ నెల 8 వ తేది లోగా 45,000 మెట్రిక్ టన్నులు పూర్తి చేయాలని మిల్లర్లను మంత్రి ఆదేశించారు. గోదాములు, నిల్వ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని, ఎఫ్సిఐ అంశాన్ని కూడా పరిష్కరించామని తెలిపారు. రైతులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యూ ఆర్ కోడ్ ప్రవేశపెట్టి దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి మనోహర్ తో బాటు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండి ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, డిసిఎంఎస్ చైర్మెన్ గొంప కృష్ణ, జెసి సేధు మాధవన్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరావు తదితరులు ఉన్నారు.

# గాజువాక అభివృద్ధికి స్పష్టమైన రోడ్‌మ్యాప్

**వీఎంఆర్డీఏలో జివిఎంసీ పనులపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సమగ్ర సమీక్ష**



**గాజువాక (మనసులోమాట) జనవరి 6..** విశాఖపట్నంలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో గురువారం జివిఎంసీ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు , విశాఖ ఎంపీ భరత్ , జివిఎంసీ కమిషనర్, మేయర్, నగరంలోని ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖల ఉ న్న తా ది, కా ం ు ల ు పాల్గొన్నారు.సమావేశంలో గాజువాక నియోజకవర్గం విజన్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం చేపట్టాల్సిన కీలక అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల విస్తరణ, అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్స్, ఇన్నర్ రింగ్ రోడ్డు, సర్వీస్ రోడ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘ నిధులు, జివిఎంసీ జనరల్ ఫండ్స్, హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (హామ్) ద్వారా చేపట్టే రోడ్ల అభివృద్ధి పనులను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని పల్లా అధికారులను ఆదేశించారు. పాత గాజువాక జంక్షన్ నుంచి కూర్మన్నపాలెం జంక్షన్ వరకు ఎన్‌హెచ్‌ఏఐ పరిధిలో సర్వీస్ రోడ్ల అభివృద్ధి, డ్రైన్ల షిఫ్టింగ్, విద్యుత్ లైన్ల మార్పు వంటి పనుల్లో శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. అలాగే కణితి గెడ్డ అభివృద్ధి ప్రాజెక్ట్ పై ప్రత్యేకంగా చర్చించారు. బీసీ రోడ్ నుంచి సముద్రం వరకు డ్రెయిన్ అభివృద్ధిని పోర్టు, స్టీల్ ప్లాంట్, జివిఎంసీ సమన్వయంతో వేగవంతం చేయాలని తెలిపారు. వరదల నివారణ, పట్టణ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ ప్రాజెక్ట్ కీలకమని అన్నారు.గాజువాకలో ప్లేగ్రౌండ్లు, ఓపెన్ స్పేస్‌ల అభివృద్ధి, గొంతినవానిపాలెం స్టేడియం, సిద్ధార్థనగర్ పార్క్, దిబ్బపాలెం గ్రౌండ్ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. అలాగే కొత్త గాజువాక జోనల్ ఆఫీస్ భవన నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తెలిపారు.దువ్వాడ ప్రాంతంలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్ ఏర్పాటు, డంపింగ్ యార్డ్ అభివృద్ధి వంటి అంశాలపై కూడా సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూగాజువాకను సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, ఓపెన్ స్పేస్‌లు వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో ఎలాంటి జాప్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రాధాన్యంగా, శాఖల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు



**విజయనగరం: (మనసులోమాట) జనవరి 6:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో చిన్న, మధ్యతరహా పత్రికల ప్రతినిధులు తమ నిరసనను వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి జిల్లాలో ఉన్న చిన్న మధ్యతరహా పత్రికల రిపోర్టర్లకు కవరేజ్ చేసేందుకు పిలుపు రాకపోవడం ఎంతో దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విలేకరులను విస్మరించి, ఇతర జిల్లాల నుంచి కవరేజ్ కోసం పిలవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.ఈ మేరకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారంలోనూ, అధికారిక కార్యక్రమాల్లోనూ చిన్న పత్రికల పట్ల వివక్ష చూపవద్దని, అందరికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రెస్ నోట్‌లు సమాచార శాఖ నుంచి చాలా ఆలస్యంగా అందుతున్నాయని, దీనివల్ల వార్తలను సకాలంలో కవర్ చేయడం కష్టమవుతోందని వారు పేర్కొన్నారు. సమాచార శాఖ స్పందించి ప్రెస్ నోట్‌లను కాస్త త్వరగా పంపాలని కోరారు.మంత్రి, కలెక్టర్ సానుకూల స్పందనచిన్న పత్రికల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాలపై తక్షణమే సమాచార శాఖ అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ నోట్‌లు సకాలంలో అందేలా చూస్తామని, స్థానిక చిన్న పత్రికల మనుగడకు మరియు ప్రాధాన్యతకు అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# అంతా మేమే చేశాం - రిబ్బన్ కటింగ్ మీది

**భోగాపురం ఎయిర్‌పోర్ట్ పై వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం (మనసులో మాట) జనవరి 6:** విజయనగరం జిల్లాకు ప్రపంచవ్యాపితంగా ప్రాధాన్యతను కల్పించినభోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభానికపునాదులు వేసిన వైఎస్ఆర్‌సిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, జిఎం.ఆర్ సంస్థకు, ఉత్తరాంధ్ర వాసుల తరపున జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, జెడ్పీ చెంయిర్‌మెన్ మజ్జిశ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం రైయిజింగ్ ప్యాలెస్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 4వేల 200 కోట్ల పెట్టుబడులు పెట్టి సకాలంలో పనులు చేపట్టేందుకు జగన్ సర్కార్ అనేక అనుమతులు తీసుకువచ్చిందని, భోగాపురం రైతుల త్యాగాల ఫలితం కూడా ఉందని అన్నారు. ఒక పట్టుదలతో 2020వ సంవత్సరం జూన్ 12వ తేదీన దీనికి జగన్ సర్కార్ బీజం వేసిందన్నారు. అదేరోజు జి.ఎం.ఆర్ తో ఒప్పందం కుదుర్చుకుని పిపిపి విధానంతో కృషిచేశారని తెలిపారు. నీటి అనుమతులు, సబ్‌స్టేషన్ భూసేకరణ కోసం 2,750 ఎకరాల భూమి సేకరణకు శ్రీకారం చుట్టిందని సవరవిల్లి కవులవాడ,ముంజేరు, మధురపేట పోలిపిల్లి రైతులు 404 కుటుంబాలవారిని ఒప్పించి 50ఎకరాల 30సెంట్లు సేకరించి 75కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయడం జరిగిందని తెలియజేశారు. 2023 మే 3వ తేదీన శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అనేక ప్రభుత్వ ఉత్తర్వులు వెనువెంటనే విడుదల చేసి మౌలిక కల్పన కోసం వాటి అనుమతుల కోసం నిరంతరం శ్రమించడం జరిగిందన్నారు. మూడుఏళ్ళు కష్టపడి చేసిన పనుల దృష్ట్యా రైతులు ఎంతో నమ్మకం పెంచుకున్నారని అయితే 2015 ఆగస్ట్ నెలలో 31వ తేదీన రాత్రికి రాత్రి 5వేల311 ఎకరాల పచిలుకు ఎయిర్‌పోర్ట్‌కు కావాలని కూటమి ప్రభుత్వం చెప్పడంతో అంత భూమి దేశంలో ఏ ఎయిర్‌పోర్ట్‌కు అవసరం లేదని...ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పేరుతో రైతులభూమి అప్పనంగా కాజేయాలన్న ఆలోచనని గ్రహించి నిరసనలు చేపట్టామని 156 మంది మీద అక్రమంగా కేసులు పెట్టారని వివరించారు. ఇంకా 130 కేసులు కోర్టులో సెటిల్ అవలసి వుందని అన్నారు. అయితే రైతల, వైసిపి నాయకుల నిరసలకు క్రిందకు దిగి 2వేల 700 ఎకరాలకు భూసేకరణ చాలు అని దారిలోకి వచ్చారని..ఈ మధ్యలో తగుదునమ్మా అని ఏ ఉన్నత అధికారి, ఏ ఇంజినీర్‌కానీ, కనీసం జిఎం.ఆర్ ప్రతినిధులు కానీ లేకుండా 2024లో ఫిబ్రవరి నెల 14న ఒక పెద్ద మనిషి తెలుగుదేశం నాయకులు మరలా శంఖుస్థాపన చేధశారని ఎద్దేవా చేశారు. 900కోట్ల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధిపనులు అక్కడ చేశామని మరి కూటమి ప్రభుత్వ వచ్చాక ఎన్ని జి.ఓలు..వేటికి తెచ్చింది..ఏ అనుమతులు కోరిందో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. 18 నెలల పాలనలో 12సార్లు భోగాపురం సంబంధిత మంత్రి రావడం సమీక్షల పేరుతో తిరడగంతోనే సరిపోయిందని అన్నారు. శంఖుస్థాపనలకు..ప్రారంభోత్సవాలకు కూటమి నాయకులు ముందుంటారని....ఎన్న వ్యవప్రయాసలకు ఓర్చి ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి మా రైతులు చేసి త్యాగాలు, మా నాయకుల కృషితో నేడు ఎయిర్‌పోర్ట్‌లో మొదటివిమానం ఎగరగలిగిందని.. అందుకే వాస్తవాలను ఉత్తరాంధ్రప్రజలు గ్రహించి జగన్ సర్కార్ చేసిన కృషిని అభినందిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌పి రాష్ట్ర కార్యదర్శులు కె.వి.సూర్యనారాయణరాజు, నెక్కల నాయుడుబాబు, జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి,జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు హైహింద్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ, పతివాడ అప్పలనాయుడు, మాజీ జెడ్పీటిసి ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి

**హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు, రక్తదాతల శిబిరాల నిర్వహకులు కోరిబిల్లి పరి**



అనకాపల్లి, జనవరి 6 (మనసు లో మాట):తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి (టిటిడి) విఐపి దర్శనాలను రక్తదాతలకు కూడా కల్పించాలని సర్వే జన ఐక్య వేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి అన్నారు. స్థానిక దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో సర్వే జన ఐక్య వేదిక అధ్వర్యంలో కోరిబిల్లి పరమేష్ (పరి), శిల్పి పరమేష్ తదితరులు రక్తదాతలకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేష్, పరి మాట్లాడుతూ రక్తదాతల సేవాభావాన్ని గుర్తించి, వారికి కూడా తిరుమల తిరుపతి దేవస్థానంలో బ్రేక్ దర్శన సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ లకు అనకాపల్లి సర్వే జనా ఐక్య వేదిక వ్యవస్థాపకులు, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు కోరుబిల్లి పరి విజ్ఞప్తి చేశారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి అత్యంత అవసరమైన వన్నారు. అయితే అంతటి ప్రాధాన్యత ఉన్న రక్తదాతలకు ఎటువంటి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. రక్తదాతలను ప్రోత్సహించడం వల్ల సేవా భావన మరింత విస్తరిస్తుందని పరి తెలిపారు.ప్రస్తుతం అనేక సంస్థలు రక్తదానం శిబిరాలు నిర్వహిస్తున్న తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి, రక్తదాతలకు సామాజిక గౌరవం ఇవ్వడం ద్వారా భవిష్యత్ లో మరిన్ని ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. కాండ్రేగుల నాగేశ్వరరావు, విల్లూరి సంతోష్ కుమార్, బుద్ధ పాండురంగ, మళ్ల సురేష్, పైడారాజు అప్పు, సాయి, మొల్లేటి నాని, యల్లపు శేషు, టి. ప్రసాద్ పాల్గొన్నారు.



పద్మశాలి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు గా

# తిప్పాన అప్పారావు నియామకం

### అప్పారావు నియామకం పట్ల పలువురు హర్షాతిరేఖాలు

**అనకాపల్లి, జనవరి 6 (మనసులో మాట):** అనకాపల్లి జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘ అధ్యక్షులు గా తిప్పాన అప్పారావు నియమితులయ్యారు. ఇటీవల తిరుపతి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలీ సంఘ సమావేశం జరిగింది. ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి.వీ నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అనకాపల్లి కి చెందిన తిప్పాన అప్పారావు అనకాపల్లి పద్మశాలి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు గా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు గా అప్పారావు నియామకం పట్ల పలువురి హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శి గా రాపర్తి ప్రభాకరరావు, కార్యనిర్వహక కార్యదర్శి గా అముజూరి రామకృష్ణ, ప్రచార కార్యదర్శి గా జాంశెట్టి శ్రీధర్ లు నియమితులయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గా చుక్కల వెంకటరమణ, వానపల్లి జగన్నాధం, బొజ్జా రామారావు, దొడ్డి బాబురావు లు నియమించడం జరిగింది. కాగా సంఘ జిల్లా అధ్యక్షులు గా అప్పారావు ను నియమించినందుకు అనకాపల్లి శ్రీ పద్మశాలి సంక్షేమ సంఘం, అఖిల భారత పద్మశాలీ సంఘం సెంట్రల్ కమిటీ లీగల్ అడ్వైజర్, కన్వీనర్ పంపాన సత్యనారాయణ తోపాటు పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

## కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**కోటవురట్ల (మనసులో మాట) జనవరి 6;** కూటమి ప్రభుత్వం భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు అన్నారు. మంగళవారం కోటవురట్ల మండలం జల్లూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు.రీసర్వే పూర్తయిన గ్రామాలకు ప్రభుత్వం పాస్ పుస్తకాలు జారీ చేసిందన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామసభ నిర్వహించి పుస్తకాలను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు తీసుకునే ముందు గతంలో తీసుకున్న పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులకు అప్పగించాలన్నారు. అనంతరం ఈకేవైసీ ద్వారా పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.మిగిలిన గ్రామాల్లో రీ సర్వే పూర్తయిన అనంతరం రైతులకు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. అరవింద సంస్థల పరిష్కారానికి ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడిలా నిస్వార్థ సేవ చేయాలి..కె



కోటపాడు, జనవరి 6 (మనసులో మాట ): తాత – తండ్రికి తగ్గ తనయుడిగా పూడి నారాయణమూర్తి ఎదగాలని జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే అన్నారు. మండలంలో మేడిచర్ల గ్రామంలో మాజీ శాసనసభ్యులు దివంగత పూడి మంగపతి రావు తనయుడు పూడి నారాయణమూర్తి జన్మదిన వేడుకలకు శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి వచ్చి ఆశీర్వదించి ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి జరిగిన కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తాత దివంగత పూడి అప్పలనాయుడు కోట పాడు సమితి ప్రెసిడెంట్గా చేశారని, అలాగే తండ్రి పూడి మంగపతి రావు శాసనసభ్యులుగా చేసి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అలాగే తాత తండ్రులకు తగ్గ తనయుడు గా నారాయణమూర్తి రాజకీయంగా ఎంతో ఎదిగే ప్రజలకు సేవ చేసి వాళ్ల పేరును నిలబెట్టాలని ఆకాంక్షిస్తూ దీవించారు. అనంతరం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, అలాగే 50 పడకల ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఫార్మా కంపెనీ ల సిఎస్ఆర్ నిధులతో

# పోలీస్ కార్యాలయానికి భారీ జనరేటర్, యుపిఎస్ ఏర్పాటు

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అభినందన



**అనకాపల్లి, జనవరి 6(మనసులో మాట):** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో పరిపాలనా పరమైన పనులు వేగవంతంగా మరియు ఆటంకం లేకుండా సాగడానికి వీలుగా, పరవాడలోని ప్రముఖ ఫార్మా కంపెనీ లు అందించిన సహకారం ఎంతో అభినందనీయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా మరియు వసుధ ఫార్మా కంపెనీలు అందించిన సహాయం పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కొనియాడారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులలో భాగంగా మాన్ కైండ్ ఫార్మా విద్యుత్ అంతరాయం కలగకుండా కార్యాలయానికి అవసరమైన భారీ జనరేటర్ ను అందించారు. లూపిన్ ఫార్మా మరియు వసుధ ఫార్మా కంపెనీలు కంప్యూటర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం యుపిఎస్ బ్యాకప్ వ్యవస్థను సమకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "జిల్లా పోలీస్ కార్యాలయంలో మినిస్టీరియల్ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు ప్రజలకు నిరంతరం సేవలందిస్తుంటారు. పవర్ కట్స్ వల్ల పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ఈ జనరేటర్ మరియు యుపిఎస్ వ్యవస్థలు ఎంతగానో ఉపయోగపడతాయి. సామాజిక బాధ్యతతో స్పందించి ఈ పరికరాలను అందించిన మాన్ కైండ్ ఫార్మా, లూపిన్ ఫార్మా మరియు వసుధ ఫార్మా యాజమాన్యాలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, మాన్ కైండ్ ఫార్మా ప్రతినిధులు రామలింగం, నరేష్, లూపిన్ ఫార్మా ప్రతినిధులు గంగరాజు, వెంకట్, వసుధ ఫార్మా ప్రతినిధులు రామరాజు, శ్రీ హర్ష, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, మల్లికార్జునరావు, రామకృష్ణారావు, మన్మధరావు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, శిరీష మరియు ఐటీ కోర్ శ్రీధర్ ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో సిద్ధం చేయడం

# ఎంత అభినందనీయం

### - రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు



**మునగపాక, జనవరి 6, మనసులో మాట..** కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు అవసరమైన ఎరువులను విత్తనాలను సకాలంలో సిద్ధం చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు. తిమ్మరాజుపేట గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వే పాసు పుస్తకాలు పంపిణీ మరియు యూరియా పశువుల దానపంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డేడ వెంకటరమణ , జనసేన పార్టీ అధ్యక్షులు దొడ్డి భాస్కరరావు ,కాల్వ సంఘం డైరెక్టర్ పచ్చి కోర నరసింహారావు బిజెపి నాయకులు మల్ల రామజోగి నాయుడు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

అసంపూర్తిగా, నాణ్యత ప్రమాణాలు లేకుండా ఉన్న డాబవలస వంతెన

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే నాణ్యత లోపం

### బాధ్యతగల కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి గ్రామస్తుల డిమాండ్



హుకుంపేట, జనవరి 05 (మనసులో మాట): మండలం లోని పట్టాం పంచాయతీ డాబవలస గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న వంతెన అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రమాదానికి నిలయంగా మారింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే వంతెన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అత్యవసరమైన ఈ వంతెనను నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, పనులు పూర్తికాకుండానే నిర్మాణాలు చేపట్టి వదిలేయడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే మార్గం ద్వారా ఉప్ప పీహెచ్‌సీ పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులు, వైద్య సేవల కోసం వెళ్లే ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం వంతెన దుస్థితి వల్ల వారు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోంది.ఈ వంతెన నిర్మాణానికి సంబంధించి ఆలోచన 1990 సంవత్సరంలోనే జరిగినా, 2025లో రూ.45 లక్షల గ్రాంటుతో పనులు ప్రారంభమయ్యాయి. అయితే సగం మేర పనులు చేపట్టిన కాంట్రాక్టర్, రెండు నెలల నుంచి నిర్మాణాన్ని నిలిపివేశారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.ఈ విషయంపై పట్టాం పంచాయతీ సర్పంచ్‌ను వివరణ కోరగా, వంతెనకు కేటాయించిన నిధులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు మళ్లీ రీటెండర్ వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇంకా సుమారు రెండు లక్షల రూపాయల పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఇప్పటివరకు బిల్లులు పూర్తిగా చెల్లించలేదని ఆయన చెప్పారు.



పట్టం పంచాయతీ బూత్ ఇంచార్జ్ కొర్రా నూకరాజు మాట్లాడుతూ, అధికారులు వెంటనే వంతెనను సందర్శించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. లేకుంటే గ్రామస్తులంతా కలిసి ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. అసంపూర్తిగా ఉన్న వంతెన వల్ల అత్యవసర సేవలు అందుకోవడంలోనూ ఆలస్యం జరుగుతోందని, కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామ సభలో అధికారులను నిలదీసిన వైసీపీ నాయకులు జగతా శ్రీను



**పాయకరావుపేట జనవరి 6 మనసులో మాట..** పాయకరావుపేట మేజర్ పంచాయతీలో పలు సమస్యలపై వైసీపీ నాయకులు జగతా శ్రీను గ్రామసభలో అధికారులను నిలదీశారు.జిల్లాలో ఎంతో పేరు ఉన్న పాయకరావుపేట మేజర్ పంచాయతీకి ఏడాదిన్నర కాలంగా రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక ఇన్చార్జులు కొనసాగుతున్నారని, రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించేందుకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో డేవిడ్ ను నిలదీశారు.రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పట్టణంలో పంచాయితీ పారిశుద్ధ్య సిబ్బంది సేకరిస్తున్న చెత్త, తాండవ నదిలో వేస్తున్నారని, దీని కారణంగా తాగునీరు, సాగునీరు కలుషితం అవుతుందని, డంపింగ్ యార్డ్ కు ఎకరా స్థలాన్ని కేటాయించాలని కోరారు.పంచాయితీలో కొత్తగా ఇళ్ళు నిర్మించుకునే వారికి ప్లాన్ అప్రూవల్ ఇవ్వడం లేదని,చివరకు గ్రామకంఠంలో కూడా ప్లాన్ అప్రూవల్ ఇవ్వకపోవడంతో ప్రజలు ఇళ్ళు నిర్మించుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎ ్ డ ్ ం త ్ ం న ా ్ న ం ్ ని తెలిపారు.గ్రామంలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు వెలగడం లేదని,అన్ని వీధుల్లో వీధిలైట్లు వేసి వెలిగించేందుకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పాయకరావుపేటకు చెందిన వారికి పివిల్ పురంలో సుమారు 1100 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని,ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, దీని కారణంగా ఇళ్ళు నిర్మించుకునేవారు వెనుకాడుతున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సభలో జగతా శ్రీను కోరారు.



ఎన్‌టిపిసి హిందూజా బొగ్గు లారీలు, ఫ్లయాష్

# లారీల కాలుష్యం అరికట్టాలి

### ప్రజా సంఘాలు డిమాండ్

**పరవాడ జనవరి 06,(మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో హిందూజా బొగ్గు లారీలు కాలుష్యం ఎన్టిపిసి ఫ్ల యాష్ లారీలు కాలుష్యం ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అధిక లోడ్లతో ప్రయాణిస్తున్న లారీ యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కాలుష్యం అరికట్టాలని పరవాడ పోలీస్ స్టేషన్ కి ప్రజా సంఘాలు మంగళవారం ఫిర్యాదు చేశారు. హిందూజా మరియు ఎన్ టి పి సి బొగ్గు లారీలు అధిక లోడులతో వెళ్లడం వలన బొగ్గు రోడ్లపై పడి దుమ్ము, ధూళి ఈ ప్రాంత ప్రజలపై ఎగిసిపడుతుందని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి రంగలి సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము, బొగ్గు లారీల కాలుష్యం వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ పి. మాణిక్యం, టీ. పుష్ప పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. మంగళవారం అనంతరం గని శెట్టి మాట్లాడుతూ లంకెలపాలెం, పరవాడ, పరవాడ సినిమా హాల్ జంక్షన్, ఊటగడ్డ, ప్రాంత ప్రజలు ఈ దుమ్ము ధూళి కాలుష్యంతో కాలుష్య కోరల్లో చిక్కుకొని అల్లాడిపోతున్నారని వెంటనే ప్రభుత్వం అధిక లోళ్ళతో ప్రయాణిస్తున్న బొగ్గు లారీలు, ఎన్టిపిసి ఫ్లయాష్ లారీలపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, లారీ యజమానులపై భారీ జరి మానాలు విధించి క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ ప్రాంత పర్యావరణాన్ని కాపాడాలని గని శెట్టి కోరారు. భవిష్యత్తులో బొగ్గు లారీలు ఫ్ల యాష్ లారీలు కాలుష్యంపై దీక్ష చేపడతామని గనిశెట్టి తెలిపారు

నర్సీపట్నం అన్న క్యాంటిన్ కమిటీ నూతన చైర్మన్‌గా

# చింతకాయల రాజేష్

### - పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### క్యాంటిన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి..



**నర్సీపట్నం, జనవరి 6, (మనసులో మాట) :** నర్సీపట్నంలోని అన్న క్యాంటిన్ నిర్వహణ, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి చైర్మన్‌గా ఏపీ స్పీకర్ తనయుడు, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ నియమితులయ్యారు. మంగళవారం నూతన కమిటీ సభ్యులు అన్న క్యాంటిన్‌ను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు.బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ చింతకాయల రాజేష్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం క్యాంటిన్‌లో వడ్డించిన భోజన ఖర్చు మొత్తాన్ని ఆయనే స్వయంగా భరించి, వచ్చిన వారందరికీ ఉచితంగా భోజన సౌకర్యం కల్పించారు. ఆహార రుచి, నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం కమిటీ సభ్యులతో కలిసి ఆయన కూడా అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. పేదవాడి ఆకలి తీర్చాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందిస్తోందని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి సమీపంలో ఈ క్యాంటిన్ ఉండటం వల్ల, సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులకు, వారి సహాయకులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఇకపై అన్న క్యాంటిన్ నిర్వహణ పూర్తిగా తమ కమిటీ పర్యవేక్షణలో ఉంటుందని రాజేష్ స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆహార నాణ్యతను తనిఖీ చేస్తామని, క్యాంటిన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన వెల్లడించారు. నూతన కమిటీ సభ్యులుగా డాక్టర్ వెంకట రమణ, పోతల జగదీశ్వరి, రుత్తల ప్రసాద్ రావు, బర్ల జ్యోతి నియమితులవ్వగా, మెంబర్ కన్వీనర్‌గా రేపాటి ప్రదీప్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్టుగోళ్లపల్లి లో రైతులుకు పాసు పుస్తకాలు పంపిణీ



**ఎస్. రాయవరం, జనవరి 6,(మనసులో మాట):** కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం పెట్టుగొల్లపల్లి గ్రామంలో రైతులుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసినట్లు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి అల్లు నర్సింహమూర్తి అన్నారు.పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో పాసుపుస్తకాలు పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు,డిసి ఎం పవన్ కల్యాణ్ లకు ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్ ఎస్ డిటి, విఅర్ఓ లతోపాటు ఉప సర్పంచ్ రామక్రిష్ణ , టీడీపీ నాయకులు వియ్యపు కనకరావు,గ్రామ టీడీపీ అధ్యక్షుడు రామారావు , గ్రామ టీడీపీ సెక్రటరీ కొప్పిశెట్టి సత్య శ్రీనివాస్ , టీడీపీ యువ నాయకులు మోహన అల్లు, జనసేన నాయకుడు మొల్లి రమణ పాల్గొన్నారు.



ఆరికతోట గ్రామంలో ఆంజనేయస్వామి

# విగ్రహం నేలకూల్చివేత

## - హిందూ భక్తుల్లో ఆగ్రహం

**విజయనగరం (మనసులోమాట), జనవరి 6 :** బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం, ఆరికతోట గ్రామంలో గడచిన 15 సంవత్సరాలుగా ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి నేలకూల్చిన సంఘటన హిందూ సమాజంలో తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ ఘటనపై గ్రామస్థులు, ముఖ్యంగా యువత తీవ్రంగా స్పందించారు.గ్రామంలోని ఈ విగ్రహం భక్తులకు ఆధారమై, రక్షణా స్వరూపమైన అభయ ఆంజనేయస్వామి రూపంలో దర్శనమిస్తూ వచ్చింది. కానీ రియల్ ఎస్టేట్ వ్యవసాయ అవసరాల కోసం ఈ విగ్రహాన్ని ధ్వంసం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటన హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ యువకుడు కనకల శ్యామ్ మాట్లాడుతూ, ఈ "సంఘటన హిందూ బంధువులందరినీ తీవ్రంగా కలచివేస్తుంది. గడచిన 15 ఏళ్లుగా ఉన్న స్వామివారి విగ్రహాన్ని నేలకూల్చిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి. హిందువుల మనోభావాలను కాపాడాలి. మా పోరాటానికి అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని పేర్కొన్నారు.ఈ ఘటన గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది. త్వరలోనే న్యాయం జరిగి, స్వామివారి విగ్రహాన్ని పున'ప్రతిష్ఠ చేయాలని భక్తులు ఆశిస్తున్నారు.

# మునగపాక ఎన్టీఆర్ కాలనీలో మంచినీటి పైప్లైన్ పునరుద్ధరణ

## పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న పంచాయితీ ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు



మునగపాక, జనవరి 6, మనసులో మాటమండల కేంద్రం మునగపాక ఎన్టీఆర్ కాలనీలో మంచినీటి సరఫరా చేసే పైప్లేన్ మరమతులకు గురి కావడంతో గత పది రోజులుగా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై ఉపసర్పంచ్ బొడ్డేడప్పలనాయుడుకు కాలనీ ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నామని, పైప్ లైన్ తక్షణమే పునరుద్ధించి మంచినీటి సరఫరాకు విఘాతో లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. తక్షణమే స్పందించిన అప్పలనాయుడు పంచాయతీ సిబ్బందిని కాలనీకి తీసుకువెళ్లి వెను వెంటనే మరమ్మత్తులు చేయించి ప్రజలు తాగునీటికి ఇబ్బంది లేకుండా చేయడంతో అప్పలనాయుడుకు ప్రజల అభినందనలు తెలియజేశారు.

# మంటలో చిక్కుకుని వృద్ధుడు సజీవ దహనం



**రావికమతం జనవరి 7 (మనసులో మాట) :** మండలంలో కవ్వగుంట గ్రామానికి చెందిన రొబ్బా చిన కళ్యాణం దొర 70 మంటల్లో చిక్కుకొని సజీవ దహనం అయ్యారు. తన వ్యవసాయ పాకలో సోమవారం స్నానానికి అవసరమైన వేడి నీళ్లు మరగపెట్టేందుకు వెలిగించిన పొయ్యి నిప్పురవ్వలు ఎగసి పాకకు నిప్పు అంటుకుందని బంధువులు భావిస్తున్నారు. ఈ మంటల్లోంచి తప్పించుకోలేక చిన కళ్యాణం సజీవ దహనం అయ్యారు మృతుడు భార్య గతంలోనే చనిపోగా ఒంటరిగా జీవిస్తున్నారు . కళ్యాణం దొర కుమారుడు బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై రఘువర్మ తెలిపారు ..

# పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలు పై అవగాహన

## - వెలుగు ఏపీఎం బాలరాజు



**మునగపాక, జనవరి 6, మనసులో మాట** మునగపాక మండలం లో రెండవ విడత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు వసంతలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సంఘాల ప్రతినిదులకు ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు మరియు వాస్ సబ్ కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ముఖ్యంగా ఎలాంటి ఆహారం తీసుకోవాలి, పౌష్టికాహారం అంటే ఏమిటి పౌష్టికాహారం వలన ఉపయెగం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే ఆరోగ్యం గురించి శిక్షణ ఇవ్వడం ప్రతి కుటుంబంలో హేల్ప ఆరోగ్య సుచనలు గ్రామంలో ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి ఏఎన్ఎం లు పిల్లలు టీకాలు సక్రమంగా పని చేసుఎంగగన్నారా లేదా అనేది సబ్ కమిటీ సభ్యులు బాద్యత గా చుడలని చెప్పడం జరిగింది.అలాగే ప్రతి ఒక్కరు పరిశుభ్రత పట్టించాలని చేతులు శుభ్రంగా కడుక్కుని తినాలని దానివలన అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని మరుగుదొడ్డి వాడకం వలన ఉపయెగం చెప్పడం జరిగింది. అలాగే ఇంటితో పాటు గ్రామ కుడా పరిశుభ్రంగా ఉంచాలని ఎక్కడ పడితే అక్కడ చెతఎం లు వెయ్యకుండా నిర్దేశించిన ప్రదేశాలలో తడి పొడి చెత్తను వేరు చేసి వెయ్యాలని శిక్షణ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏపీఎం బాలరాజు, సీసీలు లు మెదినసీసీలు, వేణు ,శ్రీను , నాగమణి, ,అనురాధ, , అకౌంటెంట్ లు వెంకటలక్ష్మి, త్రివేణి మహిళలు పాల్గోనడం జరిగింది.

# గంపల చినరాజును పరామర్శించిన ఎమ్మార్పీయస్ నాయకులు



**పాయకరావుపేట,జనవరి 6 మనసులో మాట :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు గంపల చినరాజు ఇటీవల కాకినాడ జిల్లా పిఠాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి,కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ లో కాలికి మేజర్ సర్జరీ చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పిఎస్, ఎంఇఎఫ్ జాతీయ,జిల్లా నాయకులు మంగళవారం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలోని గంపల చినరాజు ఇంటికి వచ్చి పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లిపూడి సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జిల్లాల సీనియర్ నాయకులు తొత్తరమూడి శ్రీనివాస్, ఎంఈఎఫ్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవాతి రాజేష్ బాబు,ఎమ్మార్పీఎస్ విశాఖపట్నం జిల్లా సీనియర్ మాజీ అధ్యక్షులు సవరపు జయ కుమార్ పాల్గొన్నారు.

# అంగన్వాడి సర్కుల కోసం బాలింతలుమైళ్ల దూరం ప్రయాణం నడకతో అవస్థలు



**హుకుంపేట జనవరి 06 (మనుసు లో మాట)..** మండలంలోని గత్తుం పంచాయతీ వెలుగపాడు, అరకవలస గ్రామాల బాలింతలు, గర్భిణీ స్త్రీలు అంగన్వాడి సర్కుల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలో సెంటర్ లేకపోవడంతో వారు ప్రతి నెల ఒక్కసారి చీకటి పుట్టు అంగన్వాడి కేంద్రానికి సుమారు రెండు నుంచి రెండున్నర కిలోమీటర్లకు పైగా కొండదారిలో నడుచుకుంటూ ప్రయాణించాల్సి వస్తోంది.కొండ ప్రాంతం కావడం, సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల రాకపోకలకు మహిళలు అనేక అవస్థలు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాల్లోనే మినీ అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎన్నోసార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని ఆరోపిస్తున్నారు. ఐసిడిఎస్ శాఖ నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి కొనసాగుతోందని గ్రామ మహిళలు అంటున్నారు. వెలుగపాడు గ్రామంలో సుమారు 10 మంది, అరకవలసలో దాదాపు 15 మంది వరకు గర్భిణీలు, బాలింతలు ఉన్నారని వారు తెలిపారు. వీరందరూ కలిసి స్టాక్, పోషకాహారం తెచ్చుకునేందుకు చీకటి పుట్టు కేంద్రానికి వెళ్లడం ఎంతో కష్టంగా మారిందన్నారు. అధికారులు స్పందించి వెలుగపాడులో మినీ సెంటర్ ఏర్పాటు చేస్తే తమ కష్టాలు తీరుతాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఐసిడిఎస్ అధికారులు చర్యలు తీసుకుని స్థానికంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ఉపశమనం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

# యాదవ సంఘం అభివృద్ధికి కృషి



**దేవరాపల్లి, జనవరి 6, (మనసులో మాట) :** మండలంలోని రైవాడ గ్రామంలో శ్రీ ఎరకాలమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మండల యాదవ సంఘ అధ్యక్షుడు కోన ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా యాదవ ,,సంఘ అధ్యక్షుడు బర్నికాన బాబురావు ముఖ్య,,అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాదవ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, రానున్న ఎన్నికలలో యాదవులకు సముచిత స్థానం దక్కేలా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మాడుగుల నియోజకవర్గంలో 30 వేల మందికి పైగా యాదవ సామాజిక వర్గం జనాభా ఉన్నప్పటికీ, తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించడం లేదని పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తి యాదవులదేనని, అందుకు ఐక్యతే ఆయుధమన్నారు. జిల్లా అధ్యక్షుడు బర్నికాన బాబురావు మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో రాజకీయ చైతన్యం పెంపొందించే దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా బలోపేతం చేస్తామని చెప్పారు. సామాజిక న్యాయం దృష్ట్యా యాదవలను బీసీ-ఏ వర్గంలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం సుమారు రూ.8 లక్షల విలువైన స్కాలర్‌షిప్‌లు అందజేస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్న బర్నికాన బాబురావు సేవలను సభ్యులు కొనియాడారు. నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘ అధ్యక్షుడు మొల్లి సన్నిబాబు, మండల అధ్యక్షుడు కోన ఈశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ కిల్లాన శ్రీనివాసరావు, కాణిపాక ఆలయ డైరెక్టర్ చల్లా కృష్ణవేణి నానాజీ, స్థానిక సర్పంచ్ చల్లా లక్ష్మీ నాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాలిబోయిన రామగోవింద్, డైరెక్టర్ బంధం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం భూ సర్వే పేరిట దందాలు సాగించింది...

**కె. కోటపాడు, జనవరి 6 ( మనసులో మాట):** భూ సర్వే పేరిట రైతులను రోడ్డుపాలు చేసింది వైసిపి ప్రభుత్వమేనని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలో కె. సంతపాలెం పంచాయతీ కవికొండ్ల అగ్రహారం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారు మాట్లాడుతూ స్వర్గీయ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రవేశపెట్టిన పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్ విధానాన్ని అనుసరిస్తూ అనేక ప్రభుత్వాలు క్రమబద్ధీకరణ చేశాయి. కానీ గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూ సర్వే పేరుతో అనేక దందాలు నాయకులు ద్వారా చేయించారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర సర్వే చేయించి, గత ప్రభుత్వం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి ఫోటో తోవున్న పాస పుస్తకాలను రికవరీ చేసి, రాజముద్రతో ప్రవేశపెట్టిన పాస పుస్తకాలు పంపిణీ చేస్తున్నందుకు రైతుల్లో ఎంతో ఆనందం వ్యక్తం అవుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో భూ సర్వే పేరిట ఆయా పార్టీ నాయకులు కార్యకర్తలు ఖాతాల్లో పేద రైతులు భూములను అడ్డగోలుగా నమోదు చేసుకున్నారని, ఎన్నికల ముందు ఎంతోమంది చంద్రబాబు నాయుడుకు మొరపెట్టుకోవడంతో ప్రభుత్వం వచ్చిన వెంటనే సమగ్ర భూ సర్వే జరిపి మరల పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో అది ఇప్పుడు నెరవేరిందని బండారు అన్నారు. అలాగే వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు ఎన్ని కష్టాలు ఎదురైనా అవి అమలు చేసే దిశగా చంద్రబాబు నాయుడు కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మరింత సౌకర్యం కోసం మరో వెయ్యి బస్సులు రానున్నాయని అన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. కే సంతపాలెం పంచాయతీ తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకుడు చుక్క వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండల తహసీల్దార్ భుజంగరావు, రెవెన్యూ సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేశు , జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జూరెడ్డి రాము, సాంస్కృతిక విభాగాల అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు, మాజీ ఎంపీపీ సబ్బవరపు రామనాయుడు, సర్పంచులు దాడి ఎరుకు నాయుడు, బొడ్డు హక్కు నాయుడు, చల్లా మంగ మరియు రైతులు పాల్గొన్నారు.





# సబ్ జైలును సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి

**నర్సీపట్నం రూరల్ , డిసెంబర్ 6, ( మనసులో మాట) :** విశాఖపట్నం సివిల్ జడ్జి ( సీనియర్ డివిజన్), ఉమ్మడి విశాఖ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు మంగళవారం నర్సీపట్నం సబ్ జైలును సందర్శించారు. సబ్ జైలును పరిశీలించి, ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన ఖైదీలతో మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలులో భోజనం, వసతులు ఏ విధంగా ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. కారాగారంలోని నిందితులకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. బెయిల్ దరఖాస్తుకు లాయర్ ను పెట్టుకునే స్తోమత లేని వారు లీగల్ సర్వీసెస్ కమిటీకి తెలియజేస్తే ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నర్సీపట్నం పట్టణ సీఐ షేక్ గఫూర్, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహం పున ప్రతిష్ట పనులను పరిశీలించిన నాయకులు



**పాయకరావుపేట జనవరి 6 మనసులో మాట..** జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహం శిధిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో కొత్త విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే,రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా పున' ప్రతిష్ట పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణ మాజీ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,రాజాన ఆది,వేములపూడి అప్పారావు,పడాల కోటి, జగతా శ్రీను,జగతా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## తోటాడ సచివాలయంలో

# యూరియా ఎరువు పంపిణీ

## తోటాడ సర్పంచ్ దొడ్డి మంగ వేణి కోటేశ్వరరావు పర్యవేక్షణలో



మునగపాక, జనవరి 6, మనసులో మాటరాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో తోటాడ సచివాలయం లో తోటాడ,గవర్ల అనకాపల్లి,మూలపేట, గంగాదేవి పేట,రైతులు కు యూరియా సప్లై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీ దొడ్డి మంగవేణీ కోటేశ్వరావు,కూటమి నాయకులు దొడ్డి రమేష్,సీనియర్ టీడీపీ నాయకులు చదరం భాస్కర్ రావు,తెలుగుదేశం గ్రామశాఖ అధ్యక్షులు దాడి గంగాజీ,జనసేన అధ్యక్షులు ఆళ్ల వెంకటేష్.. గోన్నాబత్తుల కుమార్, బుద్ధ శంకర్ దివాకర్ అగ్రికల్చర్ ఆఫీసర్ సింధూజా పాల్గొన్నారు.

# తోటాడ జిల్లా పరిషత్ హై స్కూల్ టెన్త్ విద్యార్థులకు తగు సూచనలు

## భీమిని పట్నం డైట్ లెక్చరర్స్ విద్యార్థులతో ముచ్చటింపు



మునగపాక, జనవరి 6, మనసులో మాట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటాడ ను భీమునిపట్నం డైట్ లెక్చరర్స్ ఎస్.కె అల్లా ఉద్దీన్ , సిహెచ్ స్వామి, ఎం.వి రమణ సందర్శించారు.పదవతరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్, పరీక్ష పే చర్చ పై విద్యార్థులుతో మాట్లాడటం జరిగింది. అలాగే విద్యార్థులకు స్లిప్పు టెస్ట్ నిర్వహించి, వాల్యుయేషన్ కూడా చేసి విద్యార్థులుకు, ఉపాధ్యాయలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి హెచ్ఎంమరియు జీవ శాస్త్ర ఉపాధ్యాయరాలు ఎస్ వి వి పద్మ ,గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బి రామ హరినాధ్, జీవ శాస్త్ర ఉపా ధ్యాయులు కె రామచంద్ర రావు ,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కె కృష్ణా రావు,సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు బి శంకర రావు పాల్గొన్నారు.



## భారతదేశంలోనే విద్యుత్ చార్జీలు తగ్గించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

### జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు హర్షం

మునగపాక, జనవరి 6, మనసులో మాటభారతదేశ చరిత్రలోనే విద్యుత్ చార్జీలను తగ్గించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతుందని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు హర్షం వ్యక్తం చేశారు. గత వైసిపి పాలనలో 9 పర్యాయాలు విద్యుత్ఛాజీలు పెంచి 32 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందని, విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసిందని, విద్యుత్ చార్జీలు చెల్లించలేక ప్రజలు అనేక కష్టాలు పడ్డారని ఆమె గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మేము అధికారం వస్తే విద్యుత్తు చార్జీలు పెంచబోమని చెప్పి మాటమీద నిలబడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఆమె ఆనంద వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 983 కోట్ల ట్రూ ఆప్ చార్జీలు తగ్గించి ఆ లాభాలను విద్యుత్తు వినియోగదారులకు లాభం చేకూర్చేలా నిర్ణయం తీసుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. డిసెంబర్ నెల నుండి యూనిట్కు 13 పైసలు తగ్గించే ప్రభుత్వం నిర్ణయం తీసుకొని నేడు ప్రజలకు ఎంతో న్యాయం చేస్తుందని ఆమె అన్నారు. రాబోవు రోజుల్లోనూ విద్యుత్ ధరలు పెంచబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభలోనూ అభయమిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టి ప్రజలకు భారం లేకుండా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని మోడీకి ఆమె అభినందనలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరష్కారానికి కృషి...

**పెదబయలు జనవరి మనసులో మాట :** మండలంలో పలు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్టు తహసీల్దార్ వి.త్రినాథ రావునాయుడు తెలిపారు. మండల కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గుల్లేలు పంచాయతీ రంజలమామిడిలో పంట ధ్వంసం, పెదకోడాపల్లి పంచాయతీ మలకరిపుట్టు గ్రామంలో భూ సమస్య, దౌర్జన్యం, సీతగుంట పం చాయతీ పెదబయలు గ్రామానికి చెందిన భార్యాభర్తల వివాదం అర్జీలపై మండల కమిటీలో చర్చించి నట్టు చెప్పారు. త్వరలో ఇరువర్గాల వారిని పిలిచి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

## ఏపీయుఎఫ్ఐడిసి ఎండి సంపత్ కుమార్ ను కలిసిన ఆ సంస్థ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి, జనవరి 6 (మనసు లో మాట): అమరావతి లో ఉన్న సిఆర్డీఎ బిల్డింగ్ ప్రాంగణం లోని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ఆ సంస్థ ఎండీ సంపత్ కుమార్ మర్యాదపూర్వకంగా ఏపీయుఎఫ్ఐడిసి చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కలవడం జరిగింది. ఈ సందర్బంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్ లలో జరుగుతున్న అభివృద్ధి, ప్రాజెక్ట్ పనులు తదితర అంశాలపై వారిరువురు సమీక్ష చేసినట్టు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలియజేయడం జరిగింది.

### పాడేరు ఆడేళ్ల బాలికపై

# అత్యాచారం నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**- పాడేరు మోదకొండమ్మ అమ్మవారి జాతర ఘటన.**

**- నిందితుడు వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్**



**పాడేరు రూరల్ జనవరి 05 మనసులో మాట)..** అల్లూరి జిల్లా పాడేరులో మైనర్ బాలికపై జరిగిన అమానుష ఘటనలో నిందితుడికి విశాఖపట్నం పోక్సో ప్రత్యేక కోర్టు కఠిన శిక్ష విధించింది. 2024లో పాడేరు మోదకొండమ్మ జాతర సందర్భంగా జరిగిన ఈ అత్యాచార ఘటనలో వంటలమామిడి పంచాయతీ కుమ్మరి తోము గ్రామానికి చెందిన 29 ఏళ్ల అర్జున్ అనే యువకుడిని దోషిగా నిర్ధారిస్తూ న్యాయస్థానం సోమవారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 50 వేల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అలాగే బాధితురాలికి రెండు లక్షల రూపాయల పరిహారాన్ని ప్రభుత్వం నుంచి చెల్లించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ మీడియా సమావేశంలో మంగళవారం వెల్లడించారు. 2024 ఆగస్టు 3వ తేదీన పోలీసులు చార్జిషీట్ దాఖలు చేయగా, నేరం జరిగిన ఒకటిన్నర ఏళ్ల లోపే విచారణ పూర్తి చేసి బాధితురాలికి న్యాయం అందించడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. మహిళలు, బాలికల రక్షణ విషయంలో పోలీసు మరియు ప్రాసిక్యూషన్ విభాగాలకున్న నిబద్ధతకు ఈ తీర్పు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తులో అత్యంత సమర్థవంతంగా పనిచేసి నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

### మూలపేటలోని 20 లక్షల రూపాయలతో

# సీసీ రోడ్లు ఇతర పనులు అభివృద్ధి

### జనసేన పార్టీ అధ్యక్షులు కాండ్రేగుల గాంధీ



**మునగపాక, జనవరి 6, మనసులో మాట..** మూలపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గంగాధర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది .అందులో భాగంగా పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు కాండ్రేగుల గాంధీ కొన్ని ముఖ్యమైన పనులపై మాట్లాడడం జరిగింది. అలాగే ప్రభుత్వశీ నుంచి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశలు మేరకు మూలపేట పంచాయతీ లో 20 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. అలాగే ప్రజలకు అన్ని విధాలుగా సహాయం మరియు ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అలాగే ఉపాధిహామీ లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన



**దేవరాపల్లి, జనవరి 6, (మనసులో మాట) :** మండలంలోని కాశీపురం గ్రామంలో మంగళవారం సమాచారం హక్కు చట్టంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ పైడపునాయుడు, ఎస్సై వి. సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. పారదర్శక పరిపాలనకు ఆర్టీఐ చట్టం ఒక శక్తివంతమైన సాధనమని, ప్రజలందరూ తమ హక్కులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చట్టం అమలు విధానం, ఉపయోగాలు, దరఖాస్తు ప్రక్రియపై యువతకు అవగాహన కల్పించారు. ప్రజాప్రయోజనాల సాధనలో సమాచారం హక్కు చట్టం కీలకపాత్ర పోషిస్తుందని పోలీసులు పేర్కొన్నారు.

# పైడితల్లి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన కమీషనర్ రామచంద్రమోహన్



**విజయనగరం (మనసులోమాట) జనవరి 6:**పట్టణంలోని ప్రముఖ శ్రీపైడితల్లి ఆలయానికి మంగళవారం దేవాదాయశాఖ కమీషనర్ కె.రామచంద్రమోహన్ విచ్చేసి ఆలయంలో జరుగుతున్న పనుల విస్తరణను పరిశీలించారు.2026లో జరిగే సిరిమానోత్సవం నాటికి ఆలయనిర్మాణపనులను పూర్తిచేసి భక్తులకుఎటువంటి అసౌకర్యం కలగనీయకుండా పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అందుకుప్రణాళికలు సిద్ధంచేయాలని సూచనలిచ్చారు. ఈకార్యక్రమంలో శ్రీ పైడితల్లిదేవస్థానం సహాయకమీషనరు మరియు కార్యనిర్వాహణాధికారిణి కె.శిరీష,దేవాదాయశాఖ ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ కె.వి.సి.కృష్ణ, సహాయ ఇంజనీర్ సాయికృష్ణ,దేవస్థానం సిబ్బందిపాల్గొన్నారు. ఆలయపనులపరిశీలనకు విచ్చేసిన దేవదాయకమీషనర్కు ఆలయ వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. బాలాలయంలో కొలువైన శ్రీపైడిమాంబను దర్శించుకన్న కమీషనర్ రామచంద్రమోహన్ కు ఆలయ సాంప్రదాయం అనుసరించి ఆలయపూజారి తలపాగచుట్టారు. వేదపండితలు ఆశీర్వచనం చేసారు.ఇఓ.శిరీష అమ్మవారి ప్రసాదం అందజేసారు.

### సమస్యలు పరిష్కారం కోసం అనకాపల్లి లో

# 104 ఉద్యోగులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ




**అనకాపల్లి, జనవరి 6 (మనసు లో మాట):**వైద్య ఆరోగ్య రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల వద్దకే వైద్యాన్ని చేరవేస్తున్న 104 ఉద్యోగులకు భవ్య యాజమాన్యం చేస్తున్న తీవ్రమైన అన్యాయం తోపాటు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అధ్వర్యంలో మంగళవారం అనకాపల్లి లో 104 ఉద్యోగులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ నుంచి నెహ్రూ చౌక్ జంక్షన్ వరకు ఈ నిరసన ర్యాలీ చేపట్టారు. 14 నిర్వహణ భవ్య యాజమాన్యాన్ని సమస్యలు పరిస్కారం కోసం ఎన్ని సార్లు ప్రయత్నం చేసినా ఫలించలేదు. కావున తప్పని పరిస్థితి ల్లో 104 ఉద్యోగులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. మా సమస్యలు పరిస్కారం కాకపోతే మరింత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.104 లో పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు కి చర్యలు తీసుకోవాలి. అదే విదంగా 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ జిఓ.నెం 7 ప్రకారం 18,500 వేతనాలు ప్రభుత్వం సవరించాలని తెలియచేసారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, కాళ్ల తాళయ్యబాబు, 104 ఉద్యోగులు సంఘం కోశాధికారి జి.చంద్రదు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్గనైజింగ్ కార్యదర్శి సీరంరెడ్డి భార్గవ్ మాట్లాడుతూ తొలగించిన క్యాజువల్ లీవ్ లు పునారిద్దరించాలన్నారు. అన్ని ప్రభుత్వ సెలవులు 104 కి కూడా వర్తింప చెయ్యాలని డిమాండ్ చేశారు. తొలగించిన బఫర్ సిబ్బంది ని తిరిగి నియమించి ఉద్యోగుల పై పని ఒత్తిడి తగ్గించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జి చంద్రుడు, భార్గవ్ ,చిరంజీవి,ఎం మూర్తి, రమణ ఎం, ప్రశాంత్, కుమార్, ఏ మధు, సతీష్, వై వి నాయుడు, ఎం శ్రీను, ఎం ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సీఆర్పీ మధ్య ఘర్షణ... - ఒకరిపై ఒకరు ఫిర్యాదు...

**గొలుగొండ, జనవరి 6,(మనసులో మాట)..** విధ్యా బుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయలు రోడెక్కారు.గొలుగొండ మండలంలో విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఉపాధ్యాయులు కార్యాలయ సిబ్బంది మధ్య నడిరోడ్డుపై ఘర్షణ చోటుచేసుకుంది.ఎంఈఓ కార్యాలయం సిబ్బంది, సీఆర్పీ నూకరాజు, పీఆర్టీ జిల్లా నాయకులు గోపినాథ్, రమణమాస్టారు మధ్య పరస్పర దుర్భాషలాటలు విద్యావ్యవస్థ ప్రతిష్టకు మచ్చగా మారాయి.మంగళవారం నాడు జరిగిన ఈ సంఘటన అందరిని ఆశ్చర్యం పరిచింది.ఎల్లవరం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు కశిమి పాఠశాల టిచర్ గా డిప్యూటీషన్ పై వెల్లడం వివాధంగా మారింది.పాఠశాల విద్యార్థి తల్లిదండ్రులు టిచర్ సమయపాలనపై ఫిర్యాదుల నేపథ్యంలో విచారణ జరుగుతుండగామహిళ టీచర్ చిన్నతల్లి సీఆర్పీ నూకరాజు పై పలు ఆరోపణలు చేస్తు గొలుగొండ పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేసారు..ఈ విషయంపై చర్చించడానికి ఉపాధ్యాయ సంఘం నాయకులు గొలుగొండ చేరుకొని ఒకరిపై ఒకరు ఘర్షణ దిగి అనంతరం విద్యాశాఖ కార్యాలయంలో చర్చలు జరిపారు.ఈ విషయం పై మండల విధ్యా శాఖాధికారి సత్యనారాయణ ను వివరణ కోరగాసిబ్బంది ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడం జరిగిందని, ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలియచేసి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా విద్యశాఖధికారి ని వివరణ కోరగా స్కూల్లో విధులు నిర్వహించవలసిన సమయంలో ఉపాధ్యాయులు గొలుగొండ రోడ్డుపై ఘర్షణ పడిన విషయం తెలిసిందని వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.గొలుగొండ ఎస్ ఐ రామరావు ను వివరణ కోరగా టిచర్ నుంచి ఫిర్యాదు రావడం జరిగిందని విచారణ జరిపిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.



## జిల్లా బిజెపి ఓబీసీసెల్ ఉపాధ్యక్షుడిగా ఎర్ర వెంకట్రావు

**చీడికాడ, జనవరి 6, (మనసులో మాట)..** చీడికాడ అనకాపల్లి జిల్లా బిజెపి ఓబిసిసెల్ అధ్యక్షునిగా చీడికాడ గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేటు ఎర్ర వెంకటరావు నియమితులయ్యారు నియామక పత్రాన్ని రాష్ట్ర బిజెపి ఓబిసిసెల్ అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు ఈ సందర్భంగా ఎర్ర వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలో బిజెపి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు అలాగే మాడుగుల నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి బిజెపి పటిష్ఠకు కృషి చేస్తానన్నారు తనకి పదవి ఇచ్చిన రాష్ట్ర ఓబీసీసెల్ అధ్యక్షులు దొంగల గోపి శ్రీనివాస్ కు జిల్లా ఓబీసీసెల్ అధ్యక్షులు కె.వి సత్యనారాయణ కు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో ఓబీసీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు సందర్భంగా ఎర్ర వెంకటరావును మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు పాతాళం బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి అప్పల నాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి కొండబాబు కొల్లి సూరి ప్రకాష్ రావు బిజెపి నాయకులు శివాజీ రాజు కొల్లి లక్ష్మి పరవాడ మురళి పరంధామయ్య బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## మీకోసం కార్యక్రమం కు అధికారుల గైర్హాజరుపై ధ్వజం..



**పెదబయలు జనవరి మనసులో మాట :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరగాల్సిన మీ కోసం కార్యక్రమం ఉన్న తుతూ మంత్రంగా జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి మండల పరిషత్ కార్యాలయం ఏవో పూర్ణయ్య మాత్రమే హాజరైనట్లు చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆదేశాల ఉన్నా అమలుకావడం లేదన్నారు. వారపు సంత రోజుల మారుమూల గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు,గిరిజనులు తమ సమస్యలపై వచ్చి అర్జీలు ఇవ్వాలనుకున్నా అధికారులు లేకపోవడం దారుణ మన్నారు. ఈ విషయంపై మండల పరిషత్ ఏవో పూర్ణయ్యను వివరణ కోరగా అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదే శాల ఉన్నాయని, అయితే సోమవారం జరిగిన కార్యక్రమానికి ఒక్క శాఖాధికారి కూడా హాజరు కాలే నట్టు తెలిపారు. మీ కోసం కార్యక్రమానికి గైర్హాజరైన శాఖల అధికారులకు హాజరు పట్టిలో అబ్సెంట్ వేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు చెప్పారు. ఇప్పటికైనా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి మీ కోసం కార్యక్రమానికి అధికారులంతా హాజరయ్యేలా చూడాలని కోరారు.

### ఏ.ఏం.ఏ.ఎల్ కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయ సెంటినరీ

## క్రికెట్ కప్ టోర్నమెంట్



**అనకాపల్లి రూరల్, జనవరి 6 మనసులో మాట ):** వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పేరొందిన ఎ యం ఎ ఎల్ కళాశాలలో ఆంధ్ర యూనివర్సిటీ సెంటినరీ క్రికెట్ కప్ క్రికెట్ పోటీలు రసవత్తంగా జరుగుతున్నాయి. మంగళవారం స్థానిక కళాశాలలో ఆంధ్ర యూనివర్సిటీ సెంటినరీ క్రికెట్ కప్ టోర్నమెంట్ రెండో రోజులో భాగంగా మొదటి మ్యాచ్ లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వి. మాడుగుల పై స్పేసెస్ డిగ్రీ కళాశాల పాయకరావుపేట విజయం సాధించారు. రెండో మ్యాచ్ లో గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నర్సీపట్నం పై చోడవరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విజయం సాధించారు. మూడో మ్యాచ్ లో సబ్బవరం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పై డాక్టర్ హిమ శేఖర్ డిగ్రీ కళాశాల (అనకాపల్లి) గెలిచారు. విజయం సాధించిన మూడు టీంలు ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాయి. పోటీలు నిర్వహించడానికి అన్ని వసతులు సమకూర్చిన యాజమాన్య కమిటీ సభ్యులను క్రీడాకారులు అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ డా. కె.వి.ఎస్. నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## ముసిడిపల్లి, శంభువానిపాలెం గ్రామాల్లో రీ సర్వే



**దేవరాపల్లి, జనవరి 6, (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల దేవరాపల్లి మండలంలోని ముసిడిపల్లి, శంభువానిపాలెం గ్రామాల్లో తాసిల్దార్ పి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో రీ సర్వే ప్రశాంతంగా జరుగుతుంది. ఈనెల 2న ప్రారంభమైన రీసర్వే గ్రామాల్లో ఐదు బృందాలుగా విడిపోయి సర్వే జరుగుతుంది. మంగళవారం ముసిడిపల్లిలో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ఎం వెంకన్న పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో రైతులందరూ వారి యొక్క భూములు వివరాలను తెలియజేసి సర్వే బృందానికి సహకరించాలని ఆయన కోరారు. సర్వే జరుగుతున్న ప్రాంతాల్లోకి ఆ ప్రాంతాల్లోని రైతులు వచ్చి ఎటువంటి వివాదాలు చేసుకోకుండా వారి హద్దుల ప్రకారం వివరాలు సర్వే బృందాలకు తెలపాలని ఆయన కోరారు. ఏ ఏ ప్రాంతాల్లో సర్వే చేస్తున్నది ముందుగా వాట్సప్ గ్రూపుల ద్వారా తెలియజేయడం, గ్రామాల్లో దండోర వేయడం జరుగుతుందన్నారు. సర్వే జరుగుతున్న ప్రాంతాల్లో తుప్పలు డొంకలు ఉంటే తొలగించుకుంటే మీ భూమి కొలతకు సులువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ జగదీష్, సర్వేయర్లు కేశవ్, నవీన్, మణి బాబు, జానకి, మురళి, ప్రవీణ్, కాసుబాబు, మాజీ సర్పంచులు సోమిరెడ్డి గోవింద, రాయవరపు సాంబమూర్తి, బొడ్డు వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు



# నగరంలో ముందుగానే సంక్రాంతి సంబరాలు

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - 5వ రోజు ఉత్సాహంగా ముగ్గుల పోటీలు







రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:నగరంలో సంక్రాంతి సంబరాలు ముందుగానే ప్రారంభమయ్యాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భవానీ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు 5వ రోజు 37, 39, 40, 41, 42, 43 డివిజన్లలో ఉత్సాహంగా జరిగాయి. వందలాదిమంది మహిళలు వేసిన ముగ్గులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ఆయా డివిజన్లలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామన్నారు. 2027-పుష్కరాలకు నగరంలోని అన్ని ప్రాంతాలు కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కాగా మహిళల ముగ్గుల పోటీలు, రంగోలీ కార్యక్రమాలు, సాంప్రదాయ ఆటలతో రాజమండ్రి వీధులన్నీ పండుగ వాతావరణంలో మునిగిపోయాయన్నారు. ఈ సంక్రాంతి ముగ్గుల పోటీలు, రంగోలి ఉత్సవాలు, సాంప్రదాయ కార్యక్రమాలు నగరానికే ప్రత్యేక వాతావరణం తీసుకువస్తున్నాయని అన్నారు. రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, సంప్రదాయ అలంకరణలు, హరిదాసులు, పల్లె పాటలతో రాజమండ్రి ఇప్పటికే సంక్రాంతి శోభను సంతరించుకుందన్నారు. మహిళలు, బాలికలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సృజనాత్మకతను రంగులతో వ్యక్తపరుస్తుండటం ఆనందకరమని ఎమ్మెల్యే అభినందించారు. "మన ఆడపడుచుల చేతిలో రూపుదిద్దుకున్న రంగోలి చిత్రాలే రాజమహేంద్రవరానికి అసలైన సంక్రాంతి శోభ," అంటూ ప్రతి ఏడాది మరింత విస్తృతంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించే దిశగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. సంక్రాంతి వంటి పండుగలు తెలుగు సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని గుర్తు చేసే వేదికలని, రాజకీయాలకు అతీతంగా ప్రజలతో కలిసి మెలసి పండుగలు జరుపుకోవడమే తమ లక్ష్యమని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కాగా 37వ డివిజన్ గన్ని సత్యనారాయణ మూర్తి మార్గం ప్రారంభంలో డివిజన్ ఇంచార్జ్ ఉర్లంకల లోకేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక



# రూ. 10 కోట్లతో రోడ్లు.. డ్రెయిన్లు

## రాజమహేంద్రవరం 46వ డివిజన్లో రూ. 32 లక్షల అభివృద్ధి పనులకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ మంగళవారం స్థానిక 46వ డివిజన్ ఆనంద్ నగర్ డౌన్ లో సుమారు రూ. 32 లక్షల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల తరపున నిస్వార్థంగా పని చేస్తోందన్నారు. ఎవరు ఓటు వేశారో, వేయలేదో చూడకుండా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ రోజు 46వ డివిజన్లో ప్రారంభించిన రూ. 32 లక్షల పనులతో కలిపి మొత్తం రూ. 85 లక్షల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన వివరించారు. అదనంగా మరో రూ. 10 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, హౌసింగ్ సదుపాయాలను పుష్కరాల ముందు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. గతంలో నిలిచిపోయిన పట్టాలకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం చట్టబద్ధతనిచ్చి ప్రజలకు మేలు చేసే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. "నగర అభివృద్ధి రాజకీయాలకు అతీతం ప్రజలతో చర్చించి పనిచేయడం తమ కర్తవ్యంగా భావిస్తున్నాం" అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




# కార్పొరేట్ ఆసుపత్రిలా దోపిడీపై వర్మ ఫిర్యాదు

**పిఠాపురం (మనసులో మాట) జనవరి 6:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మాజీ ఎమ్మెల్యే వర్మ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కాకినాడలోని మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం 'ఎన్టీఆర్ వైద్య సేవ' పథకం అమలులో చేస్తున్న అక్రమాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.ప్రభుత్వం నుండి ఎన్టీఆర్ వైద్య సేవ కింద పూర్తి నిధులు పొందుతున్నప్పటికీ, మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం రోగుల నుండి అదనపు డబ్బులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతోందని వర్మ వివరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.పేద ప్రజలకు అందాల్సిన ఉచిత వైద్యం వ్యాపారంగా మారిందని, నిబంధనలకు విరుద్ధంగా సామాన్యులను వేధిస్తున్నారని ఆయన సీఎంకు తెలిపినట్లు తెలిపారు ముఖ్యమంత్రి తక్షణమే సదరు ఫిర్యాదు పై విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. పేదల ఆరోగ్యంతో ఆటలాడుతూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న ఆసుపత్రులపై అధికారులు ఉక్కు పాదం మోపాలని వర్మ డిమాండ్ చేశారు.

# ఇసుక అక్రమ రవాణాపై మంత్రి కొల్లు సీరియస్

## - ఇసుక వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి - అక్రమ మైనింగ్ పై కఠినంగా వ్యవహరించాలి
## - ఉచిత ఇసుక విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి
## - కలెక్టరేట్‌లో మైన్స్ శాఖ పని తీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:** ఇసుక అక్రమ రవాణా, అధిక లోడ్, అక్రమ మైనింగ్ తదితర అంశాలపై వచ్చిన ఆరోపణలపై రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఒకింత అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని, అయినప్పటికీ ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయని ఆయన అంగీకరించారు. మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్ శాఖ పని తీరుపై మంత్రి కొల్లు రవీంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉచిత ఇసుక విధానంలో నెలకొన్న సమస్యలను అధిగమించి ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు. ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ చేయడంపై దృష్టి సారించాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక సరఫరా, ఉచిత ఇసుక పాలసీ అమలు, అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణ, ప్రజల సంతృప్తి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సమీక్షలో మంత్రి మాట్లాడుతూ గతంలో ఇసుక విధానాల్లో జరిగిన లోపాల కారణంగా భవన నిర్మాణ రంగం వెనుకబడిందని, ఇప్పుడు అలా జరగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నిర్వాహకులు అపరాధ రుసుములపై చేసిన ఆరోపణలను పరిశీలిస్తామని, అయితే చట్ట బద్ధమైన విధానాలు తప్పని సరిగా పాటించాలన్నారు. ఇసుక లభ్యమయ్యే విషయంలో లోపాలను వెంటనే గుర్తించి సరిదిద్దాలని, ఇసుక రవాణాలో బిల్లులు తప్పని సరిగా ఉండాలని, అక్రమ రవాణా, అధిక లోడు, అక్రమ మైనింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంతృప్తి ముఖ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇసుక రవాణా విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో గత మూడు నెలల్లో సుమారు 10 శాతం పెరుగుదల నమోదవ్వటం సానుకూల పరిణామమని, ఈ స్థాయిని మరింత పెంచేలా క్షేత్ర స్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసీ), జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ మంత్రి చేసిన సూచనల మేరకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉచిత ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయడంపై దృష్టి సారిస్తామని, అదే సమయంలో అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై గనులు, పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఇసుక లారీలలో ఓవర్ లోడింగ్ కారణంగా రహదారి ప్రమాదాలు పెరిగి ప్రాణ నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు ఇసుక లారీలపై కఠిన పర్యవేక్షణ చేపట్టి అధిక లోడ్‌ను అరికట్టాలని, అలాగే నదుల్లో బోట్ల ద్వారా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా కట్టడి చేయడానికి పోలీసు శాఖ ఇతర విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లా గనులు- భూగర్భ శాఖ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి జిల్లా ప్రగతిపై వివరాలు తెలియజేసినా ఏపీఎస్ఎంఎస్ ద్వారా రియల్‌టైమ్ డిజిటల్ ట్రాకింగ్ అమలుతో పారదర్శకత పెరిగిందన్నారు. జిల్లాలో 77 చట్టబద్ధ అనుమతులున్న ఇసుక రీచ్‌లలో సుమారు 4.13 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అదనంగా అనుమతుల ప్రక్రియలో ఉన్న 43 రీచ్‌లలో 1.36 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. అక్రమ రవాణాపై చర్యలతో సరిహద్దు గ్రామాల్లో ఇసుక బుకింగ్‌లు సుమారు 83 శాతం తగ్గాయని, గ్రావెల్, ఓపెన్ ఎర్త్, రోడ్ మెటల్ అక్రమ తవ్వకాలపై రూ.39.31 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసీ), జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా మైన్స్ అధికారి డీ ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవో రాణి సుస్మితతో పాటు మైన్స్, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్ అధికారులు, బోట్స్‌మాన్ సొసైటీ, క్వారీ యూనియన్, ఇసుక రీచ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనపర్తిలో జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ హాల్ట్

## ప్రారంభించిన ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి



**అనపర్తి (మనసులో మాట) జనవరి 6:** అనపర్తి గ్రామ ప్రజల చిరకాల వాంఛ జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ ని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనపర్తి నియోజకవర్గం ప్రజల చిరకాల వాంఛ జన్మభూమి ఎక్స్ప్రెస్ హార్ట్ కు 2024 ఎన్నికల హామీలలో ప్రధాన హామీగా ఇచ్చారు. ఈరోజు ఈ హాల్ట్ ను ప్రారంభించడంతో సగవరంగా తమ హామీని నెరవేర్చుకున్నామని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అనపర్తి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలకు తెలియజేశారు. జన్మభూమి ఎక్స్ప్రెస్ హాల్ట్ అనంతరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిచే అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేయించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కు థాయిలాండ్ డార్ఫ్ కమల పండ్ల మొక్క అందజేసిన గిరజాల బాబు



రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో నూతన సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వైసీపీ నేత గిరజాల బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కడియం నర్సరీ రైతులు తమ నైపుణ్యంతో అభివృద్ధి చేసిన థాయిలాండ్ డార్ఫ్ (షార్ట్) కమల పండ్ల మొక్కను ఆయనకు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ మొక్కను చూస్తూ ఆశ్చర్యపడుతూ ఆనందం వ్యక్తం చేస్తూ కడియం నర్సరీ రైతుల సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని మెచ్చుకుంటూ రాష్ట్రానికి దేశ వ్యాప్తంగా పేరు తీసుకొస్తున్న రైతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ కానుబోయిన సాగర్, చిత్రకారుడు మిరప రమేష్ తదితరులు ఉన్నారు.

# అదుపులోకి రాని బ్లో అవుట్ మంటలు

## మంటలు అదుపు చేయడానికి సైటు వద్దకు వెల్ క్యాప్ పరికరాలు చేరవేసిన ఓఎన్జిసి నిపుణులు



**అమలాపురం (మనసులో మాట) జనవరి 6 :** డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం లోని మల్కిపురం మండలం ఇరుసుమండ గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం ఓఎన్జిసి బావి నుండి సంభవించిన భారీ విస్ఫోటం అగ్ని జ్వాలలు మంగళవారం కూడా అదుపులోకి రాలేదు. అయితే సోమవారం వచ్చిన మంటలు తీవ్రత స్థాయి తగ్గిన పూర్తిస్థాయిలో మాత్రం మంటలు అదుపులోకి రావడం లేదు. మంగళవారం సంఘటన స్థలానికి ఢిల్లీ, గుజరాత్, ముంబాయి నుండి ఓఎన్ జిసి నిపుణులు వచ్చి బ్లో అవుట్ ప్రాంతాన్ని పరిశీలించారు. మంటలు అదుపు చేయడానికి బ్లోఅవుట్ వద్దకు వెల్ క్యాప్ పరికరాలను తీసుకొచ్చారు. ఇంత భారీ విస్ఫోవటం వలన చుట్టు పక్కనున్న ఇరుసుమండ, గుబ్బలపాలెం నివాస ప్రాంతాల ప్రజల ఇల్లు ఖాళీచేయించి పునరావాస కేంద్రాలు సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఎస్పీ రాహుల్ మీనా లు ఓఎన్జిసి నిపుణులతో మంటలు అదుపు చేయడానికి తీసుకునే చర్యలపై చర్చించారు.ఈ విపత్తు జరిగిన ప్రాంతాలకు కాంగ్రెస్ బిఎస్పి నాయకులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కోనసీమలో ఓఎన్జిసి చమురు క్షేత్రాలు వలన ప్రజలు నిత్యం ప్రాణభయంతో వణుకుతున్నారని ఇక్కడ చమురు బావులనుండి ఓఎన్జిసి, గెయిల్ అధికారులు వందల కోట్ల రూపాయలు చమురు నిక్షేపాలు తరలించుకు పోతున్నారని అయితే ఆ ప్రాంత ప్రజల రక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా,అభివృద్ధి గాలికి వదిలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివలన కోనసీమలో భారీ స్థాయిలో విస్ఫోటాలు సంభవిస్తున్నాయని వారు విమర్శించారు. గతంలో అల్లవరం మడలం బోడసకుర్రు లో సంభవించిన బ్లో అవుట్ వలన అక్కడ ప్రజలు ఇంకా భయం నుండి తేరుకోలేదని మళ్లీ మరో భారీ బ్లోఅవుట్ జరగడం పట్ల విమర్శలు వెలుగుతున్నాయి. ప్రస్తుతం ఓఎన్జిసి బావి నుండి అగ్ని జ్వాలలు క్రమేపి తగ్గుముఖం పట్టినా ఇంకా పూర్తిస్థాయిలో మంటలో అదుపులోకి రాలేదు. ఈ బ్లోఅవుట్ చుట్టూ సుమారు 6పైరింజన్లతో నీటిని పంపించినా అగ్నిజాల ఏమాత్రం తగ్గటం లేదు. ఇరుసుమండ ప్రాంతంలో జరిగిన బ్లో అవుట్ రిగ్గును ఓఎన్జిసి అధికారులు ఢీప్ అనే ప్రైవేటు సంస్థకు కట్టబెట్టారని ఇంత పెద్ద విస్ఫోటం సంభవించినా డీప్ సంస్థ ప్రతినిధులు స్పందించకపోవడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ బావిలో సుమారు 20వేల నుండి 40వేల క్యూబిక్ మీటర్ల గ్యాస్ నిక్షేపాలు ఉండటం వల్ల భారీగా విస్ఫోటం సంభవించిందని పలువురు బాహాటంగా చెబుతున్నారు. ఈ భారీ విస్ఫోటం వలన చుట్టూ ఉన్న కొబ్బరి తోటల్లో సుమారు 500 చెట్లు కాలిపోయాయి. బావి చెంతనే ఉన్న కొబ్బరి చెట్లు బూడిదగా మారాయంటే విస్ఫోటం ఏ స్థాయిలో ఉందో మనకు ఇట్టే అర్థం అవుతుంది. ఇప్పటికైనా కోనసీమలో ఇటువంటి విస్ఫోటాలు సంభవించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోనసీమ ప్రజలు కోరుతున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నన్నయకు ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికేట్

### వీసీని అభినందించిన మంత్రి నారా లోకేష్ - వర్సిటీలలో తొలిసారి ఫైవ్ స్టార్ రేటింగ్ సర్టిఫికెట్




**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:** ఉన్నత విద్యలో అత్యుత్తమ పనితీరు, నిబద్ధతకు గుర్తింపుగా ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయానికి ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ లభించింది. విశ్వ విద్యాలయాల్లో తొలి సారిగా నన్నయ విశ్వ విద్యాలయానికి దక్కిన ఈ గౌరవ సర్టిఫికెట్టును రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి ప్రదానం చేసి అభినందించారు. సోమవారం విజయవాడలో జరిగిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్ డీ), ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ ను అందుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ హిమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ సంస్థ విశ్వ విద్యాలయాల్లో తొలి సారిగా ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయానికి ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ ను ఇచ్చిందన్నారు. హిమ్ ఇంటర్నేషనల్ నిపుణుల అంచనా బృందం నిర్వహించిన సమగ్ర మూల్యాంకనం తర్వాత ఈ సర్టిఫికేషన్ లభించిందని చెప్పారు. అధ్యాపకుల పనితీరు, విద్యార్థుల ఫలితాలు వంటి అకడమిక్ ఎక్సలెన్స్, క్యాంపస్ పర్యావరణం వంటి గ్రీన్ ఇనిషియేటివ్‌లు, సస్టైనబిలిటీ ప్రాక్టీసెస్, బీఈడీ లో నూరు శాతం విద్యా ఫలితాలు వంటి వివిధ కేటగిరిలలో క్షుణ్ణంగా పరిశీలించి ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ విడుదల చేశారని చెప్పారు. ఈ సర్టిఫికెట్ ను విద్యా శాఖలో విజనరీ నాయకుడైన మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. విశ్వ విద్యాలయాలు నాణ్యత ప్రమాణాలు పెంచాలని, ఉపాధి కల్పించే వారధులుగా మారని, నాక్, ఎన్ఆర్ఎఫ్ఐ ర్యాంకింగ్స్ సాధించాలని, ఏఐ, క్వాంటం టెక్నాలజీ, ఆటోమేషన్ వంటి అంశాలలో వర్సిటీలు ముందుండాలని మంత్రి స్ఫూర్తిని నింపారని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఏడు యూనివర్సిటీ కాలేజ్ క్యాంపస్ లతో, సుమారు 320 అనుబంధ కళాశాలలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతి పెద్ద విశ్వ విద్యాలయంగా పేరొందిందని, ఈ విశ్వ విద్యాలయ అభివృద్ధిలో అందరూ సమష్టిగా సహకరించాలని కోరారు. తాను బాధ్యతలు చేపట్టిన సంవత్సరం పూర్తి కాకుండానే క్యాంపస్ ను సుందరీకరించడం, విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపే కార్యక్రమాలు చేపట్టడం, క్యాంపస్ అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేయడంతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయానికి ఐదు ఐఎస్ఓ సర్టిఫికెట్లు లభించాయన్నారు. విశ్వ విద్యాలయానికి దక్కిన ఫైవ్ స్టార్ క్వాలిటీ రేటింగ్ సర్టిఫికెట్ మరింత బాధ్యతను పెంచుతుందని, ఇదే స్ఫూర్తితో అందరూ విశ్వ విద్యాలయ అభివృద్దే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# పాస్‌బుక్‌లోనే భూ సమగ్ర సమాచారం

### కాజులూరు, ఐతపూడి గ్రామాల్లో పాస్‌బుక్కుల పంపిణీ - తహసీల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్ వెల్లడి



**కాజులూరు మనసులో మాట జనవరి 6..** భూమికి సంబంధించిన సమగ్ర సమాచారం ఇకపై రైతులకు ఒకే పాస్‌బుక్‌లో అందుబాటులో ఉంటుందని కాజులూరు తహసీల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. మంగళవారం కాజులూరు మండలంలోని కాజులూరు, ఐతపూడి గ్రామాల్లో నిర్వహించిన పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాజులూరులో తాసిల్దార్ జి రవీంద్రనాథ్ ఠాగూర్ అయితేపూడి గ్రామంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు రైతులకు నూతన పాస్‌బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, నూతన భూ పాస్‌బుక్ విధానంతో రైతులు తమ భూమి వివరాలు, సర్వే నంబర్, విస్తీర్ణం, యాజమాన్య హక్కులు తదితర సమగ్ర సమాచారం ఒకే చోట తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. భూ లావాదేవీల్లో పారదర్శకత పెరగడంతో పాటు వివాదాలకు తావు తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు భూ సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి సకాలంలో పరిష్కరించుకునేలా ఈ పాస్‌బుక్కులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని భూ పరిపాలన వ్యవస్థను మరింత సులభతరం చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చవ్వాకుల నారాయణ మూర్తి కాజులూరు ,పెనుమళ్ళ సహకార సంఘ అధ్యక్షులు యాళ్ల సత్యనారాయణ, కొల్లు వెంకటేశ్వరరావు కాజులూరు నీటి సంఘం అధ్యక్షులు యాళ్ల సత్యనారాయణ , ఆత్మ డైరెక్టర్ వెలుగుబంట్ల శ్రీను, చోడిశెట్టి శ్రీను మాజీ ఎంపీటీసీ పెద్దిరెడ్డి వెంకటరమణ రాయపురెడ్డి రామకృష్ణ డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ గ్రామ రెవెన్యూ అధికారులు శివకుమార్, సుబ్బారెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వెంగయమ్మపురం గ్రామంలో రెవెన్యూ భూముల రీ సర్వే



**జగ్గంపేట, (మనసులోమాట) జనవరి 6..** రెవిన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి, వైసిపి పాలనలో జరిగిన అవకతవకలను సరిచేయడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. వెంగయమ్మపురం, గ్రామంలో రెవెన్యూ భూముల రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవెన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలన వల్ల ప్రధానంగా రెవెన్యూ సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. సామాన్య ప్రజల రెవెన్యూ రికార్డులు అన్నీ తారు మారు అయిపోయి నేటికీ అనేక రకాల ఇబ్బందులు వెలుగులోకి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రతో ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలను, ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకలతో జగన్ ఏదో తన సొంత ఆస్తులు ఇచ్చినట్లు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. లక్షలాది సమస్యలతో నిండిన వాటిని సరిచేయడానికి కూటమి ప్రభుత్వం సతమతం అవుతుందని, రెవెన్యూ మంత్రి అనగాని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు చేసి ఈ సమస్యలను పరిష్కరించి అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భూమిపై రైతులకు హక్కులు కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీని మణిబాబు, పైడిపాల సూరిబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, వల్లపు అన్నవరం, అప్పన వీరబాబు, వెలిశెట్టి బుజ్జి, ఎమ్మార్వో రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి రహదారి నిర్మాణం

### ప్రజల ఆకాంక్షలకు ప్రతీక





**కాజులూరు మనసులో మాట జనవరి 6..** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం లక్ష్యమని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో హర్షాన్ని కలిగిస్తున్నాయనీ ముఖ్యంగా గ్రామీణ రవాణా సౌకర్యాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న రహదారి నిర్మాణాలు గ్రామాల ముఖచిత్రాన్ని మార్చుతున్నాయనీ. ఈ క్రమంలో శీలలంక నుండి తిప్పరాజపాలెం వరకు రహదారి నిర్మాణానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నిర్మించడం హర్ష నియమని ఒంటితాడి మాజీ సర్పంచ్ జల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని శీలలంక గ్రామంలో మాజీ సర్పంచ్ జల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రహదారి నిర్మాణం లేకపోవడంతో ఉన్న రహదారి పూర్తిగా ఛిద్రం కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యేవారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి యుద్ధ ప్రాతిపరిచిన శీలలంక తిప్పరాజుపాలెం 4.7 కిలోమీటర్ల రహదారికి కోటి 70 లక్షల రూపాయలతో నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన రహదారి నిర్మాణం చేసిందన్నారు. ఈ రహదారి నిర్మాణంపై మాజీ సర్పంచ్ జల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి రహదారులు వెన్నెముకలాంటివని ఆయన పేర్కొన్నారు. ఇంతకుముందు ఈ మార్గం గోతులు, మట్టి రోడ్లతో ప్రమాదకరంగా ఉండేదని, వర్షాకాలంలో రాకపోకలు తీవ్రంగా ఇబ్బందికరంగా మారేవని గ్రామస్తులు గుర్తుచేసుకుంటున్నారనీ తెలిపారు. కొత్త రహదారి నిర్మాణంతో విద్యార్థులు, రైతులు, కార్మికులు సురక్షితంగా ప్రయాణించ గలుగుతారని, అలాగే అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రహదారి నిర్మాణం వల్ల వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించగల అవకాశాలు పెరుగుతాయని, తద్వారా రైతుల ఆదాయం మెరుగుపడుతుందని మాజీ సర్పంచ్ జల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇలాంటి మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధిని ప్రజల గడపకు తీసుకు వస్తుండటం అభినందనీయమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి పనులు మరింతగా చేపట్టి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షిస్తున్నా రు. శీలలంక నుండి తిప్పరాజపాలెం వరకు నిర్మించబడుతున్న ఈ రహదారి గ్రామాల అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని, ప్రజల జీవితాల్లో సౌకర్యం మరియు ప్రగతిని తీసుకువస్తుందని తెలిపారు. రహదారి నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సీనియర్ తెలుగుదేశం నాయకులు వాసంతి సత్యం కూటమి నాయకులకు గ్రామస్తులు తరపున అభినందనలు తెలియజేశారు.



## ఆర్యవైశ్య జర్నలిస్టుల జిల్లా కోఆర్డినేటర్ గా రవి కుమార్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:** తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య జర్నలిస్టుల విభాగంసమన్వయ కర్త (కో ఆర్డినేటర్) గా సీనియర్ పాత్రికేయుడు వెలుగూరి రవికుమార్ నియమితులయ్యారు. విజయవాడ లోని వాసవీ ఇంటర్నేషనల్ భవనంలో సోమవారం నిర్వహించిన ఆర్యవైశ్య పాత్రికేయుల సంక్షేమ సంఘం మహా సభలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కో ఆర్డినేటర్లను నియమించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యన్నారాయణ విచ్చేశారు. కాగా ఆర్యవైశ్య పాత్రికేయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా 'కలం కౌంటర్' అధినేత సీహెచ్ రవి కుమార్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బాల స్వామీజీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన 'నిఘా' పత్రిక అధినేత రవి కుమార్ ను తూర్పు గోదావరి జిల్లా సమన్వయ కర్తగా నియమించారు. రవికుమార్ ఎంపిక పట్ల తూర్పు గోదావరి జిల్లాలోని ఆర్యవైశ్య పాత్రికేయులతో పాటు, రాజమహేంద్రవరం నగరంలోని వర్కింగ్ జర్నలిస్టులు అభినందనలతో ముంచెత్తారు.

## చోరి కేసులో ముగ్గురికి జైలుశిక్ష,జరిమానా

**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 6..** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ట్రైల్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సత్ఫలితాలు ఇస్తుందని చెప్పడంతో జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ఇంటి తాళములు పగులగొట్టి ఇంటిలోనికి ప్రవేశించి దొంగతనానికి పాల్పడిన కేసులో ముగ్గురు ముద్దాయిలకు 12 నెలల పాటు జైలు శిక్ష మరియు 1000 రూపాయలు జరిమానా పెద్దాపురశీ కోర్టు విధించడం జరిగింది. పెద్దాపురం జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఐ. దేవి రత్న కుమారి కేసు విచారణ ట్రయిల్ నిర్వహించి శిక్ష విధించడం జరిగింది. ఈ కేసులలో ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపీ ఆకుల నాగ లీలా రోజా బలంగా వాదనలు వినిపించడం జరిగింది. శిక్ష పడిన ముగ్గురుముద్దాయిల వివరాలుఏ 1 గుడ్ల సతీష్ ఏ 2 తమ్మిశెట్టి సాయి ఏ 3 బొండపల్లి అచ్యుత సతీష్ పెద్దాపురం ఎస్డీపీవో శ్రీ హరి రాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సీఐ వై ఆర్ కే మరియు జగ్గంపేట ఎస్ ఐ రఘునందన్ రావు క్రైమ్ నెంబర్ 42/2025 యు/ఎస్ 331(4),305(ఏ) బి ఎన్ ఎస్ కేసు లో దర్యాప్తు ఛార్జి షీట్ దాఖలు చేయడం జరిగింది.

## వెనిజులా దేశంపై అమెరికా సామ్రాజ్యవాద దాడులను ఖండించండి




**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 6..** ఐక్యరాజ్యసమితి నియమాలను, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ వెనిజులా దేశం అధ్యక్షుడు మధురో అతని భార్యను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రామవరం పంచాయతీ పరిధిలోని రంగవల్లి నగర్ లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ వెనిజులా దేశం అధ్యక్షుడు మధురో మరియు అతని భార్యను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన సైన్యంతో దాడి చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం వెనిజులా దేశంలో ఉన్న చమురు, నిక్షేపాలను కొల్లగొట్టడానికి అమెరికా దురాక్రమణ చర్యలకు పూనుకుంటుందని ఇది దుర్మార్గమైన చర్యని విమర్శించారు. ఆ దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకొవడం అంటే ఆ దేశ సార్వభౌమ అధికారాన్ని దెబ్బతియ్యడమేనని దుయ్యబట్టారు. ప్రపంచంలో ఉన్న ప్రజాస్వామ్య దేశాలు అమెరికా దురాక్రమణ చర్యలను, దుర్నీతిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని అమెరికా యుద్ధోన్మాదాన్ని అరికట్టాలన్నారు. వెనిజులా దేశం నుండి అమెరికా సైన్యం వైదొలగాలని, వెనిజులా దేశ అధ్యక్షుడు మధురో అతని భార్యను విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. మన దేశ ప్రధానమంత్రి మోడీ అమెరికా అధ్యక్షుడు చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు సోమరాజు, డాన్ శ్రీను, దుర్గమ్మ, దుర్గారావు తదితరులు నాయకత్వం వహించారు.



# భేదాభిప్రాయాలు ఉండవు..
# అందరూ నా వాళ్ళే

- ఓటు వేసినా... వేయకపోయినా.. అందరికీ సేవే మా లక్ష్యం
- 46వ డివిజన్ అభివృద్ధి మా బాధ్యత
- లోతట్టు ప్రాంతాలకు ఎత్తు... ఆనంద్ నగర్‌కు మెట్లు
- పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:"ప్రజాప్రతినిధి అనేది పక్కన పెడితే..నాకు రాజమహేంద్రవరం నగరం అన్నా, ఈ నగర వాసులన్నా..నా వాళ్ళు, నా ఆత్మ బంధువులు, నా శ్రేయోభిలాషులు" అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఎంతో ఆప్యాయంగా అభిమానంగా అన్నారు. ఓటు వేసినా.. వేయకపోయినా.. అందరికీ సేవ చేయడం నా అభిమతమన్నారు. ప్రజలకు సేవ చేయటంలో, ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉండవని..పారదర్శకంగా ముందుకు వెళతానన్నారు. స్థానిక 46వ డివిజన్ ఆనంద్ నగర్ డౌన్ లో 23 మందికి సవరణ చేసిన పట్టాలను టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తమ ఆత్మీయులు ఉన్న 46వ డివిజన్ అభివృద్ధి తమ భుజాలపై ఉన్న బాధ్యత అన్నారు. ఈ ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలకు ఎత్తు... ఆనంద్ నగర్‌కు మెట్లు నిర్మించడం జరుగుతోందన్నారు. ఈ డివిజన్‌లో మరికొందరికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని, త్వరలోనే వారికి కూడా పట్టాలు అందజేస్తామన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి మునుగడ సమస్యలను అధిగమించేందుకు పెంపు పనులు, ఆనంద్ నగర్‌కు వెళ్లేందుకు మెట్లు నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతల పేరుతో శాంక్షన్ అయిన రోడ్డును ఉద్దేశపూర్వకంగా ఆపేయడం దారుణమని, అలాంటి కక్షపూరిత రాజకీయాలు ప్రజలు తిరస్కరించారని వ్యాఖ్యానించారు. కక్ష, కించపరిచే రాజకీయాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని వైసీపీ వారికి సూచించారు. ఎన్నికల వరకే రాజకీయాలు, అనంతరం ఓటు వేసినా వేయకపోయినా ప్రతి ఒక్కరికీ పనులు చేయడం తమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మొకమాటి సత్యనారాయణ, అగురు ధన్ రాజ్, తురకల నిర్మల, మండల రవి, పిడిమి ప్రకాష్, మండల నాయుడు, కేబుల్ మురళి, సలాది ఆనంద్, జకీ, అధిక సంఖ్యలో మహిళలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికా బద్ధంగా చదివితే.. విజేతలే!

### విద్యార్థులకు టెన్త్ స్టడీ మెటీరియల్ అందజేసిన ఛారిటబుల్ ట్రస్టు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:** పాఠశాల విద్యలో 10వ తరగతి ఎంతో కీలకమైనదని, ప్రణాళిక బద్ధంగా చదివితే విజేతలుగా ఎదుగుతారని రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్టు ఫౌండర్ సెక్రటరీ మతల రమేష్ విద్యార్థులకు హితవు పలికారు. స్థానిక మున్సిపల్ టౌన్ హైస్కూల్ లో మంగళవారం ఉదయం నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో, ఎస్టీయూ రూపొందించిన దాదాపు పదివేల రూపాయలు విలువైన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం ఏ సూరిబాబు మాట్లాడుతూ దాతల ప్రోత్సాహం ఎనలేనిదని, పాఠశాల తరఫున రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్టుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్టు ప్రెసిడెంట్ భాస్కర్,కార్యదర్శి ఎల్ శ్రీను, రెడ్డి బాబు, సతీష్, సీతాపతి, అప్పారావు, కామిరెడ్డి వెంకట రమణ, అల్లు రవి, శిరపురపు రమేష్, దేవసహాయం, ఉపాధ్యాయులు మహేశ్వరరావు, అనుపమ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జూద క్రీడలపై పోలీసుల ఉక్కుపాదం



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 6..** జగ్గంపేట నియోజకవర్గవ్యాప్తంగా జూద క్రీడలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పేకాట శిబిరాలపై, కోడిపందాలపై ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు.జూద క్రీడలు నిర్వహిస్తున్న వారిపై, పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా సీఐ వై అర్ కే తెలియజేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గొల్లల గుంట గ్రామ శివారులో పేకాట రాయుళ్లు మీద దాడి చేసిన జగ్గంపేట ఎస్సై రఘునందన్ రావు సిబ్బంది ముగ్గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద 5,020 రూపాయలనుస్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. జగ్గంపేట గండేపల్లి , కిర్లంపూడి మండలాల్లో ఎక్కడైనా కోడిపందాలు, గుండాటలు పేకాటలు, బొమ్మ బరుసు, ఎత్తులాట, కోత బంతి ఆట లాంటి జూద క్రీడలకు ఎవరు పాల్పడినా కాకినాడ జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్9494933233,9440796529 లేదా 9440796508 లేదా 100 లేదా 112 కు సమాచారం ఇవ్వ వలసినదిగా అయన తెలియజేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సీనియర్ అసిస్టెంట్ గా మాగాపు

**కాజులూరు మనసులో మాట జనవరి 6..** కాజులూరు1 గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మాగాపు ఆదినారాయణకు పదోన్నతి లభించింది. జిల్లా కేంద్రం కాకినాడలోని ఏపీఐఐసీభూసేకరణ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఆయనను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.రెవెన్యూ శాఖలో 18 సంవత్సరాలుగా విధి నిర్వహణలో కర్తవ్యనిష్ట, నిజాయితీతో పనిచేస్తూ ప్రజల మన్నన పొందిన ఆదినారాయణకు ఈ పదోన్నతి రావడం పట్ల సహచర ఉద్యోగులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సేవలు మరింత ఉన్నత స్థాయిలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పదోన్నతి కల్పించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతతో ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి పొందిన ఆదినారాయణను తాహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఎంపీడీవో రాంబాబు , వ్యవసాయ అధికారి అశోక్ డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు సహచర గ్రామ రెవెన్యూ అధికారులు ఈశ్వరరావు ,పట్టాభి ,రాయుడు , సూర్యనారాయణమూర్తి , సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణ , సత్యనారాయణ, శివకుమార్ ,సుబ్బారెడ్డి, కార్యాలయ సిబ్బంది , గ్రామ సేవకులు తదితరులు అభినందించారు.

## ఫిర్యాదు పై స్పందన



**రౌతులపూడి, (మనసులో మాట) జనవరి 06:** సోమవారం ఏ మల్లవరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో స్మశాన వాటికను శుభ్రపరచాలంటూ తెలుగుదేశం నాయకుడు టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గవిరెడ్డి గురునాథ్ గ్రామ సెక్రెటరీ కరణ్ దృష్టికి తీసుకువెళ్లగా దీనిపై స్పందించిన సెక్రెటరీ కిరణ్ స్మశాన వాటికను శుభ్రం చేయించారు. సమస్య పై స్పందించి తక్షణమే చర్యలు చేపట్టిన గ్రామ సెక్రెటరీ రవికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

### అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే

## సహించేది లేదు

**- సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి**
**- అనపర్తి పోలీస్ సిఐ సుమంత్**



**అనపర్తి (మనసులో మాట) జనవరి 6:** ప్రజలందరూ సంక్రాంతి సంబరాలను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని పండుగ పేరుతో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన సహించేది లేదని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనపర్తి సిఐ సుమంత్, ఎస్సై శ్రీను నాయక్ అన్నారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ సుమంత్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల ఆగడాలు చాలా ఎక్కువగా ఉన్నాయని, సైబర్ నేరాలపై ప్రజల అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని, మనకు డబ్బు ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అనేక రకాలుగా మనల్ని మభ్యపెట్టి, మాయమాటలు చెబుతూ మనల్ని మోసం చేస్తారని సైబర్ నేరాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎస్సై శ్రీను నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మూడు రోజులు ప్రజలు కుటుంబ సభ్యులతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని, గుండాట, పేకాట, కోడిపందాలు, అశ్లీల నృత్యాలు వంటి వాటికి దూరంగా ఉండాలని, అటువంటి అసంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదని ఒకవేళ ఎవరైనా నిర్వహించిన, ఆ ప్రాంతాలకు వెళ్లిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆదాయ వనరు కాదు..

**- మద్యం వినియోగం తగ్గింపే ప్రభుత్వ లక్ష్యం - ఎక్సైజ్ శాఖ ప్రక్షాళన దిశగా ప్రభుత్వం చర్యలు**
**- ఎక్సైజ్ శాఖ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:** ప్రొహిబిషన్ -ఎక్సైజ్ శాఖను కేవలం ఆదాయ వనరుగా కాకుండా దశల వారీగా మద్యం వినియోగాన్ని తగ్గించే సామాజిక బాధ్యత కలిగిన శాఖగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమనిరాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ వార్షిక క్యాలెండర్‌ను అధికారులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న మద్యం పాలసీకి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయని తెలిపారు. బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సమర్థవంతంగా నియంత్రించాలన్నారు. ఆ దిశలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచి అక్రమ మద్యం సరఫరా, నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి సరుకు స్పాట్లను గుర్తించి పూర్తిగా కట్టడి చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంలో వెనుకాడవద్దని స్పష్టం చేశారు.నాణ్యమైన మద్యం సరఫరా చేసే విధానం లో కాకినాడలో 13 రకాల పరీక్షలు నిర్వహించే ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి చెడు చేసే నాటు సారా తయారీ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇప్పటికే 14 మందిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని, భవిష్యత్తులో మరింత కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి వెల్లడించారు. మద్యం వినియోగం వల్ల అనారోగ్య ప్రభావానికి లోనయ్యే వారి సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా తగ్గిందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఎక్సైజ్ శాఖ రెండు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ లకు విడదీసిందని, తమ ప్రభుత్వం అధికారులోకి వచ్చిన తర్వాత ఒకే శాఖ కిందికి తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. మెరుగైన పనితీరు చూపాలని తద్వారా శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐడీ లిక్కర్ వినియోగాన్ని దాదాపు 90 శాతం వరకు అరికట్టడం అభినందనీయమన్నారు. ఐడీ లిక్కర్ వ్యాపారాన్ని జీవనోపాధిగా భావించిన వారికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు కల్పించడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై చైతన్య మురళి, సహాయ కమిషనర్ సీహెచ్ రేణుక, జిల్లా ఎక్సైజ్ అధికారులు తూర్పు గోదావరి జిల్లా సీహెచ్ లావణ్య, కాకినాడ జిల్లా ఎం కృష్ణ కుమారి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్కేవీడీ ప్రసాద్‌తో పాటు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లు, సబ్ ఇన్‌స్పెక్టర్ లు, ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య సమర యోధులు ముదిగొండ జగ్గన్న శాస్త్రి జయంతి



**తణుకు, జనవరి 6, (మనసులో మాట) ..** ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలమే నేటి మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యమని తణుకు మున్సిపల్ కమీషనర్ టి. రామ్ కుమార్ అన్నారు.మంగళవారం ఉదయం స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల పార్కు వద్ద ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ముదిగొండ జగ్గన్న శాస్త్రి జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత సాహితీ సామ్రాజ్యం అధ్యక్షులు తాడినాడ భాస్కర రావు ఆహూతులకు స్వాగతం పలికారు. మున్సిపల్ కమీషనర్ టి. రామ్ కుమార్, వాకర్స్ క్లబ్ నాయకులు కోడూరి ఆంజనేయులు ముదిగొండ జగ్గన్న శాస్త్రి విగ్రహానికి పుష్పమాలలు అలంకరించారు. అనంతరం జగ్గన్న శాస్త్రి కి జోహార్లు అర్పించారు.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ముదిగొండ జగ్గన్న శాస్త్రి 1930, 1932, 1942, 1943 సంవత్సరాలలో బ్రిటీషువారిచే నాలుగు సార్లు అరెస్టు చేయబడి, రెండు సంవత్సరాల, తొమ్మిది నెలలా ఇరవై రోజులు జైలు శిక్ష అనుభవించారు.కార్యక్రమానికి ముందుగా ముదిగొండ జగ్గన్న శాస్త్రి విగ్రహాన్ని కోడూరి ఆంజనేయులు నీటితో శుభ్రం చేసి కార్యక్రమానికి సిద్ధం చేయగా, కోట రామ ప్రసాద్ వారికి సహకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ టి.రామ్ కుమార్ ను తణుకు సాహితీ సామ్రాజ్యం అధ్యక్షులు తాడినాడ భాస్కర రావు దుశ్శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకుడు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్, వాకర్స్ క్లబ్ నాయకుడు కోడూరి ఆంజనేయులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సీనియర్ సిటిజన్ వెల్ఫర్ అసోసియేషన్ కోశాధికారి అర్జి భాస్కరరావు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, మానవత నాయకులు ఆలపాటి సుబ్బారావు, రోటరీ క్లబ్ నాయకులు అక్కిన కాశీ విశ్వనాథం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కంభంపాటి కాశీపతి, టీవీ ఆర్టిస్ట్ జిలగం నాగబాబు, నూనె గోపాలకృష్ణ, పేరిచర్ల కృష్ణంరాజు ప్రభృతులు పాల్గొన్నారు.

## అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదం నశించాలి

**- వెనిజులా దేశాధ్యక్షుడు మదురోను వెంటనే విడుదల చేయాలి**



**కాకినాడ (మనసులో మాట )జనవరి 6..** ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదం నశించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ మసీదు సెంటర్లో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు సిహెచ్ నాగేశ్వరరావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకులు అయినాపురపు సూర్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు తదితరులు మాట్లాడుతూ వెనిజులాపై అమెరికా దుశ్చర్యలను తీవ్రంగా ఖండించారు. వెనిజులా అధ్యక్షుడిగా చావేజ్ ఎన్నికైన కాలం నుంచి ఆ దేశంపై అమెరికా కక్ష కట్టిందన్నారు. చావేజ్ వారసుడిగా అధికారం చేపట్టిన నికోలస్ మధురో కూడా అమెరికా ఆగడాలకు అడ్డుకట్ట వేయడం వల్ల అమెరికాకు ఆ దేశం కంటగింపుగా మారిందన్నారు. పెద్ద ఎత్తున ఆయిల్ నిక్షేపాలు కలిగిన వెనిజులాను తమ చెప్పు చేతల్లో పెట్టుకోవడానికి అమెరికన్ ఆయిల్ కార్పొరేట్ కంపెనీలు ఈ చర్యలకు అమెరికా అధ్యక్షుడిని నడిపించాయన్నారు. గతంలో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను, లిబియా అధ్యక్షుడు అమెరికన్ సామ్రాజ్యవాదం హతమార్చిందని విమర్శించారు. తాజాగా జనవరి మూడో తేదీన వెనిజులా దేశాధ్యక్షుడు నికొలస్ మధురోతో పాటు తన భార్యను కూడా కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. ప్రపంచానికి నీతులు చెప్పే అమెరికా అంతర్జాతీయ చట్టాలను కూడా తీవ్రంగా ఉల్లంఘిస్తుందన్నారు. భారత ప్రధాని మోడీ కూడా తనను సంతోష పరచాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించాడంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై భారత్ ధీటుగా సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. మధురో దంపతులను విడుదల చేయాలని భారత ప్రభుత్వం ప్రపంచ దేశాలతో కలిసి గొంతు కలపాలని కోరుతున్నామన్నారు. ప్రజలంతా అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదాన్ని ఖండించాలని, ప్రపంచ శాంతి కొరకు నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకురాలు జి నాగమణి ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు కె అంజిబాబు, ఎం సత్యం, ఆర్ దుర్గా దేవి, కె సతీష్, బీసీ సంఘం నాయకులు రాయుడు మోజేస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోర్త రాజశేఖర్, కెఎస్ శ్రీనివాస్, టేకుమూడి ఈశ్వరరావు, సిహెచ్ రమణి, పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, డి ప్రసాద్, రూరల్ కమిటీ సభ్యులు టి రాజా, సిహెచ్ అజయ్, పి రామకృష్ణలతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, కె వీరబాబు, యు సత్యనారాయణ, జి భూలక్ష్మి, టి రాణి, వల్లు రాజు బాబు, ఎం హరనాథ్, పి సూర్యారావు, వి చంద్రరావు, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో నిరుపేదలకు కిరాణా సామాన్లు అందజేత



**తాళ్ళరేవు (మనసులో మాట), జనవరి 06:** లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ ఆదేశానుసారం తాళ్లరేవులో నిరుపేదలకు కిరాణా సామాన్లు కిట్లను అందజేశారు. హంగర్ సర్వీస్ వీక్ కార్యక్రమంలో భాగంగా భారతదేశం మొత్తం మీద లయన్స్ క్లబ్స్ ద్వారా ఒక కోటి మందికి ఆహారం అందించాలి అనే లక్ష్యంతో ఈనెల 3 నుంచి 11 వరకు సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పించారు. దీనిలో భాగంగా జిల్లా గవర్నర్ లయన్ వజ్రపు కోటేశ్వరరావు పరివేక్షణలో మంగళవారం తాళ్ళరేవు లయన్స్ క్లబ్, గొల్లపాలెం లయన్స్ క్లబ్, కోరింగ కురంగేశ్వర లయన్స్ క్లబ్ చే స్లమ్ ఏరియాలో పూర్ పీపుల్కు కిరణా సామాన్లు బాక్సులను ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ చిట్నీడి శ్రీనివాస్, ప్రాజెక్టు వైస్ చైర్మన్ లయన్ పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, లయన్ వేలూరి సూర్యనారాయణ, జిఈటి కో ఆర్డినేటర్ లయన్ బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, గొల్లపాలెం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, సూర్యనారాయణ రాజు, కోరంగి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ చలపతి, తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ట్రెజరర్ లయన్ కె ఆదినారాయణ, లయన్ ఎన్ దత్తు, లయన్ సతీష్, లయన్ సిహెచ్ శ్రీనివాస్, లయన్ ఎస్. భగవాన్ లచే అందజేశారు.



## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిగా (డి ఐ ఇ ఓ )వి. కేశవరావు



**కాకినాడ ( మనసులో మాట) జనవరి 6..** కాకినాడలోని జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారిగా (డిఐఇఒ) వి కేశవరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కేశవరావు పిఠాపురంలోని ఆర్ఆర్బిహెచ్ఆర్ కళాశాల ప్రిన్సిపల్గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పిఆర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న కార్యాలయంలో డిఐఇఒగా బాధ్యతలు చేపట్టారు. కేశవరావు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా ఆయన సుమారు 36 ఏళ్ల క్రితం ఈ వృత్తిలో ప్రవేశించారు. ఆ తర్వాత వివిధ చోట్ల ఆయన విధులు నిర్వహించారు. కిర్లంపూడి ఎంఈఓగా, నిడదవోలు కళాశాల ప్రిన్సిపల్ గాను పనిచేశారు. 2019- 20లో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును అప్పటి సీఎం చేతుల మీదుగా అందుకున్నారు. అంతకుముందు ఆయన కాకినాడ పిఆర్ కళాశాలకు వృత్తి విద్యా కళాశాలకు ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. అతని హయాంలో ఎస్ఆర్ఎంటి సంస్థ వద్ద నుండి సుమారు 30 లక్షలు నిధులను సేకరించి వృత్తివిద్య కళాశాల భవనాన్ని నిర్మించారు. అలాగే ఓఎన్జిసి సంస్థ సహకారంతో పది లక్షల రూపాయలతో విద్యార్థులకు అవసరమైన టాయిలెట్లను నిర్మాణం చేయించారు. నిరంతరం విద్యార్థులకు విద్య అందించేందుకు అక్కడ సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కేశవరావు వివిధ రకాలుగా కృషి చేసేవారు. కేశవరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అతనికి కళాశాల అధ్యాపకులు, స్నేహితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు కలిసి అభినందనలు తెలిపారు.

## కాకినాడలో 9న డిప్యూటీ సీఎం పర్యటన

**ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట )జనవరి 6..** ఈ నెల 9వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడలో నిర్వహించనున్న పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను కాకినాడ నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లపై రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మూర్తితో ఇంచార్జ్ కమిషనర్ చర్చించారు. అనంతరం రమణయ్యపేట మార్కెట్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ సందర్శించారు. అక్కడ అల్పాహారం స్వీకరిస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యత, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన ఫీడ్‌బ్యాక్ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 32 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు, జనవరి - 6 (మనసులో మాట)..** అవసరార్థులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణాంశంపై కూటమి ప్రభుత్వానికున్న నిబద్ధతకిదే నిదర్శనమని ఆయన వెల్లడించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నగరానికి చెందిన 32 మందికి మంజూరైన 15లక్షల 33వేల 738 రూపాయల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, 2లక్షల వెయ్యి 840 రూపాయల విలువైన ఒక ఎల్‌వోసి కాపీని బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు. వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అవసరార్థులకు సాయమందించే విషయంలో కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందన్నారు. దానిలో భాగంగానే ఇటు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న 420 మంది అవసరార్థులకు వైద్యసహాయం నిమిత్తం ఇప్పటివరకూ 4కోట్ల, 19లక్షల, 10వేల, 870 రూపాయల విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసి, వారికి ఆర్థిక భరోసా కల్పించినట్లు తెలిపారు.



## జ్యోతుల కు శుభాకాంక్షలు తెలియజేసిన సుంకవిల్లి

**(గండేపల్లి మనసులో) మాట జనవరి 6..** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ను మంగళవారం గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవల్లి రాజారావు (రాజు) మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సోదర సమానులు జ్యోతుల నవీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశానన్నారు. రెండోసారి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రావడం ఆయన పనికి తగిన ఘనతని పార్టీకి కష్టపడి పనిచేసేవాడిలో మొదటి వాడు జ్యోతుల నవీన్ అని అందువల్లే అధిష్టానం రెండోసారి పదవి ఇవ్వటం జరిగిందన్నారు.

## సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా అమలాపురం



**అమలాపురం (మనసులో మాట) జనవరి 6 :** ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న అమలాపురం మున్సిపాలిటీని సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా డైరెక్ట్ ఆఫ్ మున్సిపాలిటీ అడ్మినిస్ట్రేషన్ నుండి మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం మున్సిపాలిటీ సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేయడం పట్ల అమలాపురం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమలాపురాన్ని అభివృద్ధి చేయాలంటే కాకినాడ, రాజమండ్రి తరహాలో కార్పొరేషన్ స్థాయికి అమలాపురం వెళ్లాలని గతంలో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ప్రస్తుతం అమలాపురం మున్సిపాలిటీని సెలెక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇప్పటికే అమలాపురం రూరల్ లో ఉన్న మూడు మేజర్ పంచాయతీలు ఈదరపల్లి, పేరూరు, కామనగరువు లలో కొంత భాగాన్ని మున్సిపాలిటీలో కలిపేందుకు మున్సిపాలిటీ పాలకమండలి తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈదరపల్లి పేరూరు గ్రామపంచాయతీలు నుండి దీనికి ఆమోదం లభించగా కామన గరువు పంచాయితీ నుండి ఇంకా ఆమోదం లభించలేదు. దీని ఆమోదం కోసం ఎమ్మెల్యే ఆనందరావు త్వరలో పంచాయతీ తీర్మానం చేసి ఒప్పించే విధంగా చర్యలు తీసుకొనున్నారు. ప్రస్తుతం 30 వార్డులుగా ఉన్న అమలాపురం మున్సిపాలిటీ వచ్చే ఎన్నికలకు 40 వార్డులుగా రూపాంతరం చెందనుంది. అలాగే అమలాపురం పట్టణానికి చేరువుగా ఉన్న మరో ఏడు పంచాయతీలు మున్సిపాలిటీలో కలిపేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

## యర్రంపాలెం రైతులకు అవగాహన సదస్సు




**గండేపల్లి (మనసులో మాట) జనవరి 6..** గండేపల్లి మండలం యర్రంపాలెం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల అవగాహనా సదస్సు, మరియు రైతుల పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ఏడిఏ శ్రీనివాస్, డిఆర్సి ఏఓ సంజీవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలలో ఎరువుల యాజమాన్యం,పామ్ ఆయిల్ లో అంతరపంటగా అపరాల సాగును చేయాలని, ఇప్పటివరకు సాగు చేయని భూముల్లో నువ్వుల పంట వంటి పంటలు సాగు చేయాలని మరియు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి చేయు రైతులు కంపెనీలతో చట్టబద్ధం ఒప్పందం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. యూరియా అందరికీ అందుబాటులో సమృద్ధిగా ఉందని, దాల్వాలో పంట పండించే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకుని యూరియా కార్డులను తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిణి లక్ష్మీ, ఏఈవో బలరాం, గ్రామ వ్యవసాయ సహాయకులు బి జాన్ క్రిస్టోఫర్, గ్రామ నాయకులు, రైతులు, మండలంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి అమ్మ.. 'స్వర్ణాంధ్ర'

- ▸▸ అంకితభావంతో రాంబాబు సామాజిక సేవలు-ఎమ్మెల్సీ సోము వీర్రాజు
- ▸▸ రాంబాబు సేవలకు ప్రభుత్వ గుర్తింపు దక్కాలి : అనుశ్రీ
- ▸▸ ఘనంగా 'స్వర్ణాంధ్ర' 28వ వార్షికోత్సవం
- ▸▸ దాతల సహకారంతోనే సేవలు అందిస్తున్నా : రాంబాబు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6 :** సమాజం పట్ల బాధ్యత, సేవా భావమే అసలెైన మానవత్వమని, స్వర్ణాంధ్ర సమాజానికి చేస్తున్న సేవలు ఆదర్శనీయమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. స్థానిక లాలా చెరువులోని 'స్వర్ణాంధ్ర' వృద్ధాశ్రమంలో మంగళవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ 28వ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం ఎందరో వృద్ధులకు ఆకలి తీరుస్తోందన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని, అవసరమైన సంరక్షణ అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న స్వర్ణాంధ్ర సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమన్నారు. కేవలం వృద్ధుల సంక్షేమమే కాకుండా సమాజంలోని వారి అవసరాలను గుర్తించి ఆ దిశగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. స్వర్ణాంధ్ర రాంబాబు తన ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి అంకిత భావంతో సమాజానికి సేవలు అందిస్తున్నారన్నారు. రాంబాబు సేవలు ముందు తమలాంటి ప్రజాప్రతినిధుల సేవలు కూడా తక్కువ గానే అనిపిస్తాయన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ 28వ వార్షికోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. సమాజం పట్ల సేవా దృక్పథంతో పనిచేస్తున్న ఇలాంటి సంస్థలు మరెన్నో ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. మరో ముఖ్య అతిథి జనసేన రాజమహేంద్రవరం సిటీ ఇన్‌చార్జి అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) మాట్లాడుతూ నగరంలో సేవ అంటే స్వర్ణాంధ్ర రాంబాబు గుర్తుకు వస్తారన్నారు. సమాజానికి ఆయన అందిస్తున్న బహుముఖ సేవలను కూటమి ప్రభుత్వం గుర్తించి, పురస్కారాన్ని అందించాల్సిన అవసరం ఎంతెఎనా ఉందన్నారు. స్వర్ణాంధ్ర రాంబాబు సమాజానికి సేవలు అందించడానికి ఆయనకు సహకరిస్తున్న ప్రతి దాత అభినందనీయులన్నారు. స్వర్ణాంధ్ర మెంటార్ చింతా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాంబాబు లాంటి విలువలు ఉన్న వ్యక్తి రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతెఎనా ఉందన్నారు. రాంబాబు సేవలు స్ఫూర్తి దాయకమని, ఆయనకు తాము ఎళ్ళవేళలా సహకారం అందిస్తామన్నారు. గుబ్బల రాంబాబు మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారం వలనే తాను ఈ సంస్థను నిరాటంకంగా ముందుకు నడిపించగలుగుతున్నాను అన్నారు. ఈ సంస్థలో తాను ఒక బాధ్యుడుని మాత్రమేనన్నారు. సమాజంలో స్వర్ణాంధ్రకు దక్కే గౌరవం ఈ సంస్థకు సహకరిస్తున్న దాతల నుండి సేవలు అందిస్తున్న సిబ్బంది వరకు ప్రతి ఒక్కరికీ దక్కుతుందన్నారు. ప్రభుత్వం నుండి గాని, విదేశాల నుండి గాని ఎటువంటి విరాళాలు అందకపోయినా కేవలం నగరంలోని దాతలు, తాను పనిచేసిన ఎల్ఐసీ సంస్థలోని మిత్రులు అందిస్తున్న సహకారంతోనే సంస్థను నడిపిస్తున్నా మన్నారు. స్వర్ణాంధ్ర 28వ వార్షికోత్సవంతో పాటు రాంబాబు పుట్టిన రోజు కూడా కావడంతో సర్వమత ప్రార్థనలు నిర్వహించి, కేక్‌ను కట్‌చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్వర్ణాంధ్రలో కుట్టు శిక్షణ పొందిన పలువురు మహిళలకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు చేతులు మీదుగా కుట్టు మిషన్‌లు అందజేశారు. అలాగే పలువురు వ్యాపారులకు వర్షం, ఎండ నుండి రక్షణకు గొడుగులను, పలువురికి ట్రైం సైకిల్స్, తోపుడు బండ్లు అందజేశారు. సేవా మూర్తులను, సంస్థకు సహకరించిన దాతలను సత్కరించారు. రిటైర్డ్ ఆర్డీవో మారిశెట్టి జితేంద్ర, బాంసెఫ్ జాతీయ అధ్యక్షుడు నయనాల కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, ట్రాన్స్‌కో విశ్రాంత ఎస్ఈ కొల్లూరు గోపాలకృష్ణ, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ గ్రంధి వెంకటేశ్వర రావు, వీఎస్ఆర్ఎస్ స్వామియాజులు తదితరులు మాట్లాడుతూ గుబ్బల రాంబాబు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కవి గూటం స్వామి వ్యాఖ్యతగా వ్యహరించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర అధ్యక్షుడు పడాల రామిరెడ్డి, విశ్రాంత ఏఎస్పీ వాసంశెట్టి గోపాలకృష్ణ, రాజోలు ఎంపీడీవో ఐఈ కుమార్, అన్నా మినిస్ట్రీస్ ఏఓ ఎన్ రాజేష్‌కుమార్, 50వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మరుకుర్తి రవియాదవ్, జనసేన నాయకులు వైవీడీ ప్రసాద్, విన్నా వాసు, అల్లాటి రాజు, ఎలిపే శ్రీనివాస్, కాటే సత్యనారాయణరాజు, సమ్మతం గన్నెయ్య, పడాల చంద్రశేఖర్, మహేష్‌బాబు ఫ్యాన్స్ తనూజ్, అనూప్‌జెఎన్, ఎల్ఐసీ పీ రామ్‌కుమార్, స్వర్ణాంధ్ర సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొని రాంబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్సాహంగా ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ - 2026



**గండేపల్లి మనసులో మాట జనవరి 6..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం లో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ 2026 సీజన్-6 పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మన రాష్ట్రం గల ఇంజనీరింగ్ కళాశాలల నుండి మరియు మహారాష్ట్ర రాష్ట్రం నుంచి ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 14 టీమ్ లు పాల్గొన్నాయి. వైస్ ఛాన్సలర్ డా ఎం బి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ స్పిరిట్ లభిస్తుందన్నారు. మెకానికల్ విభాగం అధిపతి డా భీమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆదిత్య నిర్వహిస్తున్న ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ సీజన్ 6 అని ఈ పోటీలలో పాల్గొన్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము లో ముఖ్య అతిథి గా నితిన్ డాంగ్ వాల్,హెడ్- బస్ సేల్స్, విఇ కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్ పాల్గొన్నారు. ఈ పోటీలో బ్రేక్ టెస్ట్, ఇంజన్ టెస్ట్, డిజైన్ స్పీడ్ టెస్ట్ తదితర విభాగాలు నిష్ణాతులైన న్యాయ నిర్ణేతలు పరీక్షించి విజేతలను నిర్ణయిస్తారని విజేతలకు 4 లక్షల నగదు బహుమతులు అందజేయ డం జరుగుతుందన్నారు. ఎటువం టి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా సతీష్ రెడ్డి తెలిపారు. బెలూన్లు ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. యం శ్రీనివాస రెడ్డి,ఎం బి శ్రీనివాస్, రమాశ్రీ,ఎ రమేష్, పాల్గొన్నారు.

## అక్రమ షెడ్డు నిర్మాణం నిలిపివేసిన పంచాయతీ సిబ్బంది



**ఐ.పోలవరం,( మనసులో మాట) డిసెంబర్ 6..** 216 జాతీయ రహదారిని ఐలెండ్ పోలవరం వెళ్లే మురమళ్ళ జంక్షన్ ని దురాక్రమించి అక్రమంగా జ్యూస్ షాపు షెడ్ నిర్మిస్తున్న పనులను మురమళ్ళ గ్రామపంచాయతీ కార్యదర్శి పంతగడ రవిరాజ్ నిలిపివేశారు. ఆక్రమణదారుడు చింతలపూడి శ్రీనివాస్ పై అక్రమంగా షెడ్ నిర్మిస్తున్నందుకు నోటీసులు జారీ చేశారు. 216 జాతీయ రహదారి, ఇటు ఐ .పోలవరం వెళ్లే జంక్షన్ ను దురాక్రమించి నిబంధనలకు విరుద్ధంగా భారీ షెడ్ నిర్మాణానికి ఉపక్రమించిన వ్యక్తిపై దేవస్థానం అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. అంతేకాకుండా చింతలపూడి శ్రీనివాస్ ఆర్ అండ్ బి, జాతీయ రహదారి లను ఆక్రమించేసి గత కొంతకాలంగా జ్యూస్ షాపు నిర్వహిస్తున్నాడు. అయితే ఆ స్థానంలో పక్క భారీ షెడ్డు వేసేందుకు మంగళవారం ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ షెడ్డు స్థానంలో మురమళ్ళ శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి భారీ హోర్డింగ్ భక్తులకు మార్గం చూపుతూ ఉండేది. ఇతను షెడ్డు వేయడం వల్ల ఆ హోర్డింగ్ కనపడదనే ఆలోచన దేవస్థానం అధికారులు భక్తుల్లో వచ్చింది. అప్పటికే పంచాయతీ నోటీసులు శ్రీనివాస్ కు జారీ చేసినప్పటికీ వాటిని బే ఖాతాలు చేయడంతో షెడ్డు నిర్మాణాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది నిలిపివేశారు. నిత్యం ఇదే సెంటర్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది ఎన్ హెచ్, ఆర్ అండ్ బి రహదారికి అనుసంధానంగా జంక్షన్లో ఉన్న ఈ ప్రదేశంలో ప్రతిరోజు ట్రాఫిక్కు పద్మవ్యూహం లో ఉంటుంది. తరచూ ఈ షెడ్డు నిర్మించే టర్నింగ్ లో అనేక ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ఇక్కడ పక్కనే గుత్తిని దీవి వెస్ట్ కెనాల్ వెళ్లే పంట కాలవ ఉంది, కాలువలోకి ఆక్రమణదారుడు ఐరన్ పైపులు దింపేసి భారీ షెడ్డును నిర్మించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అతను వేసే రేకులు షెడ్డు వల్ల అటు ఆర్ అండ్ బి ఎన్ హెచ్ అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారులకు తలనొప్పిగా తయారైంది. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులు సీరియస్గా తీసుకున్నారు. పంట కాలవను వెనుక వైపు నుండి ఆక్రమించేసి, ఎదర వైపు రెండు ఎన్హెచ్ రోడ్డును, ప్రక్కవైపున ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమణదారుడు చింతలపూడి శ్రీనివాసరావు ఆక్రమించేసుకోవడం వల్ల రైతులకు ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని దీనిపై ఎదురులంక నీటి సంఘం అధ్యక్షులు సాగి వాసు రాజు సీరియస్గా తీసుకుని విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి ఫిర్యాదు చేశారు. అయితే కలెక్టర్ ప్రస్తుతం కోనసీమ జిల్లా ఇరుసు మండలో ఓఎన్జిసి బ్లో అవుట్ ప్రమాద స్థల్లో ఉన్నందున రెండు మూడు రోజుల్లో ఈ విషయమై చర్యలు గైకొనే అవకాశం ఉందని సమాచారం. ఎవరి అనుమతి తీసుకోకుండా దర్జాగా కబ్జా చేస్తున్న షాపు నిర్వాహకుడు పై శాఖాపరమైనచర్యలు తీసుకోవాలని కాలువ శివారు రైతాంగం డిమాండ్ చేస్తున్నారు.

## జిల్లా పరిషత్ లో 14 మంది ఉద్యోగులకు ప్రమోషన్స్



**ఏలూరు, జనవరి 6 (మనసులో మాట)..** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంపు కార్యాలయం లో ఉద్యోగుల పదోన్నతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించబ డింది. జిల్లా పరిషత్‌లో దిగువ శ్రేణి సహాయకులుగా విధులు నిర్వహిస్తూ విశేష సేవలు అందిస్తున్న 14 మందికి ఎగువ శ్రేణి సహాయకులుగా పదోన్నతి కల్పిస్తూ, వారికి సంబంధించిన పదోన్నతి పత్రాలను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఉద్యోగుల కృషి, నిబద్ధత, బాధ్యతాయుతమైన సేవలే పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. పదోన్నతులు ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం, బాధ్యతా భావాన్ని పెంచుతాయని, పదోన్నతి పొందిన ఉద్యోగులు మరింత అంకితభావంతో ప్రజాసేవలో పాల్గొని జిల్లా పరిషత్ అభివృద్ధికి తమ సేవలు కొనసాగించాలని సూచించారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి .(మనసులో మాట) జనవరి 6..** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.గండేపల్లి మండలం తాళ్లూరు లో రైతులకు రాజముద్రతో కూడిన మాభూమి, మాహక్కు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు.సర్పంచ్ శీలామంతుల వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేసి నూతనంగా పాసు పుస్తకాలను అందజేస్తున్నామన్నారు.రైతుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.గత ప్రభుత్వంలో జగన్ తన బొమ్మలను తన పథకాలను పాస్ పుస్తకాలపై వేసి ప్రజలను మభ్య పెట్టాలని చూసారని కానీ చంద్రబాబు పాస్ పుస్తకాలపై రైతుల కు అవసరమైన అన్ని అంశాలను పాస్ పుస్తకాల్లో ముద్రించి రైతులకు మేలు చేశారని తాళ్లూరులో పలువురి రైతుల భూములు పాస్ పుస్తకాల్లోకి తమ భూములు పూర్తిగా నమోదు అవ్వకపోవడంతో ఎమ్మెల్యేకు తెలియపరిచారు.వెంటనే ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించి ఈ గ్రామంలో ఇంకా రీ సర్వే అవ్వలేదని కాబట్టి రైతుల భూములు పూర్తిగా నమోదైన పాస్ పుస్తకాలు పంపిణీ చేసి తప్పులు ఉన్న పాస్ పుస్తకాలకు మళ్లీ రీ సర్వే చేసి రైతులకు అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు,వైస్ ఎంపీపీ కుంచే రాజా,పుష్కర ప్రాజెక్టు చైర్మన్ అడబాల భాస్కర రావు,సర్పంచ్ శీలా మంతుల వీరబాబు,మాజీ సర్పంచ్ పయిన్ని వెంకటేశ్వరరావు,పాలచర్ల సత్యనారాయణ,దాపర్తి సీతారామయ్య,సొసైటీ చైర్మన్ లు కంటిపూడి సత్యనారాయణ,దిడ్డి వెంకట్రాజు (చిన్న శ్రీను),అడబాల ఆంజనేయులు,యర్రంశెట్టి బాబ్జి, తహశీల్దార్ శ్రీనివాస్,పంచాయితీ కార్యదర్శి షేక్ షఖీల,వీఆర్వో పి. గౌరీ,సచివాలయ సిబ్బంది,అధిక సంఖ్యలో రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి లో విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు స్ప్లైడ్స్-2026


**గండేపల్లి (మనసులో మాట) జనవరి 6..** గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల కళాశాల టెక్నికల్ ఫెస్ట్ (స్ప్లైడ్స్) 2026 ను జనవరి 7 నుండి 9 వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని 10 వ తేదీన సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అనుభవజ్ఞులైన నిపుణులచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్, క్వాంటం కంప్యూటింగ్ మరియు సైబర్ సెక్యూరిటీ వంటి వివిధ ప్రగతిశీల అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని తమ ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని ఇతర విద్యార్థులతో పంచుకుంటూ పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.వీటిలో భాగంగా భోగి మంటలు,సంక్రాంతి సంబరాలు,కైట్ ఫెస్టివల్స్,రంగోలి, కాలేజ్ యాన్యువల్ డే, స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్నామన్నారు.కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

## సకాలంలో పనులు పూర్తి చేయాలి



**గండేపల్లి (మనసులో మాట) జనవరి 6..** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఉపాది హామీ పథకము సిబ్బంది తో మండల పరిషత్ అభూవృద్ధి అధికారి కర్రి హరి కృష్ణ సత్య రెడ్డి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశము నందు ప్రస్తుతం ఉపాది హామీ పథకం విధి విధానాలు ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి మార్పు చెందుచున్నందున ప్రస్తుతం అమలు జరుగుచున్న పనులు అన్నిటినీ సకాలము లో పూర్తి చేయవలసినదిగా సిబ్బందికి సూచనలు జారీ చేశారు.ఈ సమావేశము నందు పరిపాలనాధికారి కర్రి చంద్ర రావు, ఏపీఓ ఎం రామ కృష్ణం రాజు, టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ జోక్యంతో రూ.11 లక్షల పెన్షన్ బకాయిలు విడుదల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (రాజమహేంద్రవరం) సమర్థవంతమైన జోక్యంతో ఒక బాధితురాలికి న్యాయం లభించిన సంఘటన విజయగాథగా నిలిచింది. మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజమహేంద్రవరం చైర్మన్ గంధం సునీత, కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మికు కుమారి పీ పద్మావతి మంగళవారం జిల్లా కోర్టులో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. కుమారి పీ పద్మావతి (పీఎల్సీ నెంబరు 1130/2022 నందు) దాఖలు చేసిన అర్జీ మేరకు ఆమెకు రావలసిన డిపెండెంట్ పెన్షన్ బకాయిలు రూ.11,09,637లు (పదకొండు లక్షల తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు) ఈ నెల 2న ఆమె బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. అదే విధంగా నెల వారీగా రూ.14 వేలు పెన్షన్ మంజూరు కావడంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.కుమారి పీ పద్మావతి తండ్రి రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేస్తూ మరణించగా, ఆయన పెన్షన్ ఆమె తల్లికి అందేది. అనంతరం 2015లో తల్లి మరణించడంతో పద్మావతికి రావలసిన డిపెండెంట్ పెన్షన్ బకాయిలు, నెలవారీ పెన్షన్ మంజూరు కాకుండా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కు చెందిన అడ్వకేట్ తూము కళ్యాణం దొర ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (రాజమహేంద్రవరం)ని ఆశ్రయించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంబంధిత శాఖ అధికారులను పిలిపించి విచారణ చేపట్టి, పద్మావతికి చట్టబద్ధంగా రావలసిన పెన్షన్ బకాయిలు, నెలవారీ పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంది. ఈ న్యాయ సహకారంతో బాధితురాలికి తక్షణమే న్యాయం లభించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమారి పీ పద్మావతి, తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీతకి, కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# విద్యుత్ చార్జీలు తగ్గింపు

- దేశంలోనే తొలిసారి అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి

**రంపచోడవరం (మనసులో మాట) జనవరి 6..** విద్యుత్ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి సుమారు 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ :32 వేల కోట్లు భారం ప్రజలపై వేసినట్లు తెలిపారు.ఇలా 1.29 లక్షల కోట్లు రూపాయలు అప్పులు మిగిల్చినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం యూనిట్ కి 13 పైసలు తగ్గించినట్లు తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో అక్వా రైతులకు యూనిట్ కి రూ 3.50 కి సరఫరా చేస్తే కూటమి ప్రభుత్వం దానిని రూ. 1.50 కి సరఫరా చేస్తుందన్నారు. అలాగే వైకాపా ప్రభుత్వం విద్యుత్ డిస్కమ్ లనుండి యూనిట్ రూ :5.19 కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం యూనిట్ ను కేవలం రూ :4.70 లకు కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు ఉచిత సోలార్ రూఫ్ టాఫ్ తో సోలార్ విద్యుత్ వినియోగం పై చైతన్యం చేస్తూ ప్రోత్సహం చేస్తున్నదని పేర్కొన్నారు. బీసీ వర్గాలు వారికి కేంద్రం ప్రభుత్వం అమలు చేసే సబ్సిడీ తో పాటు కూటమి ప్రభుత్వం 20 వేల రూపాయలు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.ఇలా విద్యుత్ వినియోగదారుల పై పడే ట్రూ ఆఫ్ భారాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కోట్ల రూపాయలు భారాన్ని ప్రజలపై పడకుండా చేసిన ఘనత కూటమి సర్కార్ కే చెల్లిందన్నారు. ఇలా విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు చేసి ప్రజలపై భారాన్ని తగ్గించిన చరిత్ర కూటమిదే అన్నారు. సోలార్, పవన్ విద్యుత్ వినియోగం ఏర్పాటు పై ముందుకు సాగుతున్నారు. ఇలా విద్యుత్ వినియోగం పై గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తుందని ఇలాంటి చరిత్ర దేశంలోనే తొలిసారి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే చెల్లిందని తెలిపారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఏవో అమృత



**ప్రత్తిపాడు, (మనసులోమాట) జనవరి 6..** ఎరువులను అధిక ధరలకు విక్రయించిన,కృత్రిమ కొరత సృష్టించిన కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి జోకా అమృత హెచ్చరించారు.మండలంలోని శరభవరం, గజ్జనపూడి,చింతలూరు గ్రామాలలో హోల్ సేల్ రిటైల్ ఎరువుల షాపులను ఆమె తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువుల ధరలను ఎం.ఆర్.పీ.ధర కు మాత్రమే విక్రయించాలని అన్నారు.అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా షాప్ లలో నిల్వలను తనిఖి చేసి డీలర్ వద్ద ఉన్న ఎరువులు పురుగు మందులు కి సంబంధించి ప్రస్తుతం స్టాక్ వాటి ధరలు రైతులకు తెలిసేలా ధరల పట్టిక ప్రదర్శించాలన్నారు. రైతులు ప్రభుత్వం పంపిణీ చేసే యూరియా కార్డు ల ద్వారానే యూరియా కొనుగోలు చేయాలని,డీలర్ వద్ద కొనుగోలు చేసిన వాటికి తప్పకుండా తగిన బిల్లులను తీసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



### ఇరుసుమండలో జరిగిన గ్యాస్ విస్ఫోటం వలన పరిసర ప్రాంతాల వారు ఎవరు

# భయాందోళన చెందనవసరం లేదు - కలెక్టర్



**అమలాపురం ,(మనసులో మాట) జనవరి 6:** ఇరుసుమండ గ్రామంలో నిన్న జరిగిన గ్యాస్ లీకేజ్ మూలంగా చుట్టుపక్కల పరిసర ప్రాంతాల వారు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని మంటలు అదుపు లోనికి వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆయన స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయులు సమావేశం నిర్వహించి గ్యాస్ లీకేజీ సందర్భంగా ఓఎన్జిసి చేపట్టిన గ్యాస్ లీకేజ్ మంటల నియంత్రణ చర్యల పరిణామాలను పాత్రికేయులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓ ఎన్ జి సి చమురు బావి నందు పెర్ఫోరేషన్ చేస్తుండగా ఈ నెల 5 వ తేదీ ఉదయం 11:30 గంటలకు గ్యాస్ లీకేజీ అయ్యి 12:30 గంట లకు మంటలు వ్యాపించాయని తెలిపారు. ఈ యొక్క మం టలను అదుపు చేసేందుకు బోరుబావి చుట్టూ పంట కాలువల నుండి నీటిని నాలుగు పంపులు ద్వారా నీటిని పంపిణీ చేస్తుండడం మూలంగా మంటలు చాలావరకు అదుపులోకి వచ్చాయన్నా రు. ఇరుసుమండ లక్కవరం, గుబ్బల వారి పాలెం గ్రామాలకు చెందిన సుమా రు 450 మందిని బ్లో అవుట్ సంఘటన మూలంగా సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. ఈ మూడు గ్రామాల వారు ఎటువంటి భయాందోళనల కు గురి కావాల్సిన అవసరం లేదని గ్యాస్ లీకేజీ మంటలు 90శాతం తగ్గు ముఖం పట్టాయని రానున్న నాలుగు రోజులలో మంటలు అదుపులోకి వస్తాయని వారం రోజులలో బోరు బావికి క్యాపింగు బిగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఒకేసారి బోరు బావులు మంటలు అదుపు చేయడం వల్ల శాస్త్రీయంగా పర్యావర ణపరంగా ఇబ్బందులు ఉన్నాయని ప్రత్యేక గ్యాస్ లీక్ నియంత్రణ టీములు నిర్ధారించిన నేపథ్యంలో వారి సూచనల మేరకు క్రమక్రమంగా మంటలను అదుపుచేస్తూ 4 రోజులలో పూర్తిగా మంటలను నిలుపుదల చేయడం జరుగు తుందన్నారు. రెండు ప్రత్యేక నిపుణులతో కూడిన గ్యాస్ లీకేజ్ నియంత్రణ టీములు ముంబై , నుంచి డ్రిల్లింగ్ ప్రాంతానికి చేరుకొని నియంత్రణ చర్యలకు సిద్ధమ య్యాయన్నారు .గ్యాస్ లీకేజీబ్లోఅవుట్ మూలంగా ఇరుసుమండ గ్రామంలో బోరుబావి చుట్టు పక్కల మూడు ఎకరాల విస్తీర్ణంలో వరి పంట 75 కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయని, అదేవి ధంగా సుమారు 450 మందికి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నష్టాల అంచ నాలను గణించి నష్టపరి హారాలను అందించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శాంత నూరు దాస్, రాజమండ్రి, సక్సేన న్యూ ఢిల్లీ, జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, జిల్లా పోలీస్ ఎస్పీ రాహుల్ మీనా తదితరులు పాల్గొ న్నారు.

### జిల్లాలో నమోదైన రెవెన్యూ క్లినిక్ వచ్చిన ప్రతీ అర్జీ నిర్దిష్ట గడువు లోగా

# సత్వరమే పరిష్కారం అందించాలి

- కాకినాడ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్





**కాకినాడ (మనసులో మాట) జనవరి 6..** ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో అందిన అర్జీలను సత్వరం పరిష్కారించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీల పరిష్కార పురోగతి, రీ ఓపెన్డ్ అర్జీల పట్ల అనుసరిస్తున్న వైఖరి, మండలాల వారిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లలో నమోదు అవుతున్న సమస్యలు, నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి సంబంధించిన వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి అర్జీకి నిర్దిష్ట గడువులోపున, సమగ్ర పరిష్కారం అందించాలన్నరు. జిల్లాలో నమోదైన పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కార పురోగతిని రాష్ట్ర సీఎంఓ కార్యాలయ అధికారులు ఎ ప్ప టి క ప్పు డు పర్యవేక్షిస్తున్నారన్నారు. అలాగే నేరుగా అర్జీదారులకు ఫోన్ చేసి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో వివిధ శాఖల్లో నమోదయ్యే అర్జీలను హెచ్ఓడీలు క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీలకు తగు పరిష్కారం ఇవ్వాలన్నారు. ప్రధానంగా రీ ఓపెన్ అయ్యే అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, నేరుగా అర్జీదారులతో మాట్లాడాలన్నారు. సమస్యను పరిష్కరించేందుకు తీసుకుంటున్నా చర్యలను అర్జీదారునికి పూర్తిగా వివరించాలని ఆయన తెలిపారు. తమ పరిధిలో లేనపుడు, తాము సమస్యను పరిష్కరించలేనపుడు వాటికి కారణాలను సవివరంగా తెలియపరచాలని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు రైతులందరికీ నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకినాడ డివిజనల్ అభివృద్ధి అధికారి పి.వాసుదేవరావు, కాకినాడ నగర పాలక సంస్థ ఏడీసీ కేపీ.సుధాకర్, ఏడీ సర్వే కె.శ్రీనివాసరావు, కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సెల్ విభాగాధిపతులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న


# ఎమ్మెల్యే అడుగుజాడలే శిరోధార్యం



**పల్నాడు, జనవరి 6, (మనసులో మాట):** పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదములో నడిపిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అడుగుజాడలే శిరోధార్యంగా పాటిస్తూ గ్రామంలో ఆపన్న హస్తులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని పెదకూరపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు భరోసా కల్పిస్తున్నారు. బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో రైతులకు యూరియా, వీఆర్వో సమస్త సహకారంతో బీసీ కాలనీలో ఉన్న పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు టవల్స్ పంపిణీ చేసి,షేర్ టు షేర్ సమస్త ద్వారా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును టిడిపి నాయకులు గ్రామస్తుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తుంటే ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తనదైన శైలిలో ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంతో నియోజకవర్గ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తన సమస్యలుగా భావించి సత్వరమే పరిష్కరించేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ, సమస్యలను పరిష్కరిస్తూ తనదైన శైలిలో అంకితభావంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నార న్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు.నా ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టవల్స్ పంపిణీ చేయడం నా పూర్వజన్మ సుకృతం అని, షేర్ టు షేర్ సంస్థ పేదలకు అండగా ఉంటూ గ్రామాలలో మంచినీటి బోర్లు ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమని ఆ సంస్థకు గ్రామస్తులు తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్సు రాంబాబు,జోషప్,దుగ్గి ఏసోబు, తమ్మిశెట్టి వెంకటగిరి, నితీష్, బిజెపి మండల అధ్యక్షుడు రాజు, మణికంత, రాంబాబు, యేసు పాదం, పుల్లయ్య, ఉప్పు సుబ్బారావు, ఉప్పు శీను, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ కోటప్పకొండ తిరునాళ్లపై

# మొదటి సమీక్షా సమావేశం నిర్వహణ



**పల్నాడు, జనవరి 6,( మనసులో మాట):** నర్సరావుపేటలోని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండతిరునాళ్ల నిర్వహణపై మొదటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత విభాగాధిపతులు, అధికారులు పాల్గొని, మేళా నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ, కోటప్పకొండ తిరునాళ్లసందర్భంగా లక్షలాది భక్తులు రాష్ట్రం నలుమూలల నుండి తరలివస్తారని, అందుకు తగిన విధంగా రవాణా, త్రాగునీరు, విద్యుత్, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పర్యవేక్షణ బృందాలను నియమించి, బాధ్యతలు స్పష్టంగా విభజించాలని తెలిపారు.ఎలాంటి అవరోధాలు రాకుండా సమన్వయంతో అన్ని విభాగాలు ముందస్తుగానే ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పవిత్ర కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే ప్రతీ కార్యక్రమం సమయపాలనతో, భక్తిశ్రద్ధలతో జరగాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు,ఆర్డీవో, పోలీసు అధికారులు, అగ్నిమాపక, వైద్య, విద్యుత్,పంచాయతీ రాజ్, ఆర్టీసీ, దేవాదాయ శాఖాధికారులు పాల్గొన్నారు.




### బాల్యవివాహా రహిత భారతదేశాన్ని

# అతి త్వరలో సాధిద్దాము

**ఏలూరు, జనవరి 06 (మనసులో మాట)..** రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా డిసెంబరు 03వ తేదీ నుండి 100 రోజులపాటు బాల్య వివాహాల నిరోధంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారసంస్థ చైర్పర్సన్ మరియు జిల్లాప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి తెలియచేశారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనమునందు బాల్యవివాహాల నిరోధంపై ప్రజలను అవగాహన కలిగించడం కోసం గోడపత్రికలను ఆవిష్కరించామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ బాల్యవివాహ రహిత భారతదేశంగా తయారు చేయడమే దీని యొక్క ముఖ్యమని, ఈ బాల్య వివాహాలను నిరోధించడం కోసం అన్ని శాఖలతో పాటు న్యాయ సేవాధికార సంస్థలు కూడా విశేష కృషి చేస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ తరచుగా బాల్యవివాహాలు నిర్వహించడం జరుగుతుందని, బాల్యవివాహాలు చేయటం వల్ల బాలికలు ఎదుగుదల సరిగా లేక అనారోగ్యాలకు గురవడం జరుగుతుందని తెలిపారు. తద్వారా పుట్టేబిడ్డ బలహీనముగా పుట్టడం జరుగుతుందిని, తద్వారా అనేక అనాఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. కావున బాల్యవివాహాలను నిరోధించి బాలల భవిష్యత్తు కోసం కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలు ప్రోత్సహించినా, జరిపించినను చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, సమాజానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు.

# కుడుపూడి రాఘవమ్మ కి ఐద్వా ఘన నివాళి



కాకినాడ (మనసులో మాట) జనవరి 6 అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా సీనియర్ నాయకులు కుడుపూడి రాఘవమ్మ ప్రథమ వర్ధంతి ఘన నివాళి కార్యక్రమం స్థానిక కచేరి పేట నందు ఐద్వా ఆధ్వర్యంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు జి భూలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి మాట్లాడుతూ కుడిపూడి రాఘవమ్మ అందరికీ అమ్మ అని అన్నారు. ఆమె తూర్పుగోదావరి జిల్లాలో ఐద్వా వ్యవస్థాపకుల్లో వాసంశెట్టి మాతాజీ తో ఉన్నారని ఆనాటి నుండి చివరి దశ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించడంలో ముందున్నారని అన్నారు.కోనసీమ ప్రాంతంలో మహిళా సంఘం తో పాటు వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల నిర్మాణంలో చాలా యాక్టివ్ గా పని చేశారని అన్నారు. ఎంత దూరమైనా భుజాన సంచి వేసుకుని కాలినడకన వెళ్లి రాత్రిపూట కార్యకర్తల ఇంటి వద్ద ఉండి వారి యొక్క కష్ట సుఖాలను తెలుసుకునేవారని అన్నారు. ఆమె స్ఫూర్తితో అందరూ మహిళా సంఘంలో పనిచేయడమే ఆమెకిచ్చే నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు ఆర్ గౌరీ, ఓలేటి కుమారి, సిహెచ్ మంగయమ్మ , దుర్గ, మంగ, గంగ, రాజేశ్వరి,సిహెచ్ నూకరత్నం, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ సంపాదన కోసమే చమురు బావిలు

# ఓఎన్జిసి ప్రైవేటు ఏజెన్సీకి కట్టబెట్టింది

### దీని వలన కోనసీమలో ఘోర విపత్తులు జరుగుతున్నాయి - మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్ ఆరోపణ



**అమలాపురం(మనసులో మాట) జనవరి 6..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో గ్యాస్ బావిలో ఏర్పడిన భారీ విస్ఫోటం సంభవించిన ప్రాంతాన్ని మా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ పరిశీలించారు. ప్రభుత్వ అధికారులతో అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో ఆ ప్రాంతంలో బావుల్లో వేల క్యూబిక్ ల గ్యాస్ ఉన్నప్పటికీ అక్రమ సంపాదన కోసం ఓఎన్జిసి అధికారులు బావుల్లో గ్యాస్ లేదని ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టడం వల్లే ఇంత ఘోరమైన విపత్తులు కోనసీమలో జరుగుతున్నాయని హర్ష కుమార్ ఘాటుగా విమర్శించారు. ప్రజాసొమ్ము తో ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆయన మండిపడ్డారు. కోనసీమ ప్రాంతంలో అత్యధిక చమురు నిక్షేపాలు బావులు ఉన్నాయని అయితే ఓఎన్జిసి ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెట్టిందని దీనివలన వారి నిర్లక్ష్యంతో కోనసీమలో తరచూ బ్లోఅవుట్ లు ఏర్పడుతున్నాయని హర్ష కుమార్ విమర్శించారు. అయితే ఇరుసుమండ ప్రాంతంలో జరిగిన బ్లో అవుట్ ఓఎన్జిసి పైప్లైన్లు శిథిలమై జరిగిందేమోనని దట భావించానని ఇక్కడ వాస్తవం పరిశీలిస్తే అసలు భయంకరమైన విషయం బయట పడిందన్నారు. భావి ని డీప్ అనే ప్రైవేట్ సంస్థకు ఓఎన్జిసి కట్టబెట్టిందని ఓఎన్జిసి చెప్పే విషయం ఏమిటంటే ఇక్కడ బావుల్లో గ్యాస్ అయిపోయిందని కొంచెం మాత్రమే గ్యాస్తుందని గ్యాస్ ను సరఫరాచేయలేమని ప్రైవేట్ వ్యక్తులకు గ్యాస్ బావులు ఇస్తున్నారని దీనినే ఎబాయిండెన్ గ్యాస్ బావులు అంటారన్నారు. ఈ ఎబాయిండెన్ గ్యాస్ బావులు నుండి చాలా తక్కువ మోతాదులో నేచురల్ గ్యాస్ వస్తుందని ఈ విషయం పైన పూర్తి అవగాహన తనకు ఉందని హర్ష కుమార్ పేర్కొన్నారు .చాలా కంపెనీల్లో రాజమండ్రిలో జాస్తిమూర్తి, రిలయన్స్ మాధవ్ వీరిద్దరూ ఇలాంటి భావుల ను తీసుకొని ఇక్కడ గ్యాస్ బావులనుండి గ్యాస్ ను వేరే ప్రాంతాలకు అమ్మితే వారికి అధిక లాభాలు వస్తున్నాయన్నారు. ఇలాంటి చర్యలు వలన ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో ఆడుకుంటుందని హర్ష కుమార్ ఘాటు విమర్శలు చేశారు. కోనసీమలో ఉన్న చమురు భావుల్లో అత్యధిక గ్యాస్ నిక్షేపాలు ముడిసరుకు ఉందని ఇంత ఆదాయం ఉన్న బావులను ప్రైవేటు వ్యక్తులు ధారాదత్తం చేయడం దుర్మార్గమైన చర్యని హర్ష కుమార్ మండిపడ్డారు.


## హుకుంపేట పంచాయతీకి

# తాళాలు వేసేయండి

- ఎందుకీ మొక్కుబడి గ్రామ సభలు - నిధులు లేవు.. అభివృద్ధి లేదు
- చెత్త సేకరించే ట్రాక్టర్లు కొన్ని పనిచేయవు.. - పనిచేసే ట్రాక్టర్లకు డీజిల్ కొరత..
- పంచాయతీ అధికారులు రారు..ప్రజా సమస్యలు పరిష్కరించరు
- హుకుంపేట గ్రామ సభలో ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆగ్రహం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 6:** 'ఛీ దరిద్రం..ఏ పని చేయకుండా ఎందుకీ మొక్కుబడి గ్రామ సభలు' అని గ్రామస్థులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభ నిర్వహించారు. ప్రజల సమస్యలకు సరైన వివరణ ఇవ్వాల్సిన పంచాయతీ అధికారులెవరూ ఈ సభకు హాజరు కాలేదు. మండల స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించవచ్చుననే ఉత్తర్వులు ఉండటంతో ఎంఈఓ తులసీదాస్ ఈ గ్రామ సభకు వచ్చి 'మమ' అనిపించేశారు. హుకుంపేట గ్రామ పంచాయతీ పాలన దశాబ్దాల కాలంగా ఇన్చార్జి ఈఓలతోనే నడుస్తోంది. గ్రామంలో అనేక సమస్యలు తిష్టవేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేద్దామంటే..ఒక్క అధికారీ కనబడరు. కనీసం ఇటువంటి గ్రామ సభలకైనా వస్తారేమో అనుకుంటే 'ఆ సమయంలోనే' సవాలక్ష పనులు వచ్చేస్తాయి. దీంతో.. గ్రామ సభ జరిగిందని ఉన్నతాధికారులకు తెలియజేయాలనే కారణంతో మొక్కుబడిగా జరిపించేసి, సంతకాలు సేకరించి, అధికారులకు నివేదిక పంపేస్తున్నారు. అయితే.. గ్రామ సభలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి ఎంతో ఆశతో ప్రజలు వచ్చినా..నిరాశే మిగులుతోంది. సభకు 'కూటమి' నాయకులు వస్తారు. అధికారులు చెప్పాల్సిన సమాధానాలు వారు మాత్రం ఏమని చెప్పగలరు. వారికీ ఇబ్బందే. ఈ హుకుంపేట గ్రామాన్ని అధికారులు పట్టించుకోరు, ప్రజాప్రతినిధులు పట్టించుకోరు. ఎప్పుడు సమయం వస్తే అప్పుడు నిలదీయాలనే ఆగ్రహంతో ఉన్న గ్రామస్థులకు 'గ్రామ సభ' వద్ద మంచి అవకాశం వచ్చింది.



సభలో చెత్త తరలిచేందుకు ట్రాక్టర్లు రావటం లేదని ఫిర్యాదు చేయగా..ట్రాక్టర్లు పని చేయడం లేదన్నారు. కనీసం ఒకటో రెండో ట్రాక్టర్లు కండిషన్డ్ లో ఉన్నాయి కదా..వాటితోనైనా చెత్త తరలించవచ్చు కదా అని కోరితే..డీజిల్ కు నిధుల్లేవని సమాధానం. దీంతో ఒక్కసారిగా గ్రామ సభలో పలువురికి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అంతే.. ప్రజా సమస్యలు పట్టించుకోరు.. ఏదైనా అడిగితే నిధుల్లేవంటారు..ఎందుకీ పంచాయతీ?, ఎందుకీ గ్రామ సభలు?..ముందు పంచాయతీకి తాళాలు వేసేయండి అని సభలో పెద్దగా అరిచారు. సంబంధిత అధికారులు లేనప్పుడు ఎందుకీ గ్రామ సభలని నిలదీశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కార్మికులకు సొమ్ములు ఇవ్వడం లేదు..వారి కష్టం సొమ్ములు మరెవరో పంచేసుకుని తినేస్తున్నారని..ఇదేమి దారుణం అని ప్రశ్నిస్తే..సభకు సమన్వయ కర్తగా వ్యవహరించిన ఎంఈఓ తులసీదాసు.. దీనిపై విచారణ చేయిస్తా అన్నారు. మంచినీళ్ళ ట్యాంకులో బ్లీచింగ్ కలపడం లేదని ఫిర్యాదు చేశారు. ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా వినే నాధుడే తప్పిస్తే..పరిష్కరించే అధికారులు లేకపోవడం దురదృష్టకరం. చెత్త తరలించేందుకు ఉన్న నాలుగు ట్రాక్టర్లలో రెండు మూలనపడ్డాయి. మరో రెండు ట్రాక్టర్లు కదిలించేందుకు డీజిల్ సమస్య. నిధుల లేమితో డీజిల్ కొనడం లేదంటున్నారు. గ్రామ పెద్దలు ఎవరైనా దయతలిచి డీజిల్ పోయిస్తే..ఆ రోజుకు పనవుతుంది. తొట్టి రిక్షాలు ఉన్నాయి. వాటికి టైర్లు పాడయ్యాయి. కొత్తవి వేస్తే కనీసం తొట్టి రిక్షాల సహాయంతో చెత్త తరలించవచ్చు. ఆ టైర్లు వేసేందుకు కూడా పంచాయతీ వద్ద డబ్బుల్లేవంటే.. ఏమనుకోవాలి?, ఎవర్ని అనాలి?.

**స్వచ్ఛ గ్రామం..కేవలం నినాదంగానేనా?!..**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ గ్రామం నినాదాలు..హుకుంపేట లాంటి గ్రామాలను చూస్తున్నప్పుడు.. ఈ నినాదాలు దేనికనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దేశానికి పట్టు కొమ్మలైన గ్రామ పంచాయతీలకు సరైన అధికారులు, తగినన్ని నిధులు, పారిశుధ్య కార్మికులు లేకుండా స్వచ్ఛ గ్రామం ఎలా రూపుదాల్చుకుంటుందో పాలకులు గమనించాలి. మరికొద్ది రోజుల్లో సంక్రాంతి పండుగలు వస్తున్నాయి. వీధుల్లో చెత్తా చెదారం పేరుకుపోతోంది. పారిశుధ్య పనులు చేపట్టి సంక్రాంతి ముందు స్వచ్ఛ గ్రామంగా తమ హుకుంపేట గ్రామాన్ని తీర్చిదిద్దాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ గ్రామ సభలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చప్పా చిన్నారావు, హుకుంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు సోము వినాయక్, టీడీపీ నేతలు బొప్పన నానాజీ తదితరులు పాల్గొన్నారు.







## ప్రజలు ప్రాణాలకు రక్షణ కవచంలా అంబులెన్స్ వ్యవస్థ

### - ఎమ్మెల్యే గిడ్డి

**అమలాపురం (మనసులో మాట) జనవరి 6:** ప్రస్తుత సమాజంలో ప్రజలు ఆరోగ్య భారిన పడుతున్నారని వారి ప్రాణాలకు రక్షణ కవచంగా కూటమి ప్రభుత్వం 104,108లు అత్యంత సమర్థవంతంగా నడుపుతున్నారని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం పీ గన్నవరంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ సేవలు వినియోగాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం పట్ల 104,108లు యొక్క ఉపయోగం ఏ రీతిలో ఉందో ఇక్కడికి పర్యవేక్షణకు వచ్చానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల కొన్ని పత్రికలలో మూలన పడిన అంబులెన్సులు అంటూ శిథిలమైన అంబులెన్స్ ఫోటోలు తీసి వార్తలు రాశారని దీని కోసం స్వయంగా అంబులెన్స్ పనితీరు పరిశీలన చేయడం జరిగింద న్నారు. వారి రాసిన రాతలకు ఇక్కడ ప్రజలకు అంబులెన్స్ చేస్తున్న సేవలకు పొంతనలేదని ఏదైనా వాస్తవాలు పత్రికల్లో రాస్తే అందరికీ మంచిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి ప్రజల రక్షణ చర్యలు గురించి ప్రజలే తెలుసుకుంటున్నారన్నారు. గత వైఎస్ఆర్సిపి ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రజలకే తెలుసునని వారి పాలనలో అంబులెన్స్ లో పనిచేసే ఒప్పంద కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేక వారిన రోడ్డున పడేసి అంబులెన్స్ సేవలను నిలిపివేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఆరోగ్య శ్రీ పథకానికి ఆసుపత్రులకు సొమ్ము చెల్లించలేక కొన్ని నెలలు మూలన పెట్టారని ఇవన్నీ ప్రజలకు తెలిసిన ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సుమారు రెండేళ్ల కాలంలో వైఎస్ఆర్సిపి చేసిన అరాచకాలుకు చెక్ పెట్టి ప్రజల మెచ్చుకునే విధంగా వారికి పాలన అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రస్తుతం అవసరమైన చోట కొత్త అంబులెన్స్ పెట్టి వాటికి జిపిఎస్ సిస్టం ద్వారా రోగి నుండి కాల్ వచ్చిన దగ్గర నుండి ఆసుపత్రికి వెళ్లే వరకు ప్రతి దశను ట్రాక్ చేసి ఎక్కడా జాప్యం జరిగిందో ఎవరిది బాధ్యత అనేది స్పష్టంగా పర్యవే క్షణ చేస్తున్నామన్నారు. ఇవన్నీ చూసి వైఎస్ఆర్సిపి నాయకులు తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రజలకు తెలుసు ఏది మంచి ఏది చెడ్డ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మన రాష్ట్రం ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా ముందుకు దూసుకెల్లడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## వేణుగోపాల స్వామికి లక్ష తులసి పూజ మహోత్సవం



**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 6:** స్థానిక పిఠాపురం వేణుగోపాలస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 10వ తేదీ శనివారం అత్యంత ప్రతిష్టాత్మకమైన 'లక్ష తులసి పూజ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ధనలక్ష్మి, ప్రధాన అర్చకులు విజయ జనార్ధనాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.కాకినాడకు చెందిన కాలనాధ భట్ల సుబ్రహ్మణ్య శర్మ దంపతుల ఆర్థిక సహకారంతో ఈ మహోత్సవం జరగనుంది. ఈ నెల 10వ తేదీ శనివారం ఉదయం నుంచే ఆలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక క్రతువులు ప్రారంభం కానున్నాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు లక్ష తులసి దళాలతో స్వామివారికి అర్చన.వివిధ రకాల హోమాలు, శాంతి కల్యానం.విశేష వేద క్రతువులు మంగళ హారతులు. నిర్వహించినట్లు పండితులు తెలిపారు.ఈ సందర్భంగా ఈఓ ధనలక్ష్మి మాట్లాడుతూ, ధనుర్మాస పర్వదినాల్లో లక్ష తులసి పూజ నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని, ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొని తరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



## అనపాల సేవా కార్యక్రమాలు

# అభినందనీయం

**కాకినాడ (మనసులో మాట) జనవరి 6..** నిశ్వార్ధ సేవా తత్పరుడు, అవసరాల్లో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించే మనసున్న మంచి మనిషి ఆంధ్ర అవార్డు గ్రహీత సేవారత్న పురస్కారాలు అందుకున్న అనపాల ఆంజనేయులు రెడ్డి అని పలువురు కొనియాడారు. మంగళవారం నిస్వార్ధ సేవకులు, అందరివాడు, చిరువ్యాపారి, పలు స్వచ్ఛంధ సంస్థలు స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న అనపాల ఆంజనేయులు రెడ్డి జన్మదినం పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాకినాడ మరియు పరిసర ప్రాంతాలలో పలు అంధుల ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలు, అనాధ ఆశ్రమాలలో వారికి పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు, కాయగూరలు పంచిపెట్టారు. అదేవిధంగా పలు ఆశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ నిశ్వార్ధ సేవా తత్పరుడు, అవసరాల్లో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించే మనసున్న మంచి మనిషి 'ఆంధ్ర అవార్డు గ్రహీత, సేవారత్న పురస్కారాలు అందుకున్న అనపాల ఆంజనేయులు రెడ్డి అని, అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఎంతోమందికి అవసరాల్లో అండగా నిలిచారని తెలిపారు. అనపాల ఆంజనేయులు రెడ్డి జన్మదినం సంధర్భంగా జిల్లా ఎస్పి బింధుమాధవ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతోమందికి ఆపన్నహస్తం అందించిన అనపాల ఆంజనేయులు రెడ్డి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో జి.ఆర్ శ్రీనివాస్, కె.సతీష్, పి.రాంబాబు, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై సబ్ కమిటీ సమీక్ష



కాకినాడ (మనసులో మాట) జనవరి 6 మాతృ మరణాలపై, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి చాంబర్ లో వారి అద్యక్షతన జిల్లా కమిటీ సమీక్ష సమావేశము మంగళవారం నిర్వహించబడినది. ఈ సమావేశములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.జె. నరసింహా నాయక్ జిల్లాలో మూడోవ క్వార్టర్ సంబంధించి అక్టోబర్ నెల 2025 నుండి డిసెంబర్ నెల 2025 వరకు జరిగిన 7 మాతృ మరణాలు (పి.హెచ్.సి. చేబ్రోలు, గడేమోగ, జె, అన్నవరం తేటగుంట యు.పి.హెచ్.సి సీతారామనగర్ కాకినాడ, యు.పి.హెచ్.సి వీరవరపు పేట, తుని లలో జరిగిన) కు గల కారణాలు విశ్లేపింది. ప్రమాద కర పరిస్థితి లో వున్నా గర్భిణీ స్త్రీలను ముందుగ గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అయ్యే విధంగా మరియు ప్రసవంతర సేవలు ఖచితంగా అమలు చెయ్యాలని సిబ్బందికి సూచించారు.ఇక ముందు కూడా మరణాల సంఖ్య తగ్గించడం కొరకు మరింత భాధ్యత వహించి ప్రతి ఆరోగ్య కేంద్రంలో శిశు మరణాలు జరగకుండా అవగాహనా సదస్సులు చెయ్యాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. కావున జిల్లాలో సిబ్బంది అందరూ మాతృ మరణాలు తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ పనిచెయ్యాలని ప్రభుత్వ ఆదేశించిన మారా, శిశు లక్ష్యాలను నూటికి నూరు శాతం సాదించాలని ఆదేశించారు.జిల్లా నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. కె.వి. సుబ్బ రాజు మాట్లాడుతూ వివిధ శాఖల సమన్వయంతో లక్ష్యాలను సాదించాలని తెలియజేసారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అయిన జి.జి. హెచ్, హెచ్ఎడి గైనిక్ డా. అనురాగమయి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. పావని కిరణ్మయి, అసోసియేట్ ప్రొఫెసర్ ఎం. శాంతిశ్రీ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి. అరవింద్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సౌజన్య, పెద్దాపురం డివిజనల్ ఆఫీసర్ డా. ఎన్. ప్రశాంతి, ఐ.సి.డి.సి. నోడల్ ఆఫీసర్ జె. ఫ్లోరెన్స్ , ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం జిల్లా సిహచసి, యువ. హెచ్.సి వైద్యులు, మరియు ఫీల్డ్ స్టాఫ్ పాల్గొనుట జరిగినదని ఒక ప్రకటనలో డి.ఎమ్.హెచ్.ఓ డా.టి. నరశింహా నాయక్ తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రి


# హామీ నిలబెట్టుకోవాలి

### ఆర్యవైశ్య సంఘాల వినతి




**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 6 :** పిఠాపురంలోని శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆర్యవైశ్యులకే ఆ సంస్థాన ఛైర్మన్ పదవిని కేటాయించాలని పిఠాపురం నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘాలు, వాసవీ క్లబ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కోటగుమ్మం సెంటర్ వద్ద గల వాసవీ కన్యకాపరమేశ్వరి సత్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కేతవరపు కృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకుడు పైండా సత్యరామన్న, ఆలయ అధ్యక్షుడు దంగేటి సత్యనారాయణమూర్తి, బాదం శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ.. మహాసంస్థానం ఏర్పాటు నుండి నేటి వరకు దినదినాభివృద్ధి చెందడానికి ఆర్యవైశ్యులే మూలకారకులని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో పిఠాపురం ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీని స్థానిక ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ నిలబెట్టుకోవాలని వారు కోరారు.ఈ నెల 9వ తేదీన పవన్ కల్యాణ్ పిఠాపురం పర్యటనకు రానున్న నేపథ్యంలో, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులంతా కలిసి ఆయనకు ఈ విషయమై వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. సంస్థాన పాలకమండలిలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నాయకులు కూరగాయల రఘు, దంగేటి దత్తు, ఇమ్మిడిశెట్టి ప్రసాద్, బోడా శ్రీనివాస్, గొల్లపూడి సురేశ్, కేదారశెట్టి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**తాళ్ళరేవు మనసులో మాట జనవరి 06:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం సాదాసీదాగా జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాలయోగి సమావేశపు హాలులో ఎంపీపీ రాయుడు సునీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఆత్రేయ గోదావరి చెంతన నివసిస్తున్న వారికి డ్రైనేజీ శాఖ నోటీసులు జారీ చేయడంపై వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్ ప్రశ్నించారు. ఆత్రేయ గోదావరి నదిని ఆనుకుని ఉన్న సొంత స్థలాల్లో ఎన్నో ఏళ్ళుగా నివసిస్తున్న వారికి సైతం ఖాళీ చేయాలని డ్రైనేజ్ శాఖ నోటీసులు ఇవ్వడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్రేయ గోదావరి విస్తీర్ణం ఎంత, జిరాయితీ భూములు ఎవరివి ఉన్నాయి అనే అంశాలపై సర్వే చేయాలని, సర్వే అనంతరం ఆక్రమణదారులు ఉంటే వారికి నోటీసులు ఇవ్వాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నోటీసులు ఇస్తే మాత్రం సహించేది లేదన్నారు. సొంత భూములు ఉన్నవారికి ఇచ్చిన నోటీసులను ఉపసంహరించు కోవాలని లేకుంటే బాధితులు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తారన్నారు. ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పథకం పేరు మార్పు, పథకం అమలుపై పునరాలోచన చేయాలని అన్నారు. పి. మల్లవరంలో ప్రధాన ఊటకాలవ అయిన మందార కాలవలో పూడికలు తొలగింపుకు గత ఏడాది 30 లక్షల కేటాయించమని చెప్పారని, అయితే ఆ పనులను ఇప్పటికీ ప్రారంభించలేదన్నారు. తక్షణమే ఆయా పనులు పూర్తి చేయాలని, రైతుల సౌకర్యార్థం కాలువగట్టు రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. కోరంగి ఎంపీటీసీ సభ్యురాలు పోతుల రత్న కుమారి మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదని, విద్యార్థులపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇస్తానుసారం ప్రవర్తిస్తున్నారు అన్నారు. ఇంజరం ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్ కుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకే ప్రభుత్వం పేరు మార్చిందన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని 100 రోజులు పని పూర్తిగా చెప్పాలని, వేతనాలు తక్షణమే ఇవ్వాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం గత కొన్నేళ్లుగా ప్రభుత్వశీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశానికి అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం పై సభ్యులు ప్రశ్నించారు. హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ సభ్యులు తీసుకువచ్చిన సమస్యలు అన్నింటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో టీ లక్ష్మణరావు, ఏవో కే సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో విజెవి రమణ, ఎంపీటీసీ సభ్యులు నందికోళ్ల శ్రీదేవి, రేకాడి నరసింహమూర్తి, పాలెపు పోసియ్య, గర్రె సాయి లక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయ ఆలయ నిర్మాణానికి కంబాల లక్ష రూపాయలు విరాళం



**గోకవరం (మనసులో మాట), జనవరి 6 :** మండల కేంద్రమైన గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని (రాజమహేంద్రవరం వెళ్లే రహదారిలో ) గోకవరం గ్రామ శివార్లో తోట సాయిబాబు, రాజా ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సూర్య దేవాలయం అన్నదాన షెడ్డు నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. సూర్యా పీఠం ట్రస్ట్ నిర్వాహకులు నూతనంగా నిర్మిస్తున్న సూర్య దేవాలయ ఆలయ వద్ద అన్నదానం నిర్వహించడానికి షెడ్డు నిర్మాణం చేపడుతున్నామని, ఈ నిర్మాణానికి సహాయం చేయాలని కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన లక్ష రూపాయలు విరాళం చెక్కును సోమవారం రాత్రి నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానన్నారు. మూడు నియోజకవర్గాల్లో వందలాది ఆలయాల అభివృద్ధి, నూతన ఆలయాల నిర్మాణానికి కోట్ల రూపాయల ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దోసపాటి సుబ్బారావు, గౌతమ్, ధార శ్రీను, శివ పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అంతర్జాతీయ వేదికపై తూర్పు డెల్టా ఛైర్మన్


**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 6:** స్పెయిన్ లో జరుగునున్న సిఐఐ భాగ్యస్వామ్య సదస్సుకు ఆహ్వానం అందుకున్నట్లు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్, జనసేన నాయకుడు మురాలశెట్టి సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశం యూరప్ దీర్ఘకాలిక భాగ్యస్వామ్యాల లక్ష్యాలతో వాణిజ్య పెట్టుబడులకు వేదికగా ఈ సదస్సును మార్చి నెల రెండవ తేదీ నుండి 5వ తేదీ వరకు స్పెయిన్ దేశంలో గల బార్సిలోనా ప్రాంతంలో జరుగునున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఆటోమేటివ్, ఏరోనాటిక్స్, ఏరోస్పేస్ వ్యవసాయ అనుబంధ సాంకేతికత,విద్యుత్, సౌరశక్తి చమురు నిక్షేపాలు వంటి పరిశ్రమ రంగాలకు సంబంధించిన వ్యాపార ఒప్పందాలు భారత్- స్పానిషుల మధ్య జరుగుతాయని తెలిపారు. అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం అందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశ తరుపున ప్రతినిధిగా పెట్టుబడులను ఆకర్షించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు

## యు.టి.ఎఫ్ జిల్లా సహా అధ్యక్షుడిగా బాలాజీ



**ఐ .పోలవరం,( మనసులో మాట) డిసెంబర్ 6..** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా సహాయ అధ్యక్షుడిగా అన్నాబత్తుల బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ సమస్యలపై బాలాజీ నిర్విరామ కృషి చేశారు. యుటిఎఫ్ లో సామాన్య కార్యకర్త నుండి జిల్లా స్థాయి నాయకుడు వరకు ఎదిగారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం ప్రాంతానికి చెందిన18-1 -2002 ఐ. పోలవరం మండలం తిళ్లకుప్ప ఎంపీయుపి పాఠశాలలో స్కూల్ లోఎస్.జి.టి గా జాయిన్ అవ్వడం జరిగింది. 2004 నుండి సెంటరు శాఖ కార్యదర్శిగా, 2005లో మండల ఆఫీస్ బేరర్ సభ్యులుగా, 2007 నుండి 2009 వరకు ఐ పోలవరం మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించడం జరిగింది. తదుపరి 27 .11. 2009 నుండి రావులపాలెం మండలం దేవరపల్లి స్కూల్లో జాయిన్ అవ్వడం జరిగింది. రావులపాలెం మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా 2009 నుండి 2013 వరకు పని చేసిన అనుభవం సుదీర్ఘంగా ఉంది. ఆ తర్వాత 2014లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కుటుంబ సంక్షేమం కుటుంబ డైరెక్టర్ గా బాధ్యతలును బాలాజీనిర్వహించడం జరిగింది. 2017 నుండి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ గా బాధ్యతలు నిర్వర్తించడం జరిగింది. జిల్లాలు విడిపోయిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం జరిగింది. ఇటీవల రాయవరంలో జరిగిన యుటి. ఎఫ్ జిల్లాకౌన్సిల్ సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సహాధ్యక్షునిగాబాలాజీ ఎన్నికవ్వడం జరిగింది. బాలాజీ ఎన్నిక పట్ల ఉపాధ్యాయ సంఘాలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వేంకటేశ్వరునికి ఘనంగా లక్ష చామంతిల పూజ



**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 6:** పవిత్ర ధనుర్మాసం సందర్భంగా తాళ్లరేవు ప్రధాన రహదారిలో వేంచేసియున్న శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం లక్షచామంతిపూజను వైభవంగా జరిపించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ఖండవిల్లి కేశవాచార్యులు నేతృత్వంలో స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అనేక ద్రవ్యాలతో అభిషేకం చేసారు. అనంతరం స్వామివారిని లక్ష చామంతులతో పూజ చేసారు. అనంతరం హోమాలు చేసారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూర్ణాహుతి కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### దేశాన్ని వణికించిన కోనసీమ గ్యాస్ లీక్

# పాశర్లపూడి బ్లో ఔట్‌కి 30ఏళ్ళు!

- జనవరి 8 నాడు విపత్తు సంభవించి కోనసీమను వణికించింది
- బ్లో అవుట్ అంటేనే ఉలిక్కి పడ్డ కోనసీమ వాసులు





**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 06:** కోనసీమ అంటే ప్రకృతి అందాలు.. పండుగలు..రకరకాల వంటకాలు మాత్రమే అనుకునే రోజుల్లో జరిగిన అగ్ని ప్రమాదం దేశాన్నే వణికించింది. ఓఎన్జీసి గ్యాస్ లీక్ వల్ల ఏర్పడిన పాశర్లపూడి బ్లో ఔట్ కోనసీమ పేరును దేశ వ్యాప్తంగా గుర్తుండిపోయేలా చేసింది. మరో భోపాల్ దుర్ఘటనలా మారుతుందా అనే విశ్లేషణలు, భయాలు వెలువడేలా చేసిన పాశర్లపూడి బ్లో ఔట్ ఘటన కు 30 ఏళ్ళు పూర్తయ్యాయి. అసలారోజు ఏం జరిగింది.. ఇప్పుడు చూద్దాం..!8 జనవరి 1995..సాయంత్రం 6:50కి ఎగసిపడిన మంటలు ప్రస్తుతం కోనసీమ జిల్లాలో మలికిపురం మండలంలోని ఇరుసమండ గ్రామం వద్ద జరిగిన ఓ ఎన్ జీ సి గ్యాస్ లీక్ గురించి అందరూ భయపడుతున్నారు. కానీ దీన్ని మించిన అత్యంత ప్రమాదం 30 ఏళ్ల క్రితమే జరిగింది. అమలాపురానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాశర్లపూడి అనే గ్రామంలో ఓ ఎన్ జీ సి గ్యాస్ డ్రిల్లింగ్ పనులు జరుపుతున్నప్పుడు ఒక్కసారిగా లీకేజ్ ఏర్పడి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. అందరూ సంక్రాంతి పండుగకు రెడీ అవుతున్న సమయంలో 8 జనవరి 1995 సాయంత్రం 6:50కి ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. ఓ ఎన్ జీ సి 19వ నెంబర్ బావి వద్ద జరిగిన బ్లో ఔట్‌తో మొదలైన అగ్ని జ్వాలలు ఏకంగా 65రోజులపాటు కొనసాగి మార్చి 15 నాటికి అదుపులోకి వచ్చాయి. అన్ని రోజులపాటు అగ్ని జ్వాలలు అలా ఎగసిపడుతుండడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా దేశం అంతా భయపడింది. ప్రభుత్వం వెంటనే అలెర్ట్ అయి చుట్టుపక్కల ఉన్న 7 గ్రామాల ప్రజలను ఖాళీ చేయించింది. ఏదో రెండు మూడు రోజుల్లో మళ్ళీ సొంత ఊరికి వచ్చేస్తామనుకున్న ప్రజలు ఏకంగా రెండు నెలల పాటు తమ ఊళ్లకు దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. అదృష్టవశాత్తు ఆ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగలేదు కానీ ప్రమాదం సంభవించిన రిగ్ నెంబర్ 19 మొత్తం నాశనం అయిపోయింది. ఆ రోజుల్లోనే దాని విలువ 9.2 కోట్లు. అది కాకుండా చుట్టుప్రక్కల ఉన్న సామాగ్రి మొత్తం కాలిపోయింది. వాటి విలువ మరో 7కోట్లుఫలించని అమెరికా ఇంజనీర్ల ప్రయత్నం ఎంత ట్రై చేసినా మంటలు అదుపులోకి రాకపోవడంతో అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన నీల్ ఆడమ్స్ ఫైర్ ఫైటర్స్ సంస్థ ఇంజనీర్లను రప్పించారు. కానీ వారు చేసిన మొదటి ప్రయత్నాలు ఫలించలేదు. తరువాత మంటలను అదుపు చేయడానికి వారు మరో పథకం వేసినా అది మరింత ప్రమాదమంటూ దానికి ఓ ఎన్ జీ సి అనుమతి ఇవ్వలేదు. చివరకు ఇంటర్‌నేషనల్ వెల్ కంట్రోల్ సంస్థ ఇంజనీర్లు రంగంలోకి దిగి 15 మార్చ్ 1995న మంటలను అదుపులోనికి తీసుకుని రాగలిగారు. ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో ఔట్‌గా చరిత్రకెక్కింది. ఏకంగా 200మీటర్ల ఎత్తుకు మంటలు ఎగసిపడ్డాయి.ఇప్పటికీ బ్లో ఔట్ పేరు చెప్పగానే ఉలిక్కిపడే కోనసీమ ప్రజలు అప్పట్లో బ్లో ఔట్ కారణంగా ఎగడిపడుతున్న మంటలు చాలా కిలోమీటర్ల దూరానికి కనపడేవి. వాటిని చూడదానికి ఎక్కడెక్కడి నుంచో ప్రజలు కోనసీమ వచ్చేవారు. ప్రస్తుతం అంతా ఒకే అన్నట్టు కనపడుతున్నా 30 ఏళ్ల తర్వాత కూడా బ్లో ఔట్ అన్న మాట వినగానే భయంతో ఉలిక్కిపడుతుంటారు పాశర్లపూడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు. తాజాగా మలికిపురం బ్లో ఔట్ ప్రమాదంతో ఆనాటి భయంకర పరిస్థితుల గురించి మరోసారి గుర్తు చేసుకుంటున్నారు అప్పటి తరం వారు.

## మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డుకు కోటి 50 లక్షలు

### రంపయర్రంపాలెం టూ గోకవరం బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం (మనసులో మాట), జనవరి 6 :** గోకవరం మండలం రంపయర్రంపాలెం నుండి గోకవరం ప్రధాన రహదారికి నూతనంగా వేసిన బీటీ రోడ్డును మంగళవారం జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. మండలంలోని గోకవరం నుండి రంపయర్రంపాలెం గ్రామం వెళ్లే ప్రధాన రహదారి ఎన్నో ఏళ్లగా రోడ్డు శిథిలావస్థలో ఉండడం వల్ల వాహనదారులు అనేక ఇబ్బందులు పడేవారు. గ్రామ ప్రజలకు మూడు కిలోమీటర్ల నూతన బీటీ రోడ్డు వేయించిన ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ సుమారు కోటి 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన రోడ్డు ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు . గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అనేక ఇబ్బందులు పడుతూ ప్రయాణం కొనసాగించామని, వాహనాలకు అనేక మరమ్మతులు చేయించినప్పటికీ ప్రయాణం సాఫీగా కొనసాగిలేని పరిస్థితి ఉండేదని, ఎమ్మెల్యేగా మొదటిసారి రంప ఎర్రంపాలెం వచ్చినప్పుడు గ్రామస్తులందరూ ఎమ్మెల్యేను రోడ్డు కోసం అడగగా సిమెంట్ రోడ్ల తో పాటు ప్రధాన రహదారిని కూడా పూర్తి చేస్తానని ఆనాడు మాటిచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ప్రజలందరికీ రోడ్డు వేయించారని గ్రామస్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్ట్ ఛైర్మన్ ఉంగరాల రాము, జగ్గంపేట మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ జనపరెడ్డి బాబు, మండల కన్వీనర్ పిల్లా అర్జున సారది (చంటిబాబు), దాసరి తమ్మన్న దొర, మండల ప్రధాన కార్యదర్శి గునుపే భరత్, బిజెపి మండల అధ్యక్షులు ఇనకోటి బాపన, గ్రామ సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ఉంగరాల గణేష్, నారా ప్రసాద్, సత్యం పెద్దబ్బులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విస్మరించింది



**పల్నాడు, జనవరి 6, (మనసులో మాట):** కూటమి ప్రభుత్వం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విస్మరించిందని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు.మంగళవారం స్థానిక సుగాలి కాలని సేవ లాల్ ప్రతిమతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, ఆయా సామాజిక వర్గాలకు చెందినటువంటి మహా నాయకులకు సంబంధించి జయంతులు,వర్ధంతులు ప్రకటించినప్పుడు గిరిజన ప్రజల అత్యంత ఆరాధ్య దైవమైన సేవలాల్ మహారాజును మర్చిపోవడం ఎంతవరకు సమంజసం అని పలు ప్రశ్నలు సంధించారు.సామాజిక-మత సంస్కర్త, ఆధ్యాత్మిక గురువు అయిన సేవలాల్ ఫిబ్రవరి 15, 1739న కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో జన్మించి, సమాజంలో అహింస, ప్రకృతి రక్షణ, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేసి, వారి గిరిజన ప్రజలజీవనశైలిలో సంస్కరణలు తీసుకువచ్చారు, ఆయనను గిరిజన ప్రజలు ఆరాధ్య దైవంగా పూజిస్తారు. ఆయన జయంతిని ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ, మహారాష్ట్ర, చతిస్ ఘడ్, హర్యానా, కర్ణాటక తో పాటు పలు రాష్ట్రాల్లో నిర్వహిస్తారు.ఎంతోమంది గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి చెప్పడమే కాకుండా గిరిజన ప్రజల జీవన అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుని మర్చిపోవడం చాలా బాధాకరమన్నారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం గిరిజన ప్రజలపై క్రిమినల్ ట్రైబ్స్ అని ముద్ర వేసినప్పుడు విరోచితంగా బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటం చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. గిరిజన ప్రజలను ఏకధాటిపైకి తీసుకొచ్చి నదీ పరివాహక ప్రాంతాల్లో వ్యవసాయం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు. అలాంటి వ్యక్తిని మర్చిపోవడం కూటమి ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. ఎన్నికల్లో గిరిజన ప్రజల చేత ఓట్లు వేయించుకుని మా జాతీయ నాయకున్ని గుర్తించ లేక పోయారన్నారు.ఈ విధంగా కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూడడం ఎంతవరకు న్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులలోని మూఢనమ్మకాలను తొలగించి, జంతుబలి, మతమార్పిడులను వ్యతిరేకించారు, ప్రకృతి, జంతువుల రక్షణకు పిలుపునిచ్చారు. ధైర్యం, క్రమశిక్షణ, నిజాయితీ, బ్రహ్మచర్యాన్ని బోధించారు. అటువంటి మహనీయుల చేసిన కృషిని కీర్తించాల్సింది పోయి... గుర్తించలేదంటే గిరిజనుల పట్ల కూటమి ప్రభుత్వానికి కపట ప్రేమ తప్ప వాస్తవం లేదన్నారు. ఫిబ్రవరి 15వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో సేవాలాల్ మహారాజ్ జయంతిని అత్యంత ఘనంగా నిర్వహించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బి.రాంబాబు నాయక్ ,రామవతు కుమార్ నాయక్ ,ధనవంతు శ్రీను నాయక్,సపావతు కుమార్,దేశవతు కుమారి బాయి, ఆర్. రామలక్ష్మి బాయి,సపావతు గంగా బాయి,భారతి భాయితోపాటు పలువురు మహిళలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



## జార్జీపేటలో భారీ అన్నదానం

**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 06:** పవిత్ర ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా ముగిసిన నేపథ్యంలో జార్జీపేటలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముక్కోటి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 77వ ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి యానాం, తాళ్లరేవు, పిల్లంక, ఇంజరం, నీలపల్లి, పి.మల్లవరం, గాడిమొగ, ఉప్పంగల, సుంకరపాలెం గ్రామాల నుంచి సుమారు 3 వేల మంది భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానికులు నాయకులు పర్యవేక్షించారు.

### విద్యార్థి వైద్య ఖర్చులకు కంబాల

## రూ.25,000 ఆర్థిక సహాయం



**గోకవరం (మనసులో మాట), జనవరి 6:** విద్యార్థి వైద్య ఖర్చులకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు 25,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. రాజమహేంద్రవరం లాలాచెరువుకు చెందిన విత్తనాల సతీష్ అనే యువకుడు బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలైయి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు సహాయం చేయాలని, అతని స్నేహితులు గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వచ్చి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన 25,000 రూపాయలు ఆర్థిక సహాయం ఆన్లైన్ ద్వారా వారికి అందజేశారు

## సంక్రాంతి సంబరాలకు సిద్ధమవుతున్న పిఠాపురం

- సంబరాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు
- సంస్కృతి సంప్రదాయాలకు ఉట్టిపడేలా వివిధ రకాల స్టాలులు ఏర్పాటు.



**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 6:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల కోసం ముందస్తు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం డిసిసిబి ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) జడ్పీ సీఈవో ప్రోగ్రాం ఇంచార్జ్ లక్ష్మణరావు ఈ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ.. సంక్రాంతి సంబరాలకు విచ్చేసే వేలాది మంది ప్రజలకు, ముఖ్య అతిథులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతున్న నేపథ్యంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. పండగ వాతావరణం ఉట్టిపడేలా పిఠాపురంలో ఈ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు,జనసేన నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన పెంపొందించు కోవాలి



**కాకినాడ (మనసులో మాట) జనవరి 6..** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము మరియు రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ( మోర్త్ ) వారు జనవరి1 వ తేది నుండి 31తేది వరకు ఈ సంవత్సరం రహదారి మాసోత్సవములు శిక్షణతో భద్రత మరియు సాంకేతికత ద్వారా పరివర్తన అనే లక్ష్యం తో నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం కత్తిపూడి లో వాక్ థాన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సీతారామ జూనియర్ కాలేజీ సహకారంతో సుమారు 500 మంది విద్యార్థుల పాల్గొనడంతో వాక్ థాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అన్నవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది , హైవే మొబైల్ రోడ్డు భద్రత సిబ్బంది మరియు స్థానిక వాలంటీర్లు సమర్థవంతంగా సహకరించారు . కార్యక్రమంలో అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ . ప్రసాద్ , మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ బి . శ్రీనివాస , సీతారాం కాలేజీ ప్రిన్సిపాల్ ఎం . అక్కారావు , రోడ్డు భద్రత కమిటీ సభ్యురాలు బి . కాంతమ్మ పాల్గొని మాట్లాడారు సీతారాం కాలేజీకి చెందిన దాదాపు 500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
బుధవారం 7 జనవరి 2026


### సిబ్బంది కొరతపై

# పూర్తిస్థాయి నివేదిక సమర్పించండి

### - కలెక్టర్ ఆదేశం

**మదనపల్లి, జనవరి 6 (మనసులో మాట) :** మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ రిజిస్ట్రేషన్, ఇన్ పేషంట్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఆసుపత్రిలోని ఓపీ గదులను, ఇన్ పేషెంట్ గదులను, ఐసీయూ వార్డును తనిఖీ చేసి ఆసుపత్రి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులు సక్రమంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలోని మందుల స్టోరేజీ గదిని తనిఖీ చేసి ఏ ఏ రకాల మందులు వస్తున్నాయి.. ఏ విధంగా స్టోర్ చేస్తున్నారు.. ఆన్లైన్లో ఏ విధంగా వివరాలు పొందుపరుస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే మందుల వివరాలను ఈ- ఔషధి వెబ్సైట్లో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ ప్రక్రియ వేగవంతంగా ఉండాలని, చికిత్స కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, సిబ్బంది కొరత, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, సైకియాట్రి, అనస్థీషియా తదితర విభాగాలకు డాక్టర్లు ఉన్నారా.. లేరా..? అని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరతపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ను ఆదేశించారు.



## 1033 అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**పలమనేరు జనవరి 6 (మనసులో మాట) :** ఎన్ హెచ్ ఐ టి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ మహాసముద్రం టోల్ ప్లాజా నుండి ఎన్ హెచ్- 69, 37వ జాతీయ రోడ్డు భద్రత మాసం 2026 ఎన్ హెచ్ -69 నలగాంపల్లె నుండి నంగిలి హైవే లో రోడ్డు ప్రమాదాలకు గురైన వారికోసం పలమనేరు వైయస్సార్ సర్కుల వద్ద1033 అంబులెన్స్ పెట్టడం జరిగిందని రవికుమార్, రూట్ మేనేజర్ గిరిబాబు, అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి భార్గవి, పైలట్ కిషోర్, హేమంత్ తెలిపారు. టోల్ నెంబర్1033కి కాల్ చేసిన వెంటనే1033 అంబులెన్స్ ప్రమాదం జరిగినచోటకు వాహనం రావడం జరుగుతుందన్నారు. ప్రధమ చికిత్స చేస్తూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం జరుగుతుందన్నారు. ప్రాణాలను కాపాడడం కోసమే అని తెలిపారు.

## జాతీయ స్థాయి జూడో పోటీలకు చిగిచెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు



**ధర్మవరం జనవరి 6 (మనసులో మాట)..** జాతీయస్థాయి జూడో పోటీలకు ధర్మవరం మండలంలోని చిగిచెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 28 తేదీ నుండి 30 వరకు చిగిచెర్ల ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు పతకం సాధించిన కావ్య, సంజన ,వీక్షిత్ లు ముగ్గురు లూధియానా లో ఈనెల 6 వ తేదీ నుండి జరిగే జాతీయ స్థాయి జూడో పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరుపున ం44 కేజీల విభాగంలో కావ్య శ్రీ, -27 కేజీల విభాగంలో సంజన,-30 కేజీల విభాగంలో వీక్షిత్ పాల్గొననున్నారు అని తెలిపారు. వీరిని పాఠశాల హెడ్ మాస్టర్ తిమ్మారెడ్డి, పిడి ప్రతాపరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### - అఖిలభారత విద్యార్థి పరిషత్



**ధర్మవరం జనవరి 6 (మనసులో మాట)..** పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను అఖిలభారత విద్యార్థి పరిషత్ నాయకులు (ఏబీవీపీ)ఘనంగా యువజ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురకు క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో ముఖ్యఅతిథిగా టూ టౌన్ సీఐ రెడ్డప్ప హాజరై టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం విన్నర్ చెట్టుకు మూడు వేల రూపాయలు రన్నర్ జట్టుకు 2000 రూపాయలు నగదు బహుమతిని ప్రకటించారు. పూర్వపు ఏబీవీపీ నాయకుడు చంద్రమౌళి, వాల్మీకి గిరి తదితరులు పాల్గొన్నారు.

### ధర్మవరం లో

# ఎవరికి ప్రభుత్వం నడుస్తున్నది?

- ▶▶ ఎన్‌డీఏ కూటమి అధికారంలోనా
- ▶▶ కూటమి ప్రభుత్వానికి రాబోయే పంచాయితీ మున్సిపాలిటీ ఎలక్షన్లలో ఎదురుదెబ్బ ..తగలేనా?
- ▶▶ పంచాయితీ మున్సిపాలిటీ ఎన్నికల్లో వైయస్సార్సీపీకి అనుకూల పవనాలు
- ▶▶ వైయస్సార్సీపి నాయకుల కనుసన్నల్లో సచివాలయ అధికారులు?

**ధర్మవరం జనవరి 06 (మనసులో మాట)..** రూరల్ సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కూటమి ప్రభుత్వానికి రాబోయే పంచాయతీ మున్సిపాలిటీ ఎలక్షన్లో ఎదురు దెబ్బ తగిలే పరిస్థితి కనబడుతోంది. సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యాన్ని కూటమి నాయకులు కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20 నెలలు గడిచినా, ధర్మవరం నియోజకవర్గంలో పంచాయ తీల్లో సచివాలయంలో మాత్రం ఇంకా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసైగలలోనే అధికారులు పనిచేస్తున్నారని ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు సమస్యలపై ఏ అధికారిని కలిసినా "చూస్తాం, చేస్తాం" అంటూ అర్జీలు స్వీకరించి పక్కన పెట్టేస్తున్నారని, అదే సమయంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఫోన్ చేస్తే వెంటనే అధికారులు స్పందించి పనులు పూర్తిచేస్తున్నారని కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలో నడుస్తున్నది. అధికారంలో ఉన్నది ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వమా? లేక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమా? అనే సందేహం ప్రజల్లో నెలకొంది. అధికారుల ఈ పక్షపాత ధోరణి కొనసాగితే రాబోయే పంచాయతీ, మునిసిపాలిటీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిపై మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి, తక్షణమే స్పందించి, వైఎస్ఆర్సిపి నాయకులకు అనుకూలంగా పనిచేస్తున్న సచివాలయ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

### రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా

# ఆర్డీవో కార్యాలయం ముట్టడి

### నిరుపేదలకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుంది: దాసగానిపల్లి కుళ్లాయప్ప



**అనంతపురం, జనవరి 06 (మనసులో మాట)..** అనంతపురం జిల్లాలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా దళిత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల భూ హక్కులను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అన్యాయానికి కారకులవుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా సోములదొడ్డి లో స్వయంగా భూమిని సందర్శించి,దాసగానిపల్లి కుళ్లాయప్ప మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ కుటుంబాలకు చెందిన సర్వే నెంబర్లు 276/1, 276/4 లోని 31 సెంట్ల భూమిని బాధితులకు తెలియకుండానే ఇతరుల పేరిట రికార్డులు మార్చడం తీవ్ర అన్యాయమని తెలిపారు. అనంతరం ఆ భూమిని ఆహుడా స్వాధీనం చేసుకోవడం పూర్తిగా చట్ట విరుద్ధమని అన్నారు. రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన: ఈ ఘటనలో భారత రాజ్యాంగం ఆర్టికల్ 14 సమానత్వ హక్కు,ఆర్టికల్ 21 జీవన హక్కు, ఆర్టికల్ 300(ఏ) ఆస్తి హక్కు లను రెవిన్యూ అధికారులు ఉల్లంఘించారని దాసగానిపల్లి కుళ్లాయప్ప పేర్కొన్నారు. చట్ట ప్రక్రియ లేకుండా దళితుల భూములను స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. ఎస్సీ/ఎస్టీ అత్యాచారాల నివారణ చట్టం వర్తిస్తుంది అదేవిధంగా ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం, 1989లోని సెక్షన్ 3(1)(ఎఫ్), 3(1)(జి), 3(2)(వి ఏ) ప్రకారం ఎస్సీ కుటుంబాల భూములను అక్రమంగా కబ్జా చేయడం శిక్షార్హమైన నేరమని తెలిపారు. ఈ చట్టాన్ని అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. రెవిన్యూ చట్టాల ఉల్లంఘన: ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ రికార్డ్స్ (పట్టాదార్ పాస్‌బుక్) చట్టం, 1971 ప్రకారం ముందస్తు నోటీసు, విచారణ లేకుండా భూ రికార్డులు మార్చడం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ వ్యవహారానికి బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈనెల 8న అనంతపురం ఆర్డీవో కార్యాలయం ముట్టడి నిర్వహిస్తున్నామని దాసగానిపల్లి కుళ్లాయప్ప తెలిపారు. దళితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఎస్సీ జనసంఘం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జనసంఘం నాయకులు ఉద్యోమ నాయకులు చిన్న ఆంజనేయులు, బడుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక వేధింపులు నివారించాలి




**పలమనేరు జనవరి 6 (మనసులో మాట):** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు పలమనేరు నియోజకవర్గస్థాయి సమావేశం రెవిన్యూ డివిజనల్ అధికారిని భవాని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంకటేశ్వరి హాజరై మాట్లాడుతూ.... మిషన్ శక్తి మిషన్ వాత్సల్య పథకాల అమల గురించి మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి తాసిల్దార్లు ఎంపీడీవోలు, మెడికల్ ఆఫీసర్స్, సబ్ ఇన్స్పెక్టర్లు ఎంఈఓ లు సిడిపివోలు లేబర్ అధికారి ఐసిడిఎస్ సూపర్వైజర్లు మహిళా పోలీసులు హెడ్మాస్టర్లు జూనియర్ కాలేజీ ల ప్రిన్సిపాల్ లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు డిఆర్డిఏ నుండి ఏపీఎంలో మండల సమాఖ్య లీడర్లు మిషన్ శక్తి మిషన్ వాత్సల్య సిబ్బంది. తదితరులు హాజరయ్యారు. పలమనేరు రెవిన్యూ డివిజనల్ అధికారిని ఐసిడిఎస్ పీడీ మునిసిపల్ కమీషనర్, పోలీసు శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ నిర్మలమాట్లాడారు.... క్షేత్రస్థాయిలో బాల్యవివాహాల నిర్మూలనకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు బాలల అక్రమ రవాణాను అరికట్టుటకు బాలలపై మహిళలపై లైంగిక దాడులను నిలుపుదల చేయుటకు భ్రూన హత్యలను అరికట్టుటకు గ్రామ వార్డు స్థాయిలో ఏర్పాటు చేయబడిన గ్రామస్థాయి వార్డు స్థాయి బాల్య వివాహాల నిర్మూలన నియంత్రణ కమిటీలు బాలల సంక్షేమ సంరక్షణ కమిటీలు తప్పనిసరిగాగ్రామస్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అదేవిధంగా వార్డుకు సంబంధించి అధికారులు తో కన్వీనర్ గా ఉన్న మహిళా పోలీసు సమావేశం ఏర్పాటు చేసి అందులో మహిళలు బాలలకు సంబంధించిన సమస్యల గురించి చర్చించి తగు చర్యలు తీసుకునే విధంగా ప్రతి నెల మొదటి శుక్రవారం మూడవ శుక్రవారం సమావేశం నిర్వహించాలన్నారు. సంబంధిత జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. అదేవిధంగా పిల్లలు మాదక ద్రవ్యాల వినియోగం నుండి రక్షించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు హాస్టల్ వార్డెన్లు రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు స్కూలు కళాశాల కళాశాల దగ్గరలో ఉన్న షాపులపై నిఘా ఉంచాలని ఎక్కడైనా మాదకద్రవ్యాలు అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు అధికారులకు కానీ లేదా సంబంధిత శాఖ ఉన్నతాధికారు లకు తెలియజేయాలని సూచించారు. గృహహింసకు వేధింపులు ఎదుర్కొంటున్న మహిళలు పునరావాసం కోసం న్యాయ సలహా కోసం ఉమెన్ హెల్ప్ లైన్ 181 సంప్రదించాలని లేదా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహింపబడుతున్నటువంటి సఖీ వన్ స్టాప్ సెంటర్ ను సంప్రదించవచ్చు అని గ్రామస్థాయి లోని మహిళలకు అవగాహన కల్పించే విధంగా డిఆర్డిఏ మెప్మా శాఖ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ కొరకు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో కూడా కమిటీలను ఏర్పాటు చేసి ఆ వివరాలను మండల స్థాయి నోడల్ అధికారి అయిన ఎంపీడీవో ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. చాలామంది వివాహం చేసుకున్న కొద్ది రోజులకే మనస్పర్ధలతో, కుటుంబ కలహాలతో విడిపోవడానికి క్షణికావేశంతో నిర్ణయాలు తీసుకుంటున్నటువంటి కారణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్నటువంటి వన్ స్టాప్ సఖి సెంటర్ నందు ఫ్రీ మ్యారిటల్ కౌన్సిలింగ్ సదుపాయాన్ని పెళ్లికి ముందు యువకులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి శాఖ మీద ఉందని తెలిపారు.



### అక్రమ మద్యం అనుమతి లేకుండా విక్రయిస్తే

# చట్టరీత్యా చర్యలు తప్పవు

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

**ధర్మవరం జనవరి 6 (మనసులో మాట)..** అక్రమ మద్యం అనుమతి లేకుండా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా అన్ని రికార్డులను వారు పరిశీలించారు. తదుపరి వారు మాట్లాడుతూ ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో ప్రతి బాటిల్ను స్కాన్ చేసి విక్రయించాలని తెలిపారు. అదేవిధంగా బెల్ట్ షాపులపై తరచూ దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వా అనుమతులు లేకుండా కర్ణాటక మద్యం నాటు సారా అలాంటివి విక్రయించే రాదన్నారు. నేరమును చేసే వ్యక్తులను పాత నేరస్తులను బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి మద్యం షాపులో ఎంఆర్పి రేట్లను అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. ఎయిర్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీరామ్, ఎక్సైజ్ చంద్రమణి, ఎస్సైలు చాంద్భాషా, నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

### డిపో సమస్యలు పరిష్కరించకపోవడం వల్ల

# ఎర్ర బ్యాడ్జీలతో నిరసనలు..

### - నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్




**ధర్మవరం జనవరి 6 (మనసులో మాట)** జోనల్ కమిటీ పిలుపుమేరకు ఈనెల ఆరవ తేదీ నుండి ధర్మవరం డిపోలో గేట్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపో సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రీజినల్ నాయకులు ప్రభాకర్ అధ్యక్షత నిర్వహించగా, శ్రీ సత్య సాయి రీజనల్ చైర్మన్ ముత్యాలప్ప మాట్లాడుతూ జోన్ నందు అన్ని గ్యారేజీలలో అసిస్టెంట్ మెకానిక్, డిప్యూటీ మెకానిక్, ఆర్టిజోన్స్ లీడింగ్ హ్యాండ్ పదోన్నతులను తక్షణమే కొనసాగించాలని, అన్ని కేటగిరీలలో ఖాళీలను, తదుపరి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల వద్ద ఉన్న అప్పీల్స్ అన్నీ కూడా ఏకకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అన్ని డిపోలలో మహిళా సిబ్బందికి విశ్రాంతి రూములు, సరైన వసతులు జీవో నెంబర్ 70 ప్రకారం చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు నాగప్ప ,మోహన్, దుర్గాప్రసాద్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు గోపాలప్ప, మధుసూదన్, డిపో చైర్మన్ హనుమాన్, గ్యారేజ్ అధ్యక్ష ,కార్యదర్శులు హరికృష్ణ, ప్రసాద్ డిపో నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్‌పిఎం ల సమస్యల పరిష్కార దిశగా ఆర్డిఓ ప్రత్యేక చర్యలు..



**ధర్మవరం జనవరి 6 (మనసులో మాట)..** రీ సర్వే తర్వాత పలు గ్రామాలలో ఏర్పడిన జాయింట్ ఎల్ పి ఎం లకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది అని ఆర్డిఓ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, సంబంధిత గ్రామాల్లో రైతులు , దరఖాస్తుదారుల నుండి జాయింట్ ఎల్ పి ఎం లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, అక్కడికక్కడే ఈ-ఫైల్ చేయించడం జరిగిందన్నారు. సమర్పించిన దరఖాస్తులను ఒక వారం లోపు పరిష్కరించి స్పష్టత ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను దశలవారీగా అన్ని గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జాయింట్ ఎల్ పి ఎంల సమస్యలకు త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కారం లభిస్తున్నదని డివిజన్ లోని పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 07 జనవరి 2026



# 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

## తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

### సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు.



# కాలుష్య నివారణకు ఈవీ పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్, జనవరి 6:** ఈవీ వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను
కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగి స్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు. కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు.



రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

## మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన

- నగరం లోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ.. మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 6 :** ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియ కుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రా మికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతు బద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు.. ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది. మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

## కోట తెలంగాణ వారసత్వ సంపద

## సీఎంకు కిషన్ రెడ్డి లేఖ



**న్యూఢిల్లీ, జనవరి 6:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు. దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

# రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది ఎన్జీటీ

## 299 టీఎంసీలకు సంతకం చేసింది కేసీఆర్

## జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం

**హైదరాబాద్, జనవరి 6 :** 90 శాతం పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎవరూ ఆపలేదని, నేషనల్ గ్రీన్ ట్రైబ్యున్(ఎన్జీటీ) ఆపిందని జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కృష్ణా-గోదావరి నదీ జలాల కేటాయింపులపై వెదిరే శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2014 నుంచి 2024 వరకు తెలంగాణ లిఫ్ట్ చేసిన నీటి కన్నా ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి హైడ్రాలిక్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేవు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపింది. సరైన వివరాలు ఇవ్వకపోవడంతో కేంద్రం తిప్పి పంపింది. ఇవ్వాల్సిన.. లీగల్, టెక్నికల్ డేటా ఇస్తే 45 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతి వస్తుంది. మిగతా 45 టీఎంసీల కోసం ట్రైబ్యునల్‌లో గట్టిగా వాదిస్తే అనుమతులు వస్తాయి. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు ఇచ్చింది.. కానీ, నీటి కేటాయింపులు మాత్రం చేయలేదు. ఆ తరువాత కేసీఆర్ 299 టీఎంసీలకు సంతకం చేసి.. తెలంగాణకు వచ్చిన అవకాశాన్ని కోల్పోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధిలేదు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. దీనికి కేసీఆర్ ఏం సమాధానం చెబుతారు. కేఆర్ఎంబీ కొత్తగా నీటి కేటాయింపులు చేయదు' అని పేర్కొన్నారు.



# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

## అసెంబ్లీలో చర్చించి సరిచేస్తామన్న పొంగులేటి



**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయం గా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ.. మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయం గా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ తప్పుదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నారాయణపేట జిల్లాలో విషాదం

### చిన్నారులను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నం

**నారాయణపేట, జనవరి 6:** నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తండ్రి ఇద్దరు చిన్న పిల్లలను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నాని కి పాల్పడిన విషాద సంఘటన తీవ్రంగా కలచివేసింది. తీలేరు గ్రామానికి చెందిన శివరాం తన ఇద్దరు పిల్లలు రిత్విక (8), చైతన్య (5)లను కోయిల్ సాగర్ కెనాల్‌లోకి తోసివేసి హత్య చేశాడు. కెనాల్‌లో పడిన ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం శివరాం కూడా ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణలో శివరాం కొన్నేళ్లుగా భార్యతో దూరంగా ఉంటూ మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సమస్యలే ఈ ఘోరానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఇద్దరు చిన్నారుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య కాపురానికి రావడం లేదనే కోపంతో పిల్లలు రితిక (9), కుమారుడు చైతన్య (6)ను తండ్రి శివరాములు ఉరితీసి హత్య చేశాడు. అనంతరం యాపల్ చెరువులో వారి మృతదేహాలను పడేసి.. విద్యుత్ తీగలు పట్టుకుని చనిపోయేందుకు యత్నించి విఫలమయ్యాడు. ఆ తర్వాత పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. శివరాములును స్థానికులు మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు

### దానం, కడియం లాంటి వారే చేరారు


### తనకు మంత్రి పది ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం

### మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి



**హైదరాబాద్, జనవరి 6:** ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మార్చొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూషన్ అయ్యేదన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం: జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జనవరి 6:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పార్టీ కేడర్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో స్థానిక, సదాశివపేట మున్సిపల్ ఎన్నికల సమావేశాన్ని జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవద్దని కేడర్‌కు స్పష్టం చేశారు. భవిష్యత్ ఎమ్మెల్యే అభ్యర్థి నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావద్దన్నారు. తాను ప్రచారానికి రాకున్నా.. ఈ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు నమ్ముతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మీ గెలుపు కోసం చేసే వాగ్దానాలన్నీ తానే తీరుస్తానంటూ కేడర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. తన జీవితంలో మొత్తం పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకుని తానెప్పుడు రాజకీయం చేయలేదని చెప్పారు.అధికారంలో ఉన్నామని.. పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవాలని చూడవద్దని పార్టీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# కేసీఆర్ చెప్పు ధూళికి సరితూగని రేవంత్



- తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్
- రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్
- సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

**జనగామ, జనవరి 6:** సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్ధాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ గ÷రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అసవరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కేసీఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి

### అది గౌరవ సభ కాదు.. కౌరవ సభ

### అసెంబ్లీ తీరుపై మండిపడ్డ కేటీఆర్

అసెంబ్లీ నడుస్తున్న తీరుపై కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ గౌరవ సభ కాదని.. కౌరవ సభ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ బూతుల సభగా మారిందని మండిపడ్డారు. మంగళవారం జనగామలో పర్యటించిన కేటీఆర్.. రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన రాహుల్ గాంధీని ఉరితీయాలని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. 'కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని.. అలుగుడు గులుగుడు ఉంటది, సర్దుకుపోవాలన్నారు. లేదంటే.. కాంగ్రెస్ వాళ్లకు సందు దొరుకుతది' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా ఇచ్చిన హామీలన్నింటినీ మర్చిపోయారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్ రెడ్డి అన్న కామెంట్స్‌ని ప్రస్తావించిన కేటీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణను తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీయాలా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రైతుల అవస్థలను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. యాప్‌లో యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

# సింగరేణి భూ సేకరణ వ్యవహారం

- ఇండ్ల కూల్చివేతపై మండిపడ్డ గ్రామస్థులు
- ఆందోళనకు దిగడంతో ట్రాఫిక్ జామ్



**పెద్దపల్లి, జనవరి 6:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామగుండం 3 ఏరియా ఓసీపీ 2 విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం భూసేకరణ పనులను ప్రారంభించడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా.. ఎలాంటి నోటీసులు జారీచేయకుండానే ఇండ్లను కూల్చివేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొద్దిరోజుల క్రితమే బుధవారంపేటలో ఉన్న పాత నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులు, కొత్తగా వెలిసిన ఇండ్లకు అనుమతి ఇవ్వకుండా ఆదేశాలిచ్చారు. బుధవారంపేట గ్రామాన్ని పూర్తిగా సింగరేణి సేకరించాలని, లేదంటే పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించినా కొద్ది రోజులుగా ఆ గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో మంగళవారం రామగిరి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సింగరేణి అధికారుల సమక్షంలో అక్రమ కట్టడాలనే నెపంతో బుధవారంపేటలోని పలువురు బాధితుల ఇండ్లను కూల్చివేశారు. 'అయితే ఈ కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఆ ఇండ్ల వద్ద ఎవరులేని సమయంలోనే అధికారులు యంత్రాలతో ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు వాపోయారు. దాంతో ఆగ్రహించిన బుధవారంపేట గ్రామస్తులు మంథని?పెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సొంత పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకుంటే ఎలా అక్రమమవుతాయి? నోటీసులు లేకుండా కూల్చివేతకు ఎవరు అనుమతి ఇచ్చారు?' అంటూ బాధితులు అధికారులను ప్రశ్నించారు.'జిల్లా కలెక్టర్ స్వయంగా అక్కడే ఉండి కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపిస్తూ, కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేవరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. ధర్నా కారణంగా మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న గోదావరిఖని వన్, టూ టౌన్ సీఐలు, ఎస్సైలు శ్రీనివాస్, దివ్యతోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు. అయినప్పటికీ బాధితులు తమ ఆందోళనను విరమించేందుకు ససేమిరా అన్నారు.దనంతరం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను శాంతింపజేస్తూ సానుకూలంగా చర్చలు జరిపారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. అయితే నోటీసులు లేకుండా, బాధితులకు సమాచారం ఇవ్వకుండా జరిగిన కూల్చివేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస గౌడ్



**మహబూబ్‌నగర్, జనవరి 6:** ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప రైతులను ఆదుకోలేదని విమర్శించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వట్టెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో రెండు ట్రిబ్యునల్‌లు ఏర్పాటైనా పాలమూరును పట్టించుకోలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు జూరాల ఆయకట్టుకు క్రాప్ హాలీడే ఇచ్చారని తెలిపారు. ఈ జూరాల నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. ఇదేం ప్రభుత్వం? అసలు నీళ్ల మీద సోయి ఉందా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తట్టెడు మన్ను తీయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పాలమూరును సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.

# రాజకీయ పార్టీల సహకారం అవసరం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి: అదనపు కలెక్టర్ శ్రీను

**నారాయణపేట, జనవరి 6:**

ఎలాంటి పొరపాట్లకు తావులేని విధంగా తుది ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా స్వచ్ఛత, ఖచ్చితత్వం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అర్హత లేని పేర్ల తొలగింపు ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వాలని సూచించారు.

### మున్సిపాలిటీల్లో డ్రాఫ్ట్ జాబితా సిద్ధం

జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు మున్సిపాలిటీల్లోని అన్ని వార్డులకు సంబంధించి డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ఇప్పటికే ప్రచురించినట్లు ఆయన గుర్తు చేశారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, పేర్ల తొలగింపుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా సమర్పించాలని కోరారు. వచ్చిన అభ్యంతరాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు




తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏ చిన్న పొరపాటు లేకుండా తుది జాబితాను రూపొందించడంలో అన్ని పార్టీల నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నారాయణపేట మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, మక్తల్ కమిషనర్ శ్రీరాములు, కోస్గి కమిషనర్ నాగరాజు, మద్దూరు కమిషనర్ శ్రీకాంత్, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారులు జయసుధ, రాణి దేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పండుగ ముందే వచ్చింది..

## 10 నుంచి 16 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

### మొత్తం 7 రోజులు.. 17న తిరిగి ప్రారంభం - ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ డైరెక్టర్

**ఆదిలాబాద్, జనవరి 6:**


తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ తీపి కబురు అందించింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులను ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

### 7 రోజుల పాటు పండుగ సందడి..

ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మొత్తం 7 రోజుల పాటు సంక్రాంతి సెలవులు ఉండనున్నాయి. పండుగ సంబరాలు ముగిసిన అనంతరం, జనవరి 17వ తేదీ (శనివారం) నుంచి పాఠశాలలు యధావిధిగా పునఃప్రారంభం అవుతాయి.

### ప్రైవేట్ స్కూల్స్ పాటించాల్సిందే..

ఈ సెలవులు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే సెలవులు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించి తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని


PROCEEDINGS OF THE DIRECTOR, SCHOOL EDUCATION
TELANGANA, HYD
Present: Dr. E. Naveen Nicolas, IAS.

Rc. No. 615/2/C&T/SCERT/TG/2024 Date: 05.01.2026

Sub: SCERT, Telangana, Hyderabad – Pongal holidays from 10.01.2026 to 16.01.2026 - Orders issued – Reg.
Ref: 1) Memo No. 3663/SE Prog II/A1/2025 dated 06.06.2025 of the Government of Telangana, School Education Department (Academic Calendar 2025-26).
2) G.O. Rt. No. 1715 dated 06.12.2025 of General Administration (SPLE) Department (General Holidays & Optional Holidays for the year 2026).
* * * * *

As per reference 2nd cited, the Pongal festival is observed on 15.01.2026, and 16.01.2026 (Kanumu) is an Optional Holiday as per the list of holidays declared by the GAD, Government of Telangana.

As 16.01.2026 immediately follows the festival, it is decided to extend the Pongal holidays up to 16.01.2026 as per the reference 2nd cited and accordingly, all the schools under all managements shall re- open on 17.01.2026.

Therefore RJDSE Hyderabad, Warangal and all the District Educational officers are requested to take necessary action accordingly.

Director, School Education
Telangana, Hyderabad

To
All the District Educational Officers in the State for necessary action The RJDSEs of Hyderabad & Warangal for necessary action
Copy to ASPD, Samagra Shiksha, TG, Hyderabad for necessary action
Copy to Director, SCERT, TG, Hyderabad for necessary action

హెచ్చరించారు. కాగా, ఈ సెలవుల ప్రకటనతో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# అక్రమ నల్లా కనెక్షన్‌దారులపై విజిలెన్స్ కొరడా

- 19 మందిపై క్రిమినల్ కేసులు నమోదు
- రోడ్డు పనుల అదనుగా అక్రమ కనెక్షన్లు.. సీరియస్ అయిన జలమండలి
- అనుమతులు లేకుంటే కేసులు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 6:** జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ నల్లా కనెక్షన్లపై విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం మోపారు. అధికారుల అనుమతులు లేకుండా వాటర్ బోర్డు పైపులైన్ల నుంచి అక్రమంగా నీటిని పొందుతున్న వారిపై చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా ఒకేసారి 19 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం కలకలం రేపింది. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం. 6 (ఎస్.ఆర్.నగర్) పరిధిలోని తట్టిఖనా సెక్షన్‌లో ఇటీవల జీహెచ్ఎంసీ కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టింది. ఇదే అదునుగా భావించిన స్థానిక కాలనీకి చెందిన కొందరు, అధికారుల అనుమతి లేకుండానే సొంతంగా పైపులైన్‌కు కన్నం వేశారు. మొత్తం 19 మంది ఇలా అక్రమ నల్లా



కనెక్షన్లు తీసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. విషయం తెలిసిన వెంటనే ఎండీ ఆదేశాలతో రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందం, ఆ అక్రమ కనెక్షన్లను తొలగించింది. నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నీటిని వాడుకుంటున్న ఆ 19 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. అధికారుల నుంచి సరైన అనుమతులు లేకుండా ఎవరైనా మంచినీటి నల్లా లేదా సీవరేజ్ పైపు లైన్ కనెక్షన్లు తీసుకుంటే ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. అలాంటి వారిపై కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమ నల్లా, సీవరేజ్ కనెక్షన్లు ఉన్నట్లు గమనిస్తే ప్రజలు వెంటనే జలమండలి విజిలెన్స్ బృందానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇందుకోసం 9989998100, 9989987135 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

# విపత్తుల నిర్వహణకు 'హైడ్రా' దిక్సూచి

**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'హైడ్రా' పనితీరుపై జాతీయ స్థాయిలో ప్రశంసల జల్లు కురుస్తోంది. విపత్తుల నిర్వహణకు హైడ్రా ఒక దిక్సూచిలా మారిందని, దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో ఇటువంటి వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఉందని దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారులు అభిప్రాయపడ్డారు. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో ఉన్న లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్‌బీఎస్ఎన్ఏఏ)లో జరిగిన 'మున్సిపల్ గవర్నెన్స్ ఫర్ అడ్మినిస్ట్రేటర్స్' సదస్సులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో భవిష్యత్ తరాలకు పర్యావరణ హితమైన జీవనాన్ని అందించడమే హైడ్రా లక్ష్యమని స్పష్టం చేశారు. "1975లో 21 లక్షలుగా ఉన్న హైదరాబాద్ జనాభా, నేడు 1.3 కోట్లకు చేరింది. 2050 నాటికి దేశంలో నగర జనాభా 50 కోట్లకు చేరనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'హైడ్రా'ను తీసుకువచ్చారు. ఇది దేశంలోనే ప్రప్రథమ వ్యవస్థ" అని ఆయన వివరించారు. ఆస్తుల రక్షణ చెరువులు, నాలాల ఆక్రమణల వల్లే నగరాలు వరద ముప్పును ఎదుర్కొంటున్నాయని, హైడ్రా ద్వారా ఈ సమస్యకు 'ప్రకృతి చికిత్స' చేస్తున్నామని రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలను తొలగించి, నీటి వనరులను పునరుద్ధరించడం ద్వారా వరద ముప్పును గణనీయంగా తగ్గించగలిగామన్నారు. ఇప్పటివరకు హైడ్రా సుమారు 1,313.19 ఎకరాల ఆక్రమిత భూములను (చెరువులు, పార్కులు, నాలాలు) స్వాధీనం చేసుకుందని, వీటి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 65,650



కోట్లు ఉంటుందని గణాంకాలతో సహా వివరించారు. కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హైడ్రా విధివిధానాలను వివరిస్తుండగా.. సదస్సుకు హాజరైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ ఐఏఎస్ అధికారులు, ఎన్‌డీఎంఏ ప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. బడాబాబుల ఆక్రమణలు తొలగించేటప్పుడు ఎదురయ్యే రాజకీయ ఒత్తిళ్లు, ప్రజల స్పందన గురించి అడిగి తెలుసుకున్నారు. తొలుత విమర్శలు వచ్చినా, ఇప్పుడు ప్రజలే స్వచ్ఛందంగా ర్యాలీలు తీస్తూ హైడ్రాకు మద్దతు పలుకుతున్నారని రంగనాథ్ తెలిపారు. హైడ్రా వంటి సాహసోపేతమైన వ్యవస్థ దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలకు అత్యవసరమని పలువురు ఉన్నతాధికారులు కితాబునిచ్చారు.

# దళితుల స్మశాన వాటిక ఆక్రమణపై చర్యలు చేపట్టాలి

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు గ్రామస్తుల వినతి



**సంగారెడ్డి, జనవరి 06 (మనసులో మాట):**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం చందం పేట గ్రామంలో దళితుల స్మశాన వాటిక స్థలం ఆక్రమణకు గురవుతోందని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 692లో ఉన్న దళిత కుటుంబాలకు చెందిన స్మశాన వాటికను కొందరు అక్రమంగా ఆక్రమిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడున్న సమాధులను (బొందలను) సైతం తొలగించి, భూమిని పంట పొలాలుగా మార్చుతున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా స్మశాన వాటికకు వెళ్లే దారిని కూడా మూసివేయడంతో దళిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వాపోయారు. ఇది దళితుల హక్కులపై జరుగుతున్న దాడిగా పరిగణించి, సంబంధిత అధికారులతో విచారణ జరిపించాలని కోరారు. ఆక్రమణలను తొలగించి, స్మశాన వాటిక స్థలాన్ని కాపాడి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, గ్రామస్తులు మేకల మల్లేశం, మహేందర్, బాలేషా, రాములు, కిష్టమ్మ, పద్మ, శిరీషా, విజయ కుమారి, మచ్చేందర్, సాయి కుమార్, అనిల్ కుమార్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు టీఎన్జీవోల వినతి

### పదోన్నతులు, బదిలీల సమస్యల ఏకరువు - న్యాయం చేస్తామని చైర్మన్ హామీ



**సంగారెడ్డి, జనవరి 06 (మనసులో మాట):**

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మంగళవారం టీఎన్జీవోస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఉద్యోగుల పదోన్నతులు, బదిలీలు, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై నాయకులు చైర్మన్‌తో సవివరంగా చర్చించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో కమిషన్ మరింత చురుకైన పాత్ర పోషించాలని కోరారు. టీఎన్జీవో నాయకుల వినతిపై చైర్మన్ బక్కి వెంకటయ్య సానుకూలంగా స్పందించారు. సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి వేల్పూరు రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, కోశాధికారి శ్రీనివాస్, రాష్ట్ర పంచాయతీ సెక్రటరీల అధ్యక్షులు బలరాం, వెంకట్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశం, యాదవ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శతాబ్ది ముగింపు సభలను విజయవంతం చేయాలి

### ఖమ్మం సభ పోస్టర్ ఆవిష్కరించిన మండల కార్యదర్శి బోనగిరి రూపేష్

### స్వాతంత్ర పోరాటంలో సీపీఐ పాత్ర కీలకం




**బెజ్జంకి, జనవరి 06 (మనసులో మాట):**

భారత గడ్డపై సీపీఐ పార్టీ స్థాపించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న శతాబ్ది ముగింపు బహిరంగ సభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ పిలుపునిచ్చారు. మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలో ముగింపు సమావేశాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోనగిరి రూపేష్ మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నేటితో వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని గర్జించిన ఏకైక పార్టీ సీపీఐ అని గుర్తుచేశారు. బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుండి దేశ విముక్తి కోసం సీపీఐ రాజీలేని పోరాటాలు చేసిందని కొనియాడారు. పార్టీ ఘన చరిత్రను చాటిచెప్పేలా ఖమ్మంలో జరిగే సభకు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బోనగిరి మహేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతర వేణి మహేష్ యాదవ్, నాయకులు రొడ్డ చరణ్, ఉల్లి లింగయ్య, దొంతి లక్ష్మణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# విద్యుత్ వినియోగదారుల సేవ కోసమే '1912' టోల్ ఫ్రీ నంబర్

**సమస్యల పరిష్కారానికి 'ప్రజా బాట' కార్యక్రమం**

**వినియోగదారులకు విద్యుత్ సహాయక ఇంజనీర్ పవన్ కుమార్ సూచన**




**జుక్కల్, జనవరి 06 (మనసులో మాట):**
విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని జుక్కల్ విద్యుత్ సహాయక ఇంజనీర్ (ఏఈ) పవన్ కుమార్ తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఈ టోల్ ఫ్రీ నంబర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. బిచ్కుంద సెక్షన్ పరిధిలో ఈ సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి వినియోగదారుడికి ఈ విషయం తెలిసేలా చూస్తున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, ఫ్యూజ్ కాలిపోవడం, మీటర్ సంబంధిత సమస్యలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు వంటి ఎలాంటి ఫిర్యాదులైనా 1912 నంబర్ కు కాల్ చేసి నమోదు చేసుకోవచ్చని ఏఈ వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజా బాట ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో 'ప్రజా బాట' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటారని, వినియోగదారులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తే అక్కడికక్కడే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ పవన్ కుమార్ తో పాటు ఫోర్ మెన్ ముఖీం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్లి గంగాధర్, పలువురు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి అండగా సంఘం

**మృతుడు నాని బాబు కుటుంబానికి రూ. 10,000 ఆర్థిక సాయం**

**లేబర్ కార్డు రెన్యువల్ తప్పనిసరి: మండల అధ్యక్షులు చేరకు నారాయణ**



**సిద్దిపేట-మనసులో మాట:**
చిన్నకోడూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు నాని బాబు మేస్త్రి ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం అండగా నిలిచింది. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ సాయంగా రూ. 10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. నాని బాబుకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కష్టకాలంలో కుటుంబాన్ని ఆదుకునేందుకు సంఘం ముందుకు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు చేరకు నారాయణ మాట్లాడుతూ.. కార్మికులు నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, ఇలాంటి సమయంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు కలిగి ఉండాలని, ఉన్నవారు గడువులోగా రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. లేబర్ కార్డు ఉంటేనే ప్రమాదవశాత్తు మరణించినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్లు కుటుంబానికి ఆర్థిక భద్రతను ఇస్తాయని తెలిపారు. 2019 నుండి ఇప్పటి వరకు చిన్నకోడూరు మండలంలో మొత్తం 47 మంది భవన నిర్మాణ కార్మికులు మృతి చెందారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో కార్డు రెన్యువల్ లేకపోవడం వల్ల చాలామంది ప్రభుత్వ సాయాన్ని పొందలేకపోయారని గుర్తుచేశారు. కాబట్టి ప్రతి కార్మికుడు లేబర్ కార్డును బాధ్యతగా రెన్యువల్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చేరకు నారాయణ, అనంతసాగర్ అధ్యక్షులు మెట్ల వేణు, నాయకులు జె. శంకరయ్య, ఎం. లింగం, సిహెచ్. రాజు, ఆర్. నరసయ్య, బి. లింగం, జి. భూమయ్య, మహంకాళి ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు.. బత్తుల అనిల్ కుమార్

**55వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన వైనం**



**సంగారెడ్డి, జనవరి 06 (మనసులో మాట):**
డబ్బు సహాయం చేయడానికే వెనుకాడే ఈ రోజుల్లో.. ఏకంగా తన రక్తాన్ని దానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారు సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజానికి చెందిన బత్తుల అనిల్ కుమార్. "మరో జన్మ ఉంటుందో లేదో తెలియదు కానీ, రక్తదానం ద్వారా మరొకరికి పునర్జన్మను ప్రసాదించవచ్చు" అనే స్ఫూర్తిదాయకమైన మాటను ఆయన ఆచరణలో చేసి చూపించారు. అత్యవసర చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి రక్తం అవసరం పడగా, అనిల్ కుమార్ వెంటనే స్పందించి మంగళవారం రక్తదానం చేశారు. ఆయన రక్తదానం చేయడం ఇది 55వ సారి కావడం విశేషం. నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ, ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ముందుకు వస్తున్న అనిల్ కుమార్ సేవా గుణాన్ని పలువురు కొనియాడుతున్నారు.

# తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి

- కాలనీ అసోసియేషన్ల సహకారం ముఖ్యం
- గోపాల్‌పూర్ రోడ్డులో డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి: బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్



**వరంగల్, జనవరి 6 (మనసులో మాట):** నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు తమ వంతు సహకారం అందించాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరుచేసి అందించేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సూచించారు. మంగళవారం హన్మకొండ పరిధిలోని 56వ డివిజన్, సురేంద్రపురి కాలనీలో చెత్త వేరుచేయడంపై (సోర్స్ సెగ్రిగేషన్) ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అపార్ట్‌మెంట్ వాసులు, కాలనీ అసోసియేషన్ల బాధ్యత కీలకమన్నారు. తడి, పొడి చెత్తతో పాటు హానికరమైన (హజార్డస్) వ్యర్థాలను కూడా వేరుగానే పారిశుధ్య కార్మికులకు అందజేయాలని స్పష్టం చేశారు. గోపాల్‌పూర్ 60 అడుగుల రోడ్డు ప్రాంతంలోని సురేంద్రపురి కాలనీలో స్థానికుల ఇబ్బందులను గమనించిన కమిషనర్.. అక్కడ డ్రైనేజీల ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఎంహెచ్‌వో డా. రాజేశ్, డీఈ రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, టీపీఎస్ సతీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ భాషా నాయక్, ఆస్కీ ప్రతినిధి డా. రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# డ్వాక్రా మహిళలకు అక్షరజ్ఞానం అవసరం

**'అమ్మకు అక్షర మాల'లో మేయర్ సుధారాణి**

**నిరక్షరాస్యులను గుర్తించి ప్రాథమిక విద్యనందించాలి**

**ఉల్లాస్ పుస్తకాన్ని ఆవిష్కరించిన మేయర్**

**వరంగల్, జనవరి 6 (మనసులో మాట):**
స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ కనీస అక్షరజ్ఞానం ఉండటం అత్యంత ఆవశ్యకమని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అమ్మకు అక్షర మాల' కార్యక్రమంలో భాగంగా మెప్మా సీఆర్పీ(జవ్రా)లకు మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మెప్మా సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వరంగల్ జిల్లా వయోజన విద్యాశాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఉల్లాస్' (– అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) పథకంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ సుధారాణి మాట్లాడుతూ.. నగర వ్యాప్తంగా ఉన్న 13 పట్టణ సమాఖ్యల నుంచి ఒక్కో సమాఖ్యకు ముగ్గురి చొప్పున ఎంపిక చేసి, వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. వీరి ద్వారా ఆయా సంఘాల్లోని నిరక్షరాస్యులను గుర్తించి, వారికి ప్రాథమిక విద్యా జ్ఞానం అందించడమే లక్ష్యమన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని మేయర్ ఆవిష్కరించారు. మహిళలు ఆర్థికంగానే కాకుండా, విద్యాపరంగానూ అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ జోనా, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, జిల్లా వయోజన విద్య కో–ఆర్డినేటర్ రమేష్ రెడ్డి, డీఎంసీ రజిత రాణి, టీఎంసీ వెంకట్ రెడ్డి, సీవోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ పనుల్లో వేగం పెంచాలి.. గడువులోగా పూర్తి చేయాలి

**వచ్చే విద్యా సంవత్సరానికి శాతవాహన వర్సిటీ అడ్మిన్ బ్లాక్ సిద్ధం కావాలి**

**అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశం**



**పెద్దపల్లి, జనవరి 6 (మనసులో మాట):**
జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలో మంజూరైన పనుల్లో నాణ్యత లోపించకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని జడ్పీ హైస్కూళ్లు (గ్రాఘా), ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీలలో మంజూరైన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు.

**వచ్చే విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలి**

జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, జూనియర్, డిగ్రీ కళాశాలల పనులపై కలెక్టర్ ఆరా తీశారు. ముఖ్యంగా గోదావరిఖనిలో రూ.10 కోట్లతో నిర్మిస్తున్న శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు డెడ్‌లైన్ విధించారు. ఇందుకోసం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఎదురైతే ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని, భూముల బదలాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ఈఈ అశోక్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 06 (మనసులో మాట):**
రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి) & పి.డి. కె.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం, పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







నడవడిక ముఖ్యం

- సిద్దిపేటలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులకు ఆత్మీయ సత్కారం
- మాటల విషయంలో జాగ్రత్తగా ఉండాలని హరీష్ రావు హితవు
- ప్రజాస్వామ్య పునాది రాళ్లను గౌరవించుకున్నాం: దేశపతి శ్రీనివాస్

# మాట జారితే వెనక్కి తీసుకోలేం





**సిద్దిపేట, జనవరి 6:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సిద్దిపేట నియోజకవర్గ సర్పంచులు, ఉప సర్పంచులకు ఆత్మీయ సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## క్రమశిక్షణే ప్రజాప్రతినిధులకు శ్రీరామరక్ష

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు మాటల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. మాట జారితే తిరిగి తీసుకోలేమని, ప్రజా జీవితంలో నడవడిక, క్రమశిక్షణ చాలా ముఖ్యమని సూచించారు. సర్పంచులు, ఉప సర్పంచులు పద్ధతిగా, క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలవడం ఒక పెద్ద సవాలు అని, ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న వారే విజయం సాధించారని పేర్కొన్నారు. వారికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కేసీఆర్ హయాంలో గ్రామాలను ముత్యాల్లా తీర్చిదిద్దామని, దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు, డంప్ యార్డులు, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేశామని హరీష్ రావు గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా గ్రామాలను మురికికుప్పలుగా మార్చిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణకు దేశవ్యాప్తంగా అవార్డులు వచ్చాయని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అవార్డుల పేరే కనుమరుగైందని ఎద్దేవా చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పేరుకుపోయిన చెత్తను తొలగించే బాధ్యత నేటి సర్పంచులపై పడిందని, గ్రామాలకు నిధులు విడుదల చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని డిమాండ్ చేశారు.

## సాగు విస్తీర్ణం పెంపు

2017కి ముందు సిద్దిపేటలో కేవలం ఎనిమిది వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగు ఉండేదని, నేడు అది ఎనభై వేల ఎకరాలకు పెరిగిందని హరీష్ రావు వెల్లడించారు. సిద్దిపేటను విద్యాలయాలు, ఆలయాలు, రిజర్వాయర్లకు నిలయంగా అభివృద్ధి చేశామని చెప్పారు. అందరం ఒక కుటుంబంలా కలిసి పనిచేస్తే మరింత అభివృద్ధి సాధ్యమని పిలుపునిచ్చారు.

## పదవి అంటే బాధ్యత

అనంతరం ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ సర్పంచులను సన్మానించడం అంటే ప్రజాస్వామ్య పునాది రాళ్లను గౌరవించినట్లేనని అభివర్ణించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎన్నో దాడులు జరుగుతున్నా, గులాబీ జెండా సర్పంచుల స్థాయిలో బలంగా ఉందని నిరూపించారని ప్రశంసించారు. పదవి అంటే అధికారం కాదని, అది ఒక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితి ఇంటి దీపమే ఇల్లు కాల్చినట్లుగా ఉందని, ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆశలు వదులుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మళ్లీ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# పుల్లూరు సర్పంచ్ లత ప్రసంగానికి విశేష స్పందన



### హరీష్ రావు సహా పలువురు నేతల ప్రశంసలు - ఆకట్టుకున్న యువ సర్పంచ్ మాటలు

**సిద్దిపేట, జనవరి 6:**

పుల్లూరు గ్రామ మహిళా సర్పంచ్ కుంచం లత చేసిన ప్రసంగం రాజకీయ వర్గాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిద్దిపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సర్పంచులు, ఉప సర్పంచులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడిన తీరు సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సహా పలువురు ప్రముఖ నాయకులు ఆమె ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు. యువ సర్పంచ్‌గా ఎన్నికైన కుంచం లత, ఎన్నికల సమయంలో తనకు ఎదురైన కష్టాలు, నష్టాలు, ప్రజల కోసం చేసిన పోరాటాన్ని హృదయాన్ని తాకేలా వివరించారు. కేవలం గెలుపు మాత్రమే ముఖ్యం కాదని, ప్రజలకు సేవ చేయడమే తన అసలైన లక్ష్యమని ఆమె చెప్పిన మాటలు అందరినీ ఆలోచింపజేశాయి. ఆమె నిజాయితీ, సేవాభావాన్ని, అనర్గళంగా మాట్లాడిన తీరును ప్రశంసిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు, ఇతర నేతలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. స్థానిక పాలనలో మహిళల పాత్ర మరింత బలపడుతోందని, ఇలాంటి వారు రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని నాయకులు అభిప్రాయపడ్డారు.

# సంగారెడ్డి, సదాశివపేటలపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

### మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దిశానిర్దేశం

- పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన వారికే టికెట్లు
- కొత్తగా వచ్చిన వారికి నో ఛాన్స్.. కమిటీ నిర్ణయమే ఫైనల్



**సంగారెడ్డి, జనవరి 6:**

సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన కార్యకర్తలు, నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రానున్న మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగుతుందని, మరో ఐదేళ్ల అధికారాన్ని నిలబెట్టేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.

## నిబద్ధతకే పెద్దపీట

వార్డుల వారీగా అభ్యర్థులను స్థానిక నాయకులే నిర్ణయించుకోవాలని, రిజర్వేషన్లకు అనుగుణంగా సరైన అభ్యర్థులను ఎంపిక చేయాలని జగ్గారెడ్డి సూచించారు. పార్టీకి పదేళ్లుగా నిబద్ధతతో పనిచేస్తున్న వారికే తొలి ప్రాధాన్యత ఉంటుందని, ఇటీవల పార్టీలో చేరిన వారికి రెండో ప్రాధాన్యత మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి కౌన్సిలర్ టికెట్లు ఇవ్వబోమని, డబ్బులున్న వారినే అభ్యర్థులుగా ఎంపిక చేసే ఆలోచనను తాను అంగీకరించబోనని తేల్చి చెప్పారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఈసారి పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.

## ప్రచార బాధ్యత నిర్మలదే

తాను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి రానని, తనను ఎవరూ పిలవవద్దని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ప్రచార బాధ్యతలను నిర్మల తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానిక నాయకులే ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని, ఇచ్చే హామీలను సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి నెరవేర్చే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

## ఇంచార్జిలు, చైర్మన్ అభ్యర్థుల ప్రకటన

ఎన్నికల కోసం ఇంచార్జిలను నియమించినట్లు తెలిపారు. సదాశివపేట మున్సిపాలిటీకి సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, వాసిం భాయ్ లను ఇంచార్జిలుగా నియమించారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి తోపాజి అనంత్ కిషన్, చిద్రుప్ప రఘు, జార్జ్, బొంగుల రవి ఇంచార్జిలుగా వ్యవహరిస్తారని ప్రకటించారు. అలాగే చైర్మన్ అభ్యర్థులపైనా స్పష్టత ఇచ్చారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూన సంతోష్, వైస్ చైర్మన్ అభ్యర్థిగా షఫీ హఫీజ్ ఉంటారని, ఒకవేళ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వ్ అయితే మహేష్ లాల్ అభ్యర్థిగా ఉంటారని చెప్పారు. సదాశివపేటలో ఎస్సీ రిజర్వ్ అయితే చిరును చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు.

## గాంధీభవన్ కు వెళ్లొద్దు

కమిటీల ద్వారా ఖరారు చేసిన అభ్యర్థులే తుది అభ్యర్థులని, టికెట్ రాకపోయినా పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టికెట్ల కోసం గాంధీభవన్‌కు వెళ్లి పీసీసీ నాయకత్వంపై ఒత్తిడి తేవద్దని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# జీవాల రక్షణే ధ్యేయంగా.. నట్టల నివారణ మందుల పంపిణీ

### బస్వాపూర్ లో 1,200 గొర్రెలు, 250 మేకలకు ఉచిత మందులు

### చలికాలంలో జాగ్రత్తలు పాటించాలని అధికారుల సూచన



**కోహెడ, జనవరి 06:**

కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాల (గొర్రెలు, మేకలు) సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో గ్రామ సర్పంచ్ బానోత్ లింగం నాయక్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ (ఎల్.ఎస్.ఎస్) స్రవంతి పాల్గొని గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 1,200 గొర్రెలు, 250 మేకలకు ఉచితంగా మందులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ లింగం నాయక్, ఎల్.ఎస్.ఎస్ స్రవంతి మాట్లాడుతూ పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా చలికాలంలో జీవాలు వివిధ వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున, ముందస్తుగా నట్టల నివారణ మందులు వేయించడం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ మందులు వేయడం ద్వారా జీవాల్లో అంతర్గత పరాన్నజీవులు నశించి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అధికారులు వివరించారు. నట్టల నివారణ వల్ల గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండి త్వరగా బరువు పెరుగుతాయని, దీనివల్ల రైతులకు మంచి లాభాలు చేకూరుతాయని తెలిపారు. అలాగే చలి గాలుల నుండి జీవాలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువైద్య సిబ్బంది నేరుగా గ్రామాలకే వచ్చి మందులు పంపిణీ చేయడం పట్ల గొర్రెల కాపరులు ల్యాగల ఐలయ్య, కొండపాక ఐలయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నీటి వనరుల గణన పక్కాగా నిర్వహించాలి

### మొబైల్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయిలో వివరాల నమోదు

### తహసీల్దార్ వేణుగోపాల్ సూచన



**జుక్కల్, జనవరి 06:**

బిచ్కుంద మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాల్ అధ్యక్షతన సూక్ష్మ నీటిపారుదల, నీటి వనరుల గణనపై గణనదారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి కుంటలు, చెరువులు, ఇతర సూక్ష్మ నీటి పారుదల వనరులను ఎలా లెక్కించాలనే అంశంపై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ వివరాలన్నింటినీ మొబైల్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయికి వెళ్లి నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల వారీగా నీటి వనరుల లభ్యతపై స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ గణనను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, కావున సర్వే కోసం వచ్చే సిబ్బందికి రైతులందరూ సహకరించి, సరైన సమాచారం అందించాలని తహసీల్దార్ కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్ తో పాటు ఏఎస్ఓ దత్తు, గణనదారులు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహారం అందించడమే అంగన్వాడీల లక్ష్యం

### సర్పంచ్ ఎర్రవెల్లి శ్రీనివాస్

### చిలాపూర్ పల్లెలో గుడ్లు, బాలామృతం పంపిణీ



**బెజ్జంకి, జనవరి 06:**

గ్రామీణ ప్రాంతాల్లోని బాలింతలు, గర్భిణీలు, చిన్నపిల్లలకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే అంగన్వాడీ కేంద్రాల ముఖ్య ఉద్దేశమని చిలాపూర్ పల్లె సర్పంచ్ ఎర్రవెల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం చిలాపూర్ పల్లె (ఎర్రవెల్లి వాడ) గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషకాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ శ్రీనివాస్.. బాలింతలు, గర్భిణీలు, చిన్న పిల్లలకు గుడ్లు, బాలామృతాన్ని తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు, తల్లులకు పోషకాహారం, ప్రాథమిక ఆరోగ్యం, విద్య సేవలు అందించడంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఐసీడీఎస్ మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర రాజమల్లు, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్, గ్రామ బాలింతలు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీఓ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జనవరి 06 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను సోమవారం ఐడీఓసీ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు అహర్నిశలు శ్రమిస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా చూడటంతో పాటు, జిల్లాను విద్యా, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్యోగులు మరింతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం జిల్లాలోని ఉద్యోగుల పనితీరు తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని అన్నారు. అనంతరం టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఉద్యోగుల ఐక్యతకు ఈ క్యాలెండర్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీఓ సంఘం ఎప్పుడూ ముందుంటుందని, ఉద్యోగులంతా సంఘాలకు బాసటగా నిలిచినప్పుడే హక్కులను సాధించుకోగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు అనిత, కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి శ్రీ ప్రవీణ్, నాయకులు స్వప్న, శ్రీధర్, విష్ణు, రవి, శ్రీనివాస్, శిల్ప, సౌమ్య, అన్విత, ఉమ, రాజేష్, రజీ, ప్రమోద్, రాజన్న, తిరుపతి, సాధిక్, అఖిల్, నిఖిల్, టీఎన్జీఓ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోషకాహారం తప్పనిసరి

**సూరారం అంగన్వాడీలో ఘనంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన**

**ముర్రు పాలు తాగించడం శ్రేయస్కరం: ఐసీడీఎస్ సూపర్వైజర్ అంజమ్మ**

**పర్యవేక్షణ కమిటీని నియమించిన సర్పంచ్ చిలుక నాగరాజు**



**చిన్నశంకరంపేట, జనవరి 06 (మనసులో మాట):**

చిన్నారుల ఆరోగ్యమే మహాభాగ్యమని, వారికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంలో తల్లులు శ్రద్ధ వహించాలని సూరారం సర్పంచ్ చిలుక నాగరాజు సూచించారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలంలోని సూరారం గ్రామం, సూరారం తండా అంగన్వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ అంజమ్మ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారంపై వారికి అవగాహన కల్పించారు. అంగన్వాడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్ చిలుక నాగరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీని నియమించారు. కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలుక నాగరాజు, ఐసీడీఎస్ సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్లు దీవెనమ్మ, స్వప్న, బాలింతలు, గర్భిణీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైలు భద్రతపై పటిష్ట చర్యలు.. సంక్రాంతి రద్దీపై ప్రత్యేక దృష్టి

**ప్రయాణికులకు అసౌకర్యం కలగవద్దు: జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**

**ఆర్పీఎఫ్, టికెట్ చెకింగ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు**

**ట్రాక్ నిర్వహణలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి**

**6 డివిజన్ల డీఆర్ఎంలతో ఉన్నతస్థాయి సమీక్ష**

**సికింద్రాబాద్, జనవరి 06:** రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, రాబోయే సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రైలు కార్యకలాపాలు, భద్రత, పండుగ ఏర్పాట్లపై ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే సంక్రాంతి పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడంపై జీఎం ప్రధానంగా దృష్టి సారించారు. రద్దీని నియంత్రించేందుకు ఆర్పీఎఫ్ టికెట్ చెకింగ్ సిబ్బందితో కూడిన 'గ్రౌండ్ ఆపరేషన్స్' బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విభాగాల మధ్య సరైన సమన్వయం ఉంటేనే ప్రయాణికుల రాకపోకలు సాఫీగా సాగుతాయని స్పష్టం చేశారు. ట్రాక్ నిర్వహణ పనులు, షంటింగ్ కార్యకలాపాలు నిర్వహించే సమయంలో క్షేత్రస్థాయి సిబ్బంది భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జీఎం సూచించారు. పనులు పూర్తయిన తర్వాత ట్రాక్‌ల సమీపంలో ఎటువంటి నిర్మాణ సామగ్రి, చెత్తాచెదారం లేకుండా పర్యవేక్షకులు బాధ్యత వహించాలన్నారు. అలాగే అగ్నిమాపక పరికరాల నిర్వహణ, తరచుగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్లు, గూడ్స్ షెడ్‌లు, లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణను ఆయన సమీక్షించారు.

# సర్పంచుల హక్కుల కోసం పోరాడుతా..

- ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి
- ఘనంగా సన్మానం, నూతన కమిటీకి నియామక పత్రాల అందజేత



**చిన్నశంకరంపేట, జనవరి 06 (మనసులో మాట):**

సర్పంచుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు హలవత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు మనపై నమ్మకంతో సర్పంచులుగా గెలిపించారని, వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలకు అధిక నిధులు మంజూరు చేయించి, చిన్నశంకరంపేటను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. సర్పంచులకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉండి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి/చందంపేట సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్, మండల ఉపాధ్యక్షురాలు/టీ మాందాపూర్ సర్పంచ్ భీమరి రాణి గణేష్, అంబాజీపేట సర్పంచ్ వినోద రవీందర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు అశోక్ నాయక్, మంజుల స్వామి నాయక్, కిషన్ నాయక్, పుల్లారావు, లావణ్య శత్రు నాయక్, సునీత యాదగిరి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా రెడ్డి జన్మదిన వేడుకలు

- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే - కాబోయే ఎమ్మెల్యే పద్మక్క: పట్లూరి రాజు
- చిన్నశంకరంపేటలో కేక్ కట్ చేసి సంబరాలు



**చిన్నశంకరంపేట, జనవరి 06 (మనసులో మాట):**

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పట్లూరి రాజు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, పద్మా రెడ్డి ఎమ్మెల్యే కావడం తథ్యమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కృష్ణ గౌడ్, నరేష్, మాజీ సర్పంచులు కుమార్ గౌడ్, లక్ష్మణ్, దయానంద్, మంచాల లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ హేమ వెంకటేశం, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# తిగుల్ సమస్యలు పరిష్కరించండి

**ఎంపీ రఘునందన్ రావుకు బీజేపీ నాయకుల వినతి**

**ఆలయ భూముల రక్షణ, రోడ్డు నిర్మాణంపై విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన ఎంపీ**



**జగదేవపూర్, జనవరి 06 (మనసులో మాట):**

మండల కేంద్రమైన తిగుల్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం వారు ఎంపీని కలిసి గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని, ఆలయానికి సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండోమెంట్ అధికారులు జోక్యం చేసుకుని గుడి ఆస్తులను కాపాడాలని, అలాగే ఆలయ ఆర్థిక వివరాలను గ్రామ ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. తిగుల్ నుండి అక్కారం వరకు రోడ్డు వేసేందుకు మ్యాప్ సిద్ధమైనప్పటికీ, నాయకుల నిర్లక్ష్యం కారణంగా పనులు నిలిచిపోయాయని, వెంటనే ఆ రోడ్డు పనులను పునరుద్ధరించాలని కోరారు. అలాగే తిగుల్ మేజర్ గ్రామపంచాయతీ అయినప్పటికీ బస్టాండ్ సౌకర్యం లేకపోవడం విచారకరమని, వెంటనే బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు. తాము చెప్పిన సమస్యలపై ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారని మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు పనికంటి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు పనికంటి కరుణాకర్ రెడ్డి, కయ్యం ఉపేందర్ రెడ్డి, అయ్యాలం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల సహకారంతోనే ప్రశాంతంగా మల్లన్న జాతర

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌కు ఆలయ కమిటీ ఘన సత్కారం**

**సిబ్బంది సమిష్టి కృషి వల్లే విజయవంతం: ఎస్పీ**

**నవంబర్ 26 నుంచి డిసెంబర్ 17 వరకు జరిగిన జాతర**

**గొల్లపెల్లి, జనవరి 06 (మనసులో మాట):**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లన్నపేట మల్లికార్జున స్వామి జాతర ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో.. ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఎస్పీని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. నవంబర్ 26 నుండి డిసెంబర్ 17 వరకు జరిగిన జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని గుర్తుచేశారు. ఇంతటి భారీ కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవడంలో ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఎంతగానో సహకరించారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతరలో ఎలాంటి నేరాలకు తావులేకుండా భద్రతా ఏర్పాట్లు చేయడంలో డీఎస్పీ రఘు చందర్, ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్సై కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో ఇతర అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమిష్టిగా కృషి చేశారని ఎస్పీ కొనియాడారు. భవిష్యత్తులోనూ పండుగలు, జాతరలు ప్రశాంతంగా జరుపుకునేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లన్నపేట ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గుండుమాల్‌లో భారీగా రేషన్ బియ్యం పట్టివేత

**గుండుమాల్, జనవరి 06:** అక్రమంగా నిల్వ ఉంచిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ మరియు కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. గుండుమాల్ మండల కేంద్రంలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. కోస్గి ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గుండుమాల్ మండల కేంద్రానికి చెందిన చాకలి నరసింహులు (తండ్రి నరసప్ప) తన ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్ ఫోర్స్, కోస్గి పోలీసులు సంయుక్తంగా నరసింహులు ఇంట్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో 9.50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం బయటపడింది. వెంటనే బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం రెవెన్యూ అధికారుల (ఐు) పంచనామా నిర్వహించి, నిందితుడు చాకలి నరసింహులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎదలకు అందాల్సిన బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా నిల్వ ఉంచినా, ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# ఫామ్ కోసం కోహ్లీ గట్టిగా పోరాడాల్సింది

## భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడంపై భారత మాజీ క్రిటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ నిరాశ, విచారం వ్యక్తం చేశాడు. కింగ్ కోహ్లీ రెడ్ బాల్_రీర్?కు ముందుగానే ముగింపు పలకడానికి బదులుగా, తన ఫామ్?ను తిరిగి పొందడానికి మరింత గట్టిగా పోరాడాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఫ్యాబ్ ఫోర్?లోని జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ వంటి బ్యాటర్లు టెస్టుల్లో రాణిస్తున్న సమయంలో కోహ్లీ ఆ ఫార్మాట్?కు దూరం కావడం బాధగా ఉందన్నాడు. ఈ మేరకు టెస్టు క్రిట్?కు విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పడం గురించి తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇన్?స్టాలో సంజయ్ మంజ్రేకర్ ఓ వీడియోను షేర్ చేశారు. టెస్టు క్రిట్?లో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ రోజురోజుకు సరికొత్త శిఖరాలు అందుకుంటున్నాడని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ఈ నేపథ్యంలో తన మనసు మాత్రం విరాట్ కోహ్లీ వెంటే పరుగులు తీస్తోందన్నాడు. విరాట్ చాలా ముందుగానే టెస్టులకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. రిటైర్ అవ్వడానికి ఐదేళ్ల ముందు నుంచి అతడు సరైన ఫామ్ లేక ఇబ్బంది పడ్డాడని గుర్తు చేసుకున్నాడు. అయినా సరే పట్టువీడకుండా ఆడాడని, గత ఐదేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 31గా ఉందని వెల్లడించాడు. అలాంటపుడు తన లోపాలు సరిచేసుకుని ముందుకు సాగాల్సిందిపోయి టెస్టు క్రిట్ నుంచి రిటైర్ కావడం దురదృష్టకరమన్నాడు. జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ టెస్టు క్రికెట్‌లో మరింత గొప్పగా పేరు తెచ్చుకుంటూ ఉంటే కోహ్లీ మాత్రం ఇలా చేయడం విచారకరమని పేర్కొన్నాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డే ఫార్మాట్లో మాత్రం విరాట్ కొనసాగుతున్నాడని, ఆ నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపర్చిందని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. cవిరాట్ కోహ్లీ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేది. కానీ అతడు టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డేలలో మాత్రం కొనసాగాలనే నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయం నన్ను నిరాశకు గురిచేసింది. టెస్టు, టీ20 క్రిట్ ఈ రెండు బ్యాటర్‌కు భిన్నమైన సవాళ్లను ఇస్తాయి. టెస్టు క్రిట్ ఓ ఆటగాడిని ఎల్లప్పుడూ పరీక్షిస్తుంటుంది. కానీ కోహ్లీ దానినే వదిలేయడం గమనార్హం. బాగా ఫిట్‌గా ఉండి కూడా ఇంకొన్నాళ్లు పోరాడకుండా కోహ్లీ టెస్టు ఫార్మాట్‌ను వదిలిలేశాడు. ఒకవేళ కోహ్లీని ఒక సిరీస్ నుంచి తప్పిస్తే ఫస్ట్ క్లాస్ క్రిట్ ఆడాల్సింది. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇవ్వడానికి ప్రయత్నించాల్సింది.c అని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవలే టీమ్ఇండియా మాజీ ఆటగాడు నవజ్యోత్ సింగ్ సిద్ధూ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. దేవుడు తనకు వరం ప్రసాదించి ఏదైనా కోరుకోమంటే కోహ్లీ తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకొని టెస్టు క్రిట్ ఆడేలా చేయమని అడుగుతానని చెప్పాడు. 1.5 బిలియన్ల జనాభా ఉన్న దేశానికి ఇంతకంటే ఆనందాన్ని ఏదీ ఇవ్వదన్నాడు. 20 ఏళ్ల యువకుడిలా విరాట్ ఫిట్ నెస్ ఉందని, అతడు 24 క్యారెట్ల గోల్డ్ అని కొనియాడాడు. ఈ మేరకు ఇన్?స్టా పోస్టులో రాసుకొచ్చాడు.ప్రస్తుతం కింగ్ కోహ్లీ వన్డే ఫార్మాట్?లో మాత్రమే కొనసాగుతున్నాడు. టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పేశాడు. కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లలో (210 ఇన్నింగ్స్ లు) 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. 2019 చివరి నాటికి కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 54.97 ఉండగా, రిటైర్మెంట్ అయిననాటికి 46.85కి పడిపోయింది.గత ఐదేళ్లుగా టెస్ట్ క్రిట్‌లో కోహ్లీ పేలవ ఫామ్?తో సతమతమయ్యాడు. 2021 నుంచి విరాట్ తాను ఆడిన 39 టెస్టు మ్యాచ్‌లలో (69 ఇన్నింగ్స్ లు) 30.72 సగటుతో 2028 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, తొమ్మిది అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలర్లు ఆఫ్ స్టంప్?కు వెలుపల బంతులు వేసి కోహ్లీ బలహీనతను ఉపయోగించుకుని ఎక్కువసార్లు ఔట్ చేశారు. గత ఐదేళ్లలో కోహ్లీని ఎక్కువ సార్లు (5) ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఔట్ చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి సిరీస్‌లో కోహ్లీ తొమ్మిది ఇన్నింగ్స్‌లలో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు.

# ఆంధ్ర మహిళా క్రికెట్‌కు మెంటార్‌గా మిథాలీరాజ్!

## ఏసీఏలో నూతన శకం.. ప్రపంచ స్థాయి ప్రమాణాల దిశగా అడుగులు



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ క్రీడా చరిత్రలో, మరీ ముఖ్యంగా క్రికెట్ రంగంలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తన రూపురేఖలను మార్చుకుంటూ, ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకునే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం రాష్ట్ర మహిళా క్రికెట్ ముఖచిత్రాన్ని మార్చేయనుంది. భారత మహిళా క్రికెట్ దిగ్గజం, రికార్డుల రారాణి మిథాలీరాజ్‌ను ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టుకు మెంటార్‌గా నియమిస్తున్నట్లు ఏసీఏ ప్రకటించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధించిన మిథాలీరాజ్ అనుభవం ఆంధ్ర మహిళా క్రికెటర్లకు వెలకట్టలేని ఆస్తి కానుంది. ఆమె మెంటార్‌గా వ్యవహరించడం వల్ల రాష్ట్రంలోని మహిళా క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం నిండటమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ఏసీఏ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

### అంతర్జాతీయ కోచింగ్‌తో..

కేవలం మహిళా క్రికెట్‌కే కాకుండా, పురుషుల క్రికెట్‌కు కూడా ఏసీఏ పెద్దపీట వేసింది. ఆంధ్ర రంజీ, సీనియర్ జట్లకు అంతర్జాతీయ స్థాయి కోచింగ్ మెలకువలు నేర్పించేందుకు న్యూజిలాండ్ మాజీ ఆటగాడు, ప్రముఖ కోచ్ గ్యారీ స్టీడ్‌ను రంగంలోకి దించుతున్నారు. ఒక విదేశీ కోచ్ పర్యవేక్షణలో మన క్రీడాకారులు శిక్షణ పొందడం వల్ల వారి టెక్నిక్ మెరుగుపడి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం లభిస్తుంది. విజయవాడ వేదికగా ఏసీఏ నూతన అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సెక్రటరీ సానా సతీష్ మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో ఏసీఏ సాధించిన ప్రగతిని వివరించారు. మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో మార్పులు చేసి చూపిస్తున్నామన్నారు.

అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికైన విశాఖ స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కుర్చీలను మార్చడంతో పాటు, ప్రధాన మైదానం తరహాలోనే 'బి-గ్రౌండ్'లో కూడా అత్యాధునిక రెస్ట్ రూమ్స్, ఇతర వసతులు కల్పిస్తున్నారు. మంగళగిరి స్టేడియాన్ని కేవలం క్రికెట్‌కే పరిమితం చేయకుండా, పూర్తి స్థాయి స్పోర్ట్స్ సెంటర్‌గా మార్చడమే లక్ష్యంగా ఏసీఏ పనిచేస్తోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) ఏ స్థాయిలో శిక్షణ ఇస్తుందో, అదే ప్రమాణాలతో మూలపాడును అభివృద్ధి చేయనున్నారు. కడప స్టేడియంలో క్రీడాకారుల సౌకర్యార్థం ప్రత్యేక గదుల నిర్మాణం చేపడుతున్నారు.

### మహిళా క్రికెటర్లకు పెద్దపీట

మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించడంలో ఏసీఏ ముందుంటోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టేడియం రెండు ప్రధాన ద్వారాలకు మహిళా క్రికెటర్ల పేర్లు పెట్టి వారిని గౌరవించారు. త్వరలోనే రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన 'మహిళా క్రికెట్ అకాడమీ'ని ఏర్పాటు చేయనున్నట్లు చిన్ని వెల్లడించారు. గడిచిన ఏడాదిలో ఉమెన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించడం ఏసీఏ సమర్థతకు నిదర్శనంగా నిలిచింది.క్రికెట్‌ను కేవలం నగరాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు ఏసీఏ ప్రణాళికలు రచించింది. 'రూరల్ టాలెంట్ సెర్చ్' పేరుతో పల్లెల్లోని ప్రతిభావంతులను గుర్తించి, వారికి ప్రత్యేక కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నారు.

# గిల్, సూర్య, యశస్వి జైస్వాల్ అట్టర్ ఫ్లాప్!

ప్రతిష్టాత్మక విజయ్ హాజరే ట్రోఫీ 2025 టోర్నీఅబశ్రీశ్రీలో బరిలోకి దిగిన భారత వన్డే_ప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ తీవ్రంగా నిరాశపర్చారు. మంగళవారం జరిగిన ఐదో రౌండ్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. 12 బంతుల్లో 11 పరుగులే చేసి వెనుదిరిగాడు. గోవాతో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. తీవ్రంగా నిరాశపరిచాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు అతని వైఫల్యం ఆందోళన కలిగిస్తోంది. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం శుభ్‌మన్ గిల్ ఒక్క చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో మెడనొప్పికి గురైన అతను.., టీ20తో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. విజయ్ హజారేతోనే రీఎంట్రీ ఇచ్చిన గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు.హిమాచల్ ప్రదేశ్‌తో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్(15), సూర్యకుమార్ యాదవ్(24) విఫలమయ్యారు. గాయం తర్వాత బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్(82) మాత్రం టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహించిన అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన మహమ్మద్ సిరాజ్(4/58) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. ఈ మ్యాచ్‌లోనే మహమ్మద్ షమీ(3/70) మూడు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్, గిల్, శ్రేయస్, జైస్వాల్.. బుధవారం బరోడాకు వెళ్లనున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ నేపథ్యంలో అక్కడ జట్టుతో చేరనున్నారు. న్యూజిలాండ్‌తో తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!

## సిడ్నీ వేదికగా ఇంగ్లండ్ తో ఆఖరి టెస్ట్
## 105 బంతుల్లో ట్రావిస్ హెడ్ సెంచరీ



యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163),ప్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకేల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్.. నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించాడు.నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా.._రీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెతెల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. ఇంగ్లండ్ కూడా ధీటుగా బదులిస్తే ఈ మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే ఆసీస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

# దుమ్మురేపిన శ్రేయస్ అయ్యర్..

టీమిండియా వన్డే వైస్_ప్టెన్ శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. ప్రాణాంతక గాయం తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ , ఎలైట్ గ్రూప్-సీలో భాగంగా జైపూర్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ ముంబై తరఫున బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహిస్తున్న అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అతని పక్కటెముకల కింద ఉన్న ప్లీహానికి తీవ్ర గాయం కావడం, అంతర్గత రక్త స్రావం కావడంతో అయ్యర్‌ను ఐసీయూకి తరలించి చికిత్స అందించిన సంగతి తెలిసిందే. భారత ఫిజియోల అప్రమత్తతతో ప్రాణాంతక గాయం నుంచి అయ్యర్ బయటపడ్డాడు. గత మూడు నెలలుగా ఇంటికే పరిమితమైన అయ్యర్.. ఇటీవలే బెంగళూరులోని సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ)లో చేరి రిహాబిలిటేషన్ తీసుకున్నాడు. సీఓఈలో ఇప్పటికే తన తొలి 50 ఓవర్ల రిటర్న్ టు ప్లే మ్యాచ్ ఆడిన అయ్యర్.. రెండో రిటర్న్ టు ప్లే మ్యాచ్‌గా విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో రాణించడంతో అతని ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్అబశ్రీశ్రీకు శ్రేయస్ అయ్యర్అబశ్రీశ్రీను ఎంపిక చేసిన సెలెక్టర్లు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని పేర్కొన్నారు. తాజా ప్రదర్శనతో అయ్యర్ అంతర్జాతీయ రీఎంట్రీకి మార్గం సుగుమమైంది. తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# బీసీసీఐకి నష్టమా లేక ఐసీసీకి నష్టమా?



టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుకుంటోంది. భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ క్రిట్ బోర్డు తమ జట్టును భారత్‌కు పంపడానికి నిరాకరించింది. పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో జరగనున్నాయి. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్య దేశమైన భారత్‌లో జరగకపోతే, బీసీసీఐకి ఏదైనా నష్టం జరుగుతుందా? ముందుగా, టీ20 వరల్డ్ కప్ 2026 అనేది ఒక ఐసీసీ ఈవెంట్ అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ క్రిట్ కౌన్సిల్ నిర్వహించే ఈవెంట్‌లో టిక్కెట్లు, స్పాన్సర్‌షిప్, బ్రాడ్‌కాస్ట్ నుంచి వచ్చే ఆదాయం నేరుగా బీసీసీఐకి వెళ్లదు, అది వరల్డ్ కప్ ఆతిథ్య దేశమైనప్పటికీ. ఈవెంట్ నుంచి వచ్చే ఆదాయాన్ని ఐసీసీ బిజినెస్ కార్పొరేషన్ చూసుకుంటుంది. ఆతిథ్య బోర్డు, అంటే బీసీసీఐ పాత్ర టీ20 వరల్డ్ కప్ నిర్వహణ, కార్యకలాపాల వరకు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ 2026 ద్వారా బీసీసీఐ ఆదాయం మ్యాచ్ డే సర్వీస్, స్పాన్సర్‌షిప్ నుంచి వస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల షిఫ్ట్ చేస్తే, బీసీసీఐ ఆదాయంపై పెద్దగా ప్రభావం ఉండదు. బీసీసీఐకి నష్టం జరిగినా, అది మ్యాచ్ డే-ఎకనామిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌కు వెలుపల షిఫ్ట్ అయితే, వారితో ఆడే జట్ల ఆటగాళ్లు కూడా వేరే వేదికలకు ప్రయాణించాల్సి ఉంటుంది. దీనివల్ల కొంతవరకు ఐసీసీ ఖర్చు పెరగవచ్చు, కానీ బీసీసీఐ లేదా ఆ దేశ క్రిట్ బోర్డుకు కాదు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ గ్రూప్ జిలో ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్‌తో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో ఆడనుంది.



# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయి-ంలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది

## నటి దీపికా పడుకొనె వెల్లడి

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

# ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.. నాచే సాంగ్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. సంక్రాంతి రేసులో ప్రభాస్ ఈసారి ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు

## రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి

'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.

# టాక్సిక్‌లో రుక్మిణీ వసంత్



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి కనిపిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌ల లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు రుక్మిణి కూడా అందులో ఉన్నట్లు అధికారికమైంది. దీంతో ఇందులో నలుగురు హీరోయిన్స్ అయ్యారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861